RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :192 ఆదివారం , నవంబర్ 02, 2025, పేజీలు -20 వెల :5/-



## 200 గ్రాముల గంజాయి స్వాధీనం

విలేకరులతో మాట్లాడుతున్న సీఐ కమలాకర్

**నలుగురి అరెస్టు: జడ్చర్ల సీఐ**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గంజాయి విక్రయిస్తున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జడ్చర్ల సీఐ కమలాకర్ తెలిపారు. వారి వద్ద 200 గ్రాముల గంజాయితో పాటు నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. జడ్చర్ల పోలీస స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. జడ్చర్ల ఎస్ఐ మల్లేష్, హెడ్ కానిస్టేబుల్ వెంకట్‌రెడ్డి, కానిస్టేబుల్స్ భీమేష్, నరసింహులు, నాగరాజు, విష్ణులతో కలిసి శనివారం ఉదయం 9:30 గంటలకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. 44వ నెంబరు జాతీయ రహదారి, జడ్చర్ల ఆర్‌అండ్‌బీ అతిథి గృహం సమీపంలో నలుగురు అనుమానాస్పదంగా కనిపించారు. -2లో

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి

**•సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం భేటీ**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా -మిగతా2లో



"ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

-వివరాలు2లో






## ఇందిరమ్మ ఇల్లు పేదవాడి ఇంట్లో చిరునవ్వులు పూస్తున్నాయి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం పేదవాడికి వరంగా మారింది. ఏళ్ల తరబడి ఇల్లు అనే కలతో బతికిన ప్రజల గృహాల్లో ఇప్పుడు ఆనందం నిండుతోంది. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంత గడప, సొంత గౌరవం లభిస్తోంది ప్రజలు ఆనందంతో చెబుతున్నారు మాకు ఇల్లు ఇచ్చింది రేవంత్ రెడ్డి సర్కార్, ఆశ నింపింది కాంగ్రెస్ ప్రభుత్వం పల్లె పల్లెలో, పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు ప్రజలు. ఇది ప్రజల ఆశలు నెరవేర్చిన ప్రభుత్వం ఇది పేదవాడి బతుకులో వెలుగు నింపిన సర్కార్!

## రహమత్ నగర్ డివిజన్‌లో మంత్రి పొంగులేటి ఇంటింటి ప్రచారం

**పాల్గొన్న కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి..**



**హైదరాబాద్, నవంబర్ 01, తెలంగాణ పత్రిక:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్‌లో ఇంటింటా ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్‌లో రాజీవగాంధీ నగర్ నుండి ప్రతిభ నగర్ వరకు నిర్వహించిన ఇంటింటా ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హస్తం గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఇంచార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తాం

-పర్యావరణాన్ని పరిరక్షిస్తూ... పర్యాటకాన్ని పెంపొందిస్తాం..

-రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, నవంబర్ 01, తెలంగాణ పత్రిక:** తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తామని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. హైదరాబాద్ మహా నగరానికి అతి సమీపంలో ఉన్న నర్సాపూర్ అడవులను ప్రకృతి ప్రేమికులతో పాటు పర్యాటకులకు నచ్చేలా అర్బన్ ఎకో పార్క్ ను తీర్చిదిద్దామన్నారు. శనివారం ఆమె నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, కాటేజీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పర్యాటకులను మరింతగా ఆకట్టుకోవడంతో పాటు, ప్రముఖ పర్యాటక కేంద్రంగా నర్సాపూర్ అడవులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం అర్బన్ ఎకో పార్కులో అధునాతన సౌకర్యాలతో కాటేజీల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. అటవీ శాఖ, ప్రైవేటు భాగస్వామ్యంతో -2లో

## బిఆర్ఎస్ రుణం తీర్చుకుంటున్న బిజెపి

2



## 'అహనా పెళ్లంట' వ్యాఖ్యలు..

**కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ కౌంటర్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. 'అహనా పెళ్లంట' మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ ఇచ్చారు. సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బీఆర్ఎస్ మిగతా2లో



## నేను దేశ ద్రోహినా?

**కిషన్ రెడ్డిపై మంత్రి అజారుద్దీన్ సీరియస్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారంమంత్రి మాట్లాడుతూ.. కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. దేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను టార్గెట్ చేసిందని ఆరోపించారు. -మిగతా2లో

## కెటిఆర్‌పై సుమోటోగా కేసు నమోదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా ఓటుకు 5 వేల చొప్పున ప్రస్తావన తెచ్చిన అంశాన్ని ఎన్నికల కమిషన్ సీరియస్‌గా తీసుకుని సుమోటోగా కేసు నమోదు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక వీడియో విడుదల చేశారు. పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంకారంతో జూబ్లీహిల్స్ ఓటర్లను కొనుగోలు చేసే పద్ధతిలో ఓటు కి రూ.5 వేలు అడుక్కోవాలని కెటిఆర్ ఓటర్లకు పిలుపు ఇవ్వడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం-2లో

## భారత ఆర్మీ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ మిగతా2లో





## వేలమంది.. ఒకటే క్యూలైన్

**కాశీబుగ్గ వెంకటేశ్వరాలయంలో తొక్కిసలాట**

- 9 మంది మృతి.. మృతుల్లో బాలుడు..
- 17 మందికి గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం
- హుటాహుటిన స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం
- బాధితులకు మంత్రుల బృందం పరామర్శ
- మృతుల కుటుంబాలు, క్షతగాత్రులకు భరోసా
- పరిహారం ప్రకటించిన మంత్రి నారా లోకేష్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కార్తీకమాసం రెండో శనివారం. ఏకాదశి పర్వదినం. అందరిలోనూ స్వామిని దర్శనం చేసుకోవాలన్న ఆత్రుత. ఒకటే క్యూలైన్ అయినా గంటల తరబడి నిల్చున్నారు. ఐదారువేలు అనుకుంటే 25వేల మంది వచ్చారు. ఉదయం నుంచి దర్శనం సాఫీగానే సాగింది. మధ్యాహ్నం 12.05 గంటల సమయం.. ఉన్నట్లుండి రెయిలింగ్ ఊడిపోయింది. అంతే.-2లో

## 200 గ్రాముల గంజాయి స్వాధీనం

**-మొదటి పేజీ తరువాయి:** వారి వద్దకు వెళ్తుండగా పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటపడి అదుపులోకి తీసుకున్నారు. వారు జడ్చర్ల పట్టణంలోని ఫిరోజ్‌నగర్‌కు చెందిన అబ్బుతాలిబ్, బాదేపల్లి సంజీవయ్య కాలనీకి చెందిన గుండు హరిప్రసాద్, మహబూబ్‌నగర్‌లోని పాలసాబ్ గుట్టకు చెందిన ఎండీ అజర్‌అలీ, బాదేపల్లి నిమ్మబావిగడ్డకు చెందిన విద్యార్థి మందకార్తీక్. వారిని విచారించగా, వారి వద్ద నల్లరంగు ప్లాస్టిక్ కవర్లలో గంజాయి ఉన్నట్లుగా గుర్తించారు. 200 గ్రామల గంజాయిని, అలాగే నాలుగు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. అబ్బుతాలిబ్ హైదరాబాద్‌లోని ధూల్‌పేట ప్రాంతం నుంచి గంజాయి కొనుగోలు చేసి, జడ్చర్ల పరిసర ప్రాంతాలలోని యువతకు విక్రయిస్తుండగా, మిగిలిన ముగ్గురు సహకరించేవారు. ఇతడిపై గతంలో దొంగతనం కేసుతో పాటు పోక్సో, ఇతర కేసులలో జైలుకు వెళ్లాడు. నిందితులపై ఎన్‌డీపీఎస చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి నమూనాను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్చర్ల ఎస్ఐ మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేను దేశ ద్రోహినా?..

**-మొదటి పేజీ తరువాయి:** మంత్రిగా జూబ్లీహిల్స్‌లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధానం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అజారుద్దీన్ దేశ ద్రోహానికి పాల్పడ్డారని, భారత్‌కు చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయని.. అలాంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అవమానకరమన్నారు. అజారుద్దీన్ దేశ గౌరవానికి భంగం కలిగించారంటూ కిషన్ రెడ్డి చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి.

## కెటిఆర్‌పై సుమోటోగా కేసు నమోదు

**-మొదటి పేజీ తరువాయి:** దీనిపై ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఫిర్యాదు చేయనున్నటుల ఆయన చెప్పారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు రూ.6 వేలు ఇచ్చిన సంస్కృతి బిఆర్ఎస్ పార్టీది అని ఆయన ఆరోపించారు. ప్రజల అభిమానంతో అభివృద్ధి చేస్తూ.. మరింత అభివృద్ధి చేస్తామని విశ్వాసం కలిగిస్తూ ఓట్లు అడుగుతున్నామని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారని, కంటోన్మెంట్ ఉప ఎన్నిక తరహాలో జూబ్లీహిల్స్‌లోనూ కాంగ్రెస్‌కి ఓటు వేసి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు తాము 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, నూతనంగా ఉద్యోగాలు ఇచ్చాం, హైదరాబాద్ అభివృద్ధి చేస్తూ తాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. తమ పార్టీ అభ్యర్థి చదువుకున్న వ్యక్తి అని, పని చేయగలిగే శక్తి ఉన్న నవీన్ యాదవ్‌ను ప్రజలు ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనే ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఉప ఎన్నికల్లో ఓటుకు 5 వేలు తీసుకోండి అని చెప్పిన బిఆర్ఎస్ పార్టీ దుస్థితి చూసి జాలి పడుతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడానికి బిజెపి బిఆర్ఎస్ కుమ్మక్కై బిజెపి మూడంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టిందన్నారు. బిజెపికి వేసిన ఓటు బిఆర్ఎస్‌కి ఓటు వెళుతుందన్నారు. బిఆర్ఎస్‌కి వేసినా, బిజెపికి వెళుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించాలని మంత్రి పొన్నం కోరారు.

## భారత ఆర్మీ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు: కిషన్ రెడ్డి

**-మొదటి పేజీ తరువాయి:** సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రు దేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి

**-మొదటి పేజీ తరువాయి:** ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్), తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

**-మొదటి పేజీ తరువాయి:** ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తాం

**-మొదటి పేజీ తరువాయి:** ప్రైవేటు భాగస్వామ్యంతో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. హైదరాబాద్, మెదక్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతాన్ని మరింత డెవలప్ చేయబోతున్నట్లు తెలిపారు. నర్సాపూర్‌కు ఎవరు వచ్చినా అర్బన్ ఎకో పార్కును సందర్శించి, అక్కడి పరిసరాలు, ప్రకృతి అందాలను తనివితీరా ఆస్వాదించేలా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇక్కడ వాచ్‌టవర్ అందరినీ ఆకట్టుకుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వాచ్‌టవర్ ఎక్కి అటవీ ప్రాంతం అంతా చూడటం ఓ గొప్ప అనుభూతిగా ఉంటుదన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో ఉన్న ప్రైవేట్ కాటేజీలను తలదన్నేలా ఇక్కడ అర్బన్ ఎకో పార్కులో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఇక ప్రస్తుతం నగరాలన్నీ కాలుష్యం బారిన పడుతున్నాయని, ఈ నేపథ్యంలో పచ్చదనం కాపాడేందుకు ఎకో పార్కులను మెరుగుపరచడం, మరింత అభివృద్ధి చేయడం అనివార్యంగా మారిందని మంత్రి వివరించారు. గతంలో మన మానవ జీవన విధానం అడవుల్లోనే ప్రారంభమైందని, ఇప్పుడు పట్టణీకరణ పేరుతో పెరిగిన కాలుష్యం కారణంగా%౹% ప్రజలంతా మళ్ళీ అడవుల వైపు చూస్తున్నారన్నారు. అందుకే తమ ప్రభుత్వం అర్బన్ ఎకో పార్కు అభివృద్ధి పరిచిందన్నారు. ప్రస్తుత యాంత్రీకరణ జీవన విధానంలో వారంతంలో ఒక్కసారైన కుటుంబం ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు అర్బన్ ఎకో పార్క్ లో అన్నీ సౌకర్యాలు ఉన్నాయన్నారు. అయితే కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు అడవులను ఫోన్‌లలో, ఇన్‌స్టాగ్రాం రీల్స్ లో చూపుతున్నారని, దీనంత దారుణం మరొకటి లేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ కళ్లముందు సహజ సిద్ధంగా సాక్షాత్కరిస్తే అద్భుతంగా ఉంటుందని వివరించారు. అందుకే అర్బన్ ఎకో పార్కులను అటవీ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. పర్యాటక పరంగా నర్సాపూర్ మరింత అభివృద్ధి చెందనుందని, ఇప్పటికే అర్బన్ పార్కుకు సందర్శకుల తాకిడి పెరిగిందని అధికారులు చెబుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ఎకో పార్క్ లో పాత కాటేజీల పనులు పూర్తి చేయడంతో పాటు కొత్తగా మరిన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతంలో 21 కాటేజీలు, ఒకే బ్లాక్‌లో ఉండే విధంగా మరో 12 కాటేజీలు, ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సెంటర్, సెమినార్ హాల్, ఇండోర్, అవుట్‌డోర్ గేమ్స్, నెట్ క్రికెట్‌తో పాటు స్విమ్మింగ్ పూల్, పర్యాటకులకు భోజన సదుపాయం కల్పించేందుకు రెస్టారెంట్, దానిని ఆనుకొని కిచెన్ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. అంతేగాక కాటేజీల పరిసరాల్లో అక్కడక్కడ ఖాళీ స్థలంతో పాటు కొంత ఏరియాలో మొక్కలు నాటామన్నారు. 4,300 ఎకరాలలో జిల్లా అటవీ విస్తీర్ణం ఉండగా 600 ఎకరాలలో నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు, ఆఫీసర్స్ గెస్ట్‌హౌజ్, పర్యాటకుల కాటేజీలు, రిసెప్షన్ సెంటర్స్, కిచెన్ కం స్టోరేజీ తదితర వసతులను మెరుగుపరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. పార్కులో చెక్‌డ్యామ్స్, రాక్ ఫీల్ డ్యాం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే పార్కులో ట్రెక్కింగ్, సైక్లింగ్ వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీంతో పాటు నర్సాపూర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో చిన్న కొండలు, రాతి మైదానాలతో కూడి ఉంటుందన్నారు. చుక్కల జింకలు, నెమళ్లు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు వంటి జంతువులు ఇక్కడ నివసిస్తున్నాయని మంత్రి తెలిపారు. అతిథి గదులతో కూడిన బ్యాంకెట్ హాల్ , పర్యావరణ విద్యా కేంద్రం (క్లాస్ రూములు, బోర్డ్ రూమ్, మ్యూజియం) ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. నడక మార్గాలు, నీరు, విద్యుత్, అగ్ని మాపక వ్యవస్థ,తో పాటు సీసీ కెమెరాల మానిటరింగ్ వ్యవస్థ, పిల్లల ఆట స్థలం, బాక్స్ క్రికెట్, టేబుల్ టెన్నిస్, చెస్ మొదలైన ఆటలు ఆడుటకు సౌకర్యాలు ఏర్పాటు చేశామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎంపీ రఘునందన్,, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్, ప్రధాన అటవీ సంరక్షణ అధికారి సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి, జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రుణం తీర్చుకుంటున్న బిజెపి

**-మొదటి పేజీ తరువాయి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ రుణం తీర్చుకోవడానికి బిజెపి ప్రాధాన్యత లేని అభ్యర్థిని బరిలోకి దించిందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నిక నుంచి మొదలుకుని ట్రిబుల్ తలాక్ వరకూ బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కేంద్రంలోని ఎన్డీయే సర్కారుకు మద్దతునిచ్చారని ఆయన శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఎన్డీయే తీసుకునే ప్రతి నిర్ణయంలో కెసిఆర్ పాత్ర ఉందన్నారు. కాబట్టి ఇప్పుడు బిఆర్ఎస్ రుణాన్ని బిజెపి తీర్చుకుంటున్నదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో నూ బిజెపి ఎనిమిది లోక్‌సభ సీట్లలో విజయం సాధించడానికి బిఆర్ఎస్ సహకరించిందన్నారు. బిఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందం కారణంగానే బిజెపి ప్రాధాన్యం లేని అభ్యర్థిని బరిలోకి దించిందన్నారు. కాంగ్రెస్ నుంచి ఓటుకు ఐదు వేల రూపాయలు తీసుకోండి కానీ ఓటు మాత్రం బిఆర్ఎస్‌కు వేయాలని కెటిఆర్ ఓటర్లకు పిలుపు ఇవ్వడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు. కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విఘాతమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ వెంటనే సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో మెజారిటీ హామీలను అమలు చేసినందుకే జూబ్లీహిల్స్‌లో ఓట్లు అడుగుతున్నామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## 'అహనా పెళ్లంట' వ్యాఖ్యలు.. కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ కౌంటర్

**-మొదటి పేజీ తరువాయి:** సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ధ్వజమెత్తారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి బీఆర్ఎస్, కేటీఆర్ పై నిప్పులు చెరిగారు మహేష్ గౌడ్. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి పదవి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు మహేష్ గౌడ్. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇచ్చే రూ.5వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు.

## వేలమంది.. ఒకటే క్యూలైన్

**-మొదటి పేజీ తరువాయి:** పలాస కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం తొక్కిసలాట జరిగి తొమ్మిది మంది మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. 15 మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంత్రులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని.. పరిహారం ప్రకటించడంతో పాటు... బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో కాశీబుగ్గ పరిధిలో శ్రీనివాసనగర్‌లో హరి ముకుందపండా అనే వ్యక్తి సొంతంగా శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఏడాదిన్నర క్రితం నిర్మించారు. ఆలయం పూర్తిగా ప్రైవేటు పరిధి కావడంతో.. ఏ ఒక్కరి పర్యవేక్షణ.. పరిశీలన ఉండదాయె. అయితే కార్తీకమాసం... ఏకాదశి సందర్భంగా శ్రీవేంకటేశ్వరున్ని దర్శించుకోవడం జిల్లా ప్రజలకు ఆనవాయితీ. శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం చిన తిరుపతిగా పేరుగాంచింది. దీంతో మహిళలు శనివారం వేలాదిగా ప్రైవేటు వాహనాల్లోనూ, ఆర్టీసీ బస్సులలోనూ, ద్విచక్రవాహనాల్లోనూ తరలివచ్చారు. అయితే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టలేదు. ఈ విషయాన్ని భక్తులు కూడా గమనించలేదు. ఆలయ ప్రధాన గేటు వద్ద తొక్కిసలాట ఆలయంలోకి ప్రవేశించే వారికోసం, తిరిగి వచ్చేవారికోసం ఆలయ ప్రధాన గేటు వద్ద స్టీల్ బ్యారక్‌లను ఏర్పాటుచేశారు. అదే ప్రాంతంలో మధ్యాహ్నం వేలాదిగా భక్తుల తాకిడితో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. భక్తులను నియంత్రించి.. రద్దీ లేకుండా క్యూలైన్లలో పంపించేందుకుగాను.. అక్కడ ఆలయ సిబ్బంది ఎవరూ లేరు. దర్శనం చేసుకుని తిరిగి వస్తున్న లైన్.. ఇటునుంచి ఆలయంలోకి భక్తులు వెళ్తున్న బ్యారక్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఆలయం లోపల నుంచి వచ్చే బ్యారక్ వద్ద.. ఇటు నుంచి జనాలు చొచ్చుకుని పోవడంతో మహిళలు ఊపిరాడక బిగ్గరగా అరిచారు. రెయిలింగ్ విరిగిపోయింది. మహిళల చేతుల్లో ఉన్న పూజాసామగ్రి చిందరవందరగా పడిపోయింది. మెట్లపై కాళ్లకింద పలువురు మహిళలు పడిపోయి ఊపిరాడక ఏకంగా తొమ్మిది మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఇందులో ఒక బాలుడు కూడా ఉన్నాడు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని శ్రీకాకుళం తరలించారు. మరో 15 మంది గాయాలపాలయ్యారు. జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన 25వేల మంది భక్తులు ఆలయానికి వచ్చిఉంటారని అంచనా. పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం.. వేల సంఖ్యలో మహిళలు రావడం.. పూర్తిగా ప్రైవేటు ఆలయం కావడంతో అధికార యంత్రాంగం కూడా ప్రమాదాన్ని అంచనా వేయలేకపోయింది. ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు కూడా లేవు. వలంటీర్లను సైతం నియమించుకోక పోవడం ఘటనకు కారణమని తెలుస్తోంది. ఈ విషయంలో ఆలయ నిర్వాహకుల నిర్లక్ష్యం ఉన్నట్లు తెలుస్తోంది.

పరామర్శించిన మంత్రులు

వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులతో.. వారి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడారు. పలాసలో ఆసుపత్రి వద్ద రోదిస్తున్న మృతుల బంధువులను ఓదార్చారు. దేవాలయం వద్ద తొక్కిసలాటకు గల కారణాలు.. ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. దేవాలయాన్ని నిర్మించిన ప్రైవేటు ట్రస్టు యజమాని హరిముకుంద పండాతో మాట్లాడారు. ఆలయంలోకి వేలాది మంది భక్తులు వస్తుంటే రక్షణ పెట్టుకోకుంటే ఎలాఅని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రంలో ఉన్న కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తన పర్యటనను రద్దుచేసుకుని శ్రీకాకుళం వచ్చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హోంమంత్రి అనిత, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కలసి ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు.

రెండున్నర గంటలు ఇక్కడే లోకేష్

ప్రమాదం విషయం తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. హుటాహుటిన విశాఖపట్నం వచ్చి అక్కడి నుంచి రోడ్డు మార్గాన పలాసకు చేరుకున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8-30 గంటల వరకు ఇక్కడే ఉన్నారు. ఆలయం లోపలకు వెళ్లి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించారు. తాను ఉన్నానంటూ భరోసా కల్పించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 15లక్షలు, కేంద్రప్రభుత్వం రూ. 2లక్షలు కలిపి మొత్తం రూ. 17 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామని లోకేష్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్రం నుంచి రూ. 3లక్షలు, కేంద్రం నుంచి రూ. 50వేలు కలిపి మొత్తం రూ. 3.5 లక్షలు ఇస్తామన్నారు. మృతుల కుటుంబాలకు మట్టి ఖర్చుల కింద తక్షణ సహాయంగా రూ. 10వేలు ఇస్తామన్నారు. మృతుల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు బీమా కింద ఒక్కొక్కరికి అదనంగా రూ. 5లక్షల చొప్పున అందుతుందని వెల్లడించారు. హోం మంత్రి వి.అనిత కూడా పలాసకు వచ్చారు.

# బోధన్ పట్టణంలో పోలీస్ అమరవీరులను స్మరిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ








తెలంగాణ దినపత్రిక : నవంబర్ 1.

బోధన్ పట్టణంలో జిల్లా ఎస్పీ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు పోలీసుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరులకు నివాళులర్పిస్తు కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం బస్టాండ్ నుండి ప్రారంభమైన అమర వీరులకు జోహార్ లు నినాదాలతో సమీ పంలోని అంబేద్కర్ విగ్రహం కూడలి వరకు కొనసాగించారు. కొవ్వొత్తులతో ర్యాలీ సందర్భంగా ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ త్యాగాలు మరువలే వని గుర్తు చేసినారు. సమాజంలో అసాంఘిక శక్తులతో అలుపెరుగని పోరాటం చేసి వీరమరణం పొందిన పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.పోలీసు అమరవీరుల త్యాగాలు వృధా కావని, వారి ఆశయాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ మన్నారు పోలీస్ శాఖ ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తుందని పోలీసులు సహకారం అన్ని మార్గాల ప్రజలు తమ వంతు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకట నారాయణ, ఎస్సై చిరంజీవి, కానిస్టేబు ల్స్,ఇందూర్ మోడల్ స్కూల్ కిషోర్ కుమార్, విద్యా వికాస్ జూనియర్ కాలేజ్ శ్రీనివాస రావు, విజయ సాయి స్కూల్ మేనేజర్ కృష్ణ మోహన్, విద్యార్థులు పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. గిడ్డంగిలో కల్లూ డిపో సంవత్సరం క్రితం ప్రారంభం చేసుకొన్నారు

-నిజామాబాద్ జిల్లా బోధన్ మండల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. గిడ్డంగిలో కల్లూ డిపో సంవత్సరం క్రితం ప్రారంభం చేసుకొన్నారు

తెలంగాణ పత్రిక బోధన్. నవంబర్.1.







రైతుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగిలో కల్లూ డిపో ప్రారంభమైంది. ఈ సందర్భంగా కల్లూ సరఫరా చేయడం, నిల్వ సౌకర్యాలు లక్ష్యంగా ఈ డిపో ఏర్పాటు చేసుకున్నారు. రైతులు తమ అవసరాలకు అనుగుణంగా విత్తనాలు, ఎరువులు, వంటి వ్యవసాయ అవసరాలను స్థానికంగానే సులభంగా పొందగలరని పేర్కొన్నారు. గిడ్డంగి ఆధ్వర్యంలో కల్లూ నిల్వ, పంపిణీ, రవాణా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు అనుకూలంగాచేసుకున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రభుత్వం రైతు సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, మండల పరిధి స్థాయిలో వ్యవసాయ సహకార వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇలాంటి గిడ్డంగులు కీలకమని తెలిసి కళ్ళు డిపోకు పరిమిషన్ ఎలా ఇచ్చారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రమాదాలు జరగకుండా పరిశ్రమల యజమాన్యం భద్రతా చర్యలు చేపట్టాలి

-పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్

సంగారెడ్డి నవంబర్ 01 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి



పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలపై సమీక్ష జిల్లాలోని పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో జిల్లాలోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పరిశ్రమల్లో పనిచేసే ప్రతి కార్మికుడి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని పరిశ్రమల యజమానులు తమ పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని పరిశ్రమలలో పారిశ్రామిక మ్యాప్, సిబ్బంది పేర్లు, సేఫ్టీ మెజర్మెంట్స్ అన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని క్లస్టర్ సేఫ్టీ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిఎల్ రవీందర్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు పాల్గొన్నారు.

# ఏకాదశి సందర్భంగా బీరంగూడ దేవాలయంలో లక్ష పుష్పార్చన

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 1 తెలంగాణ పత్రిక





సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీకమాస ఏకాదశి సందర్భంగా స్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున నుండి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం భక్తుల సమక్షంలో స్వామివారికి లక్ష పుష్పాలతో పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో నిండిపోయి, భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఈవో శశిధర్, చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారని ఆలయ అధికారులు తెలిపారు. చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, "కార్తీకమాసం ఎంతో పవిత్రమైనది. ఏకాదశి రోజున స్వామివారికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది," అని పేర్కొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ, వచ్చే బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్ర మాలు, దీపోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేసినట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రహ్లాద్, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హంగర్గా ఫారంలో ఏఐటియూసీ జెండా ఆవిష్కరణ

-రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య.

పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 1.







పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఏఐటీయూసీ జెండాను. రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభకు పోతంగల్ మండల కార్యదర్శి కొట్టే ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా వై. ఓమయ్య, నియోజకవర్గ కార్యదర్శి దుబాస్ రాములు హాజరైనారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతు..... భారత దేశంలో ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31వ తేదీన ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ఈ దేశంలో ఉన్న కార్మికులకు ఎనిమిది గంటల పని, పని భద్రతా, పిఎఫ్ ,ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ ,గుర్తింపు కార్డు, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం కోసం ఏఐటీయూసీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నేటికీ దేశంలో అమలవుతున్న చట్టాలు అన్నీ కూడా ఏఐటీయూసీ నాయకత్వాన ఈ దేశ కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి పోరాడి సాధించడం జరిగిందన్నారు. బిజెపి మోడీ సర్కార్ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నారని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ,ప్రైవేట్ పరం చేస్తున్నారని, సామాన్య ప్రజలకు రైతులకు లక్ష రూపాయల రుణం దొరకని ఈ రోజుల్లో అంబానీ ఆదానీ లాంటి బడా పెట్టుబడిదారులకు ప్రజలు ఎల్ఐసి లో దాచుకున్న 33 వేల కోట్ల రూపాయలను అప్పనంగా ధారాధత్తం చేయడం సిగ్గుచేటని అన్నారు. పన్నుల ద్వారా ప్రజలు కట్టిన డబ్బులు ప్రజల సంక్షేమం కోసం మాత్రమే ఉపయోగపడాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని వారికి రాబోయే పథకాలను అమలు చేయించడానికి ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల నాయకులు నీలి శంకర్, షేక్ చాంద్, సోహెల్ మేస్త్రి, సజ్జు ,అమీన్ ఖాన్, షబ్బీర్ మేస్త్రి ,మనోహర్, సాయిలు, మహబూబ్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# హలో దళిత చలో హైదరాబాద్



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక నవంబర్ (1)

హలో దళిత చలో హైదరాబాద్ ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద జరిగిన పాసవిక దాడిని ఖండిస్తూ నవంబర్ 1న చలో హైదరాబాద్ పిలిపిచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు నేరేడుచర్ల మండల హెడ్ కోటర్ లోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు హైదరాబాద్ బయలుదేరడం జరిగింది ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ పాలకీడు మండలం ఇన్చార్జి ఇంజమూరు మల్లయ్య మాదిగ ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య మాదిగ టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి శ్రీకాంత్ ఎమ్మార్పీఎస్ నాయకులు వడ్లమూడి ఉపేందర్ ఉపాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య పోదుగంటి మధు శ్రీరాములు సందీప్ పాల్గొన్నారు.

# భార్యపై కర్రతో దాడి-మద్యం మత్తులో భర్త హత్య



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 1 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భార్యపై దారుణ హత్య జరిగింది. వడక్‌పల్లి శివారులోని వ్యవసాయ క్షేత్రంలో కూలీ పనులు చేస్తూ మద్యం మత్తులో భార్యభర్తల మధ్య గొడవ చోటు చేసుకుంది. ఆగ్రహంతో భర్త భార్యపై కర్రతో దాడి చేసి హత్య చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం, నిజామాబాద్ జిల్లాకు చెందిన బానోత్ రాజు, సరోజ దంపతులు ఈ నెల 25న చెరుకూరి ప్రసాద్‌కు చెందిన వడక్‌పల్లి శివారులోని ఫౌల్ట్రీ ఫామ్‌లో పనికోసం వచ్చారు. ఈ నెల 31న రాత్రి మద్యపానం చేసిన రాజు, సరోజతో ఘర్షణకు దిగాడు. ఆ సమయంలో రాజు కర్రతో భార్యపై దాడి చేయగా, సరోజ అక్కడికక్కడే మృతిచెందింది. భార్యభర్తల మధ్య ఇంతకుముందు కూడా తరచూ వివాదాలు జరిగేవని, గతంలో రాజు జైలుకు వెళ్లినట్లు అమీన్‌పూర్ సీఐ నరేష్ తెలిపారు. కేసు నమోదు చేసి, భర్త రాజును పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఈనెల 15న స్పెషల్ లోక్ అదాలత్



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 1

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 15న హనుమకొండ, పరకాల కోర్టుల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారు. రాజీపడదగు క్రిమినల్, సివిల్, ఎం.వి.ఏ., వివాహ, కుటుంబ, బ్యాంకు రికవరీ, ఎన్ఐ యాక్ట్ కేసులు పరిష్కరించనున్నారు. కక్షిదారులు తమ న్యాయవాదులతో హాజరై రాజీ కుదుర్చుకోవాలని అధికారులు సూచించారు.

# కాజీపేటలో పెండింగ్ ఛలాన్లపై ప్రత్యేక తనిఖీలు




తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 1

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారుల నుంచి పెండింగ్ ఛలాన్లు వసూలు చేసేందుకు కాజీపేట పోలీసులు శుక్రవారం సాయంత్రం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కాజీపేట బంధం చెరువు క్రాస్ రోడ్ ప్రాంతంలో వాహనాలను నిలిపి, వాటిపై ఉన్న ఛలాన్లు వసూలు చేశారు. పెండింగ్ జరిమానాలను సకాలంలో చెల్లించి, ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని ఎస్సై లవణ్ కుమార్ వాహనదారులకు సూచించారు.

## నిజాంపేట్ కమిషనర్ ఎం.డి. షబ్బీర్ అలీకి ఏఐటీయూసీ సన్మానం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 1:
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా ఎం.డి. షబ్బీర్ అలీ బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐటీయూసీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆశి యాదయ్య ఆధ్వర్యంలో కమిషనర్ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, షబ్బీర్ అలీ బాధ్యతలు చేపట్టిన తరువాత నిజాంపేట్ మున్సిపల్ కార్మికుల అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని, కార్మికులకు కిట్లు అందజేసినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో పార్కుల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాలభిందెల శ్రీనివాస్, పొన్నికంటి దస్తగిరి, సురేందర్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ 10, ఇంటర్) అభ్యాసకులు తరగతులకు హాజరు కావాలి

-పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నటరాజ్

వాంకిడి, నవంబర్ 1 (తెలంగాణ పత్రిక):-



సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ పదవ తరగతి మరియు ఇంటర్ 2025 /26 చెందిన అభ్యాసకులకు తరగతులను నవంబర్ 2వ తేదీ ఆదివారం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాంకిడి లో ప్రారంభమవుతాయని ప్రధానోపాధ్యాయులు నటరాజ్ తెలిపారు. ఈ నెల నుండి మార్చి వరకు ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు తరగతులు నిర్వహించబడతాయి. అభ్యాసకులు సమయానికి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. ఓపెన్ పదవ తరగతి మరియు ఇంటర్ దృవీకరణ పత్రాలు రెగ్యులర్ దృవీకరణ పత్రాలతో సమానమని ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఉన్నత విద్యకు, ప్రమోషన్ల కు ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు



వాంకిడి, నవంబర్ 1 (తెలంగాణ పత్రిక):-
వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా (సివిల్ సప్లై) చైర్మన్గా నియమితులైన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో శనివారం బాణాసంచాలు కాల్చి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని అన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసిన నాయకులకు గుర్తింపు లభిస్తోందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు త్వరగా కోలుకుని పదవి చేపట్టాలని ఆకాంక్షించారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ బీమా సంతోష్

గొల్లపల్లి నవంబర్ 01తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్)-గొల్లపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మార్కెట్ చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...మొంథా తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం తడిసిన ధాన్యన్ని కూడా కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా కల్పించారు. అలాగే తూకం వేసిన ధాన్యన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి సూచించారు..ఈ కార్యక్రమం లో డైరెక్టర్ కొక్కుల జలందర్,రాపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర భూమయ్య మాజీ సర్పంచ్ గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, పాక్స్ సిబ్బంది పాల్గొన్నారు

# గీతంలో విజయవంతంగా ముగిసిన 'గస్టో - 2025-26'

-విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాల ప్రదానం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 1 తెలంగాణ పత్రిక
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లోని స్పోర్ట్స్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్విశ్వవిద్యాలయ వార్షిక క్రీడా ఉత్సవం 'గస్టో-2025-26' క్రీడాస్ఫూర్తి, సమష్టికృషి, పట్టుదలతో విజయవంతంగా ముగిసింది. ఈ క్రీడా ఉత్సవం కేవలం ఆటల పోటీలు మాత్రమే కాకుండా ఓర్పు, ఐక్యత, అజేయమైన క్రీడా భావనకు ప్రతీకగా నిలిచింది. ఉత్కంఠభరితమైన ప్రారంభ మ్యాచ్ నుంచి ఉత్సాహభరితమైన చివరి క్షణాల వరకు పాల్గొన్న విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. దాదాపు 60 విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి 120కు పైగా జట్లు పాల్గొని పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. గస్టో కేవలం గెలుపు లేదా ఓటమి కాదు, క్రీడల ద్వారా స్నేహం, పట్టుదల, బృందకృషి విలువలను నేర్చుకునే వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవం విజయవంతం కావడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ నిర్వాహకులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల డిప్యూటీ డైరెక్టర్ డా. ఎం. నారాయణరావు చౌదరి విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.





**విజేతల వివరాలు**

కబడ్డీ: విజేత - సీఎంఆర్-జెకెబీ రెండో స్థానం - గీతం
త్రోబాల్: విజేత - జీఎన్ఐటీఎస్బీ రెండో స్థానం - గీతం

**బ్యాడ్మింటన్:**

-పురుషులు సింగిల్స్ - విజేత గీతంబీ రెండో స్థానం కేఎల్ యూ-హైదరాబాద్
-పురుషులు డబుల్స్ - విజేత కేఎల్ యూబీ రెండో స్థానం గీతం
-మహిళలు సింగిల్స్ - విజేత సీబీఐటీబీ రెండో స్థానం ఐపీఈ
-మహిళలు డబుల్స్ - విజేత గీతంబీ రెండో స్థానం సీబీఐటీ
-మిక్స్డ్ డబుల్స్ - విజేత ఐపీఈబీ రెండో స్థానం వోక్సన్

**టేబుల్ టెన్నిస్:**

-పురుషులు సింగిల్స్ - విజేత వీఎస్ఆర్ వీజేఐటీబీ రెండో స్థానం బిట్స్-హైదరాబాద్
-పురుషులు డబుల్స్ - విజేత బిట్స్-హైదరాబాద్బీ రెండో స్థానం ట్రిపుల్ ఐటీ-హైదరాబాద్
-మహిళలు సింగిల్స్ - విజేత జీఎన్ఐటీఎస్బీ రెండో స్థానం కేఎంసీఈ
-మహిళలు డబుల్స్ - విజేత కేఎంసీఈబీ రెండో స్థానం జీఎన్ఐటీఎస్
-మిక్స్డ్ డబుల్స్ - విజేత వీఎన్ఆర్ వీజేఐటీబీ రెండో స్థానం గీతం

గస్టో-2025-26ను మరపురాని అనుభవంగా మార్చడంలో సహకరించిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలుపుతూ, గస్టో-2027ను మరింత ఉన్నత స్థాయిలో, సాటిలేని క్రీడా ఉత్సవంగా నిర్వహించాలని సంకల్పించారు.

# నిద్రలేని డ్రైవరన్నా స్టీరింగే నీకు ప్రాణమన్నా...!

-ఆర్టీసీ నైట్ హాల్ట్ డ్రైవర్లకు విశ్రాంతి కరువు...
-బస్సు రైడ్ల ప్రమాదాలకే దారితీస్తున్న పరిస్థితి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31:
కోడి కూయకముందే స్టీరింగ్ తెల్లవారకముందే మరో ప్రయాణం. ఇది ఇప్పుడు ఆర్టీసీ నైట్ హాల్ట్ సర్వీసుల డ్రైవర్ల దినచర్య. రాత్రంతా వాహనం నడిపి, కేవలం నాలుగైదు గంటల నిద్రపోయాక మళ్లీ డ్యూటీ. ఇంత అలసటతోనూ వారు ప్రాణాలను పణంగా పెట్టి వందలాది ప్రయాణికులను గమ్యానికి చేర్చుతున్నారు. కానీ, ఈ డ్రైవర్లకు కనీస విశ్రాంతి గదులు, సదుపాయాలే లేకపోవడం గమనార్హం.

**-అరవై నిమిషాల విరామం కూడా అరుదే**

మధ్యాహ్నం 1-2 గంటలకే బస్సు డ్రైవ్ మొదలవుతుంది. ఆ తర్వాత రాత్రి 10:30 దాటే వరకు స్టీరింగ్పైనే గడుస్తుంది. ఎట్టకేలకు గమ్యం చేరేసరికి రాత్రి 11:30. ఆ సమయానికి శరీరం, కళ్లు, మనస్సు అంతా అలసటతో మునిగి ఉంటాయి. కానీ విశ్రాంతి కోసం లభించే సమయం ఎంతంటే గరిష్టంగా నాలుగు నుంచి ఐదు గంటలు మాత్రమే!జగద్గిరిగుట్టలోని ఒక గదిలో నేలపై పరచుకున్న చలచల్లని మంచంపై ఆరుగురు డ్రైవర్లు గూడుకట్టుకుని నిద్రిస్తారు. "మా బెడ్షీట్లు మేమే తెచ్చుకోవాలి. రూమ్లో ఫ్యాన్ ఒక్కటి, నేలే మంచం. నిద్రపోయేసరికి తెల్లవారిపోతుంది," అని ఓ డ్రైవర్ వాపోయాడు.

**వాహనం కంటే ప్రాణం తక్కువేనా?**

నిద్రలేమి వల్ల ఒత్తిడి పెరుగుతుంది. చిన్నపాటి అజాగ్రత్తే పెద్ద ప్రమాదాలకు దారితీస్తోంది. "ఒక్క



క్షణం కళ్లజారితే ప్రయాణికుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయి. కానీ, మేమూ మనుషులమే కదా. శరీరానికి విశ్రాంతి ఇవ్వకపోతే ఎలా నడపగలము?" అని ఓ సీనియర్ డ్రైవర్ ప్రశ్నించాడు.

**సదుపాయాల కొరత - నేలే మంచం**

జగద్గిరిగుట్ట, ఉప్పల్, సూర్యాపేట, తొర్రూరు, జనగామ - ఈ ప్రాంతాల్లో రాత్రి 10:30 నుంచి 11:00 మధ్య 40కి పైగా బస్సులు నైట్ హాల్ట్ చేస్తాయి. వీటిలో చాలా బస్సులు రోడ్డు పక్కనే ఆగిపోతాయి. డ్రైవర్లు అందులోనే సీట్లపై వాలి నిద్రిస్తారు. కాలకృత్యాల కోసం సులభ్ కాంప్లెక్సులే ఆధారం. గదులు ఉన్నా చిన్నవి, రద్దీగా ఉండడం వల్ల సరిగ్గా విశ్రాంతి తీసుకోవడం కష్టమే. తెల్లవారుజామున 3:30-4:00 గంటలకే మళ్లీ బస్సు బయలుదేరాల్సి వస్తుంది.

**-20 గంటల డ్యూటీ -ఐదు గంటల నిద్ర**

మిర్యాలగూడ నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరే ఎక్స్ప్రెస్ బస్సు సూర్యాపేట, మోత్కూరు మీదుగా రాత్రి 11 గంటలకు జగద్గిరిగుట్ట చేరుతుంది.
రాత్రి ఐదు గంటల నిద్ర తర్వాత తెల్లవారుజామున 4 గంటలకు మళ్లీ బయలుదేరి ఉదయం 10 గంటలకు సూర్యాపేట చేరుతుంది. ఒకే డ్రైవర్ 20 గంటలపాటు డ్యూటీ చేయాల్సిన పరిస్థితి! ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి ప్రధాన బస్టాండ్లలో విశ్రాంతి గదులు ఉన్నా, సంఖ్య పరిమితంగా ఉండటంతో చాలామంది వాహనాల్లోనే రాత్రి గడపాల్సి వస్తోంది.

**- ప్రైవేటు డ్రైవర్ల పరిస్థితి కూడా తేడా లేదు**

ప్రైవేటు బస్సుల్లో ఇద్దరేసి డ్రైవర్లు ఉన్నా, విశ్రాంతి స్థలం లేదు. "రెండో డ్రైవర్ బెర్త్ను ప్రయాణికులకు ఇస్తారు. మేము సీటుపైనే నిద్రపోవాలి. గమ్యానికి చేరే సరికి తల తిరుగుతుంది, శరీరం నొప్పులతో నిండిపోతుంది," అని చెబుతున్నారు ప్రైవేటు డ్రైవర్లు కూడా.

**- ప్రమాదాల వెనుక కనిపించని కారణం**

నిద్రలేమి, అలసట - ఇవే చాలా రోడ్డు ప్రమాదాల వెనుక దాగి ఉన్న నిజమైన కారణాలు అని రవాణా నిపుణులు హెచ్చరిస్తున్నారు. "డ్రైవర్ ఆరోగ్యం, విశ్రాంతి, భద్రత - ఇవి ప్రయాణికుల ప్రాణాలకు నేరుగా సంబంధం ఉన్న అంశాలు. కాబట్టి ఆర్టీసీ తగిన సదుపాయాలు కల్పించాలి," అని వారు సూచిస్తున్నారు.

**- డ్రైవర్కి విశ్రాంతి అంటే ప్రయాణికుడికి భద్రత**

రోజూ వందల కిలోమీటర్ల దూరం కవరయ్యే డ్రైవర్లు నిద్ర లేకుండా పని చేస్తే ప్రమాదం ఎప్పుడైనా సంభవించే అవకాశం ఉంటుంది. అందుకే "డ్రైవర్కి విశ్రాంతి అంటే ప్రయాణికుడికి భద్రత" అన్న నిజాన్ని గుర్తుంచుకోవాల్సిన సమయం వచ్చింది.
శివకుమార్ కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్టు

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

-ఇచ్చోడ పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 01 :-
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సాత్ నంబర్ గ్రామం లో యందు మెడికల్...హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గ్రామంలో గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు చేయడం జరిగింది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది. మరియు రక్తపోటు (బీపీ) మధుమేహం(షుగర్) వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది. గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం జరిగింది.



అలాగే వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్ల,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని



సూచించారు ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి సి హెచ్ ఓ,ప్రశాంత్ ఏంఎల్ హెచ్ పి , పవర్ రవీందర్ హెచ్ ఈ ఓ ,రాథోడ్ కైలాష్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్) తులసి ఏ ఎన్ ఎం , వసంత్ (బ్రీడింగ్ చక్కర్స్ అలాగే ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేగంగా కొనసాగుతున్న రోడ్ల మరమ్మతు పనులు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 1
హనుమకొండ జిల్లాలోని సమ్మయ్య నగర్ లో ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో కేయూ జంక్షన్ నుంచి వడ్డేపల్లికి వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షానికి ధ్వంసమైన విషయం తెలిసిందే. దీంతో సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతు పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇటుగా వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులను చేపడుతున్నామని సంబంధిత అధికారులు తెలిపారు.



# ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను విజయవంతంగా నిర్వహించాలి

**-డిసెంబర్ వరకు ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పూర్తి ఏర్పాట్లు**
**-ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక )






ప్రభుత్వం నూతనంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో శనివారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రీ ప్రైమరీ టీచర్లకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లాలో 60 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఉన్నాయని, వీటిలో విధులు నిర్వహించేందుకు వచ్చిన దరఖాస్తులలో మెరిట్ ఆధారంగా పారదర్శకంగా టీచర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు ఎంపిక చేసిన టీచర్లు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలకు వచ్చే పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల కంటే మెరుగ్గా విద్య అందుతుందనే నమ్మకాన్ని టీచర్లు కల్పించాలని తెలిపారు.ప్రతి ప్రీ ప్రైమరీ స్కూల్ లో చేరే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు ఇతర పరికరాలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పిల్లలను ఆకర్షించేందుకు వీలుగా పేయింటింగ్స్ వేయడం జరుగుతుందని ప్రీ ప్రైమరీ స్కూల్స్ కు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, డిసెంబర్ వరకు ప్రీ ప్రైమరీ స్కూల్స్ లో పూర్తి ఏర్పాట్ల చేసేందుకు కార్యచరణ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలకు బ్రెయిన్ డెవలప్మెంట్ అధికంగా జరుగుతుందని , చిన్నతనంలో పిల్లలకు చక్కగా ప్రేమ, ఆప్యాయతలతో బోధించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు సిలబస్ సంబంధించిన అంశాలతో పాటు మంచి విలువలు నేర్పాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఓపిక, ఉత్సాహం టీచర్లు భవిష్యత్తులో కూడా కొనసాగించాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 1000 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా వాటిని విస్తరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలి

**-నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ బ్యాంకు ఖాతా వివరాలను అందించాలి**
**-జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక)





జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధించి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం శాఖలో వినియోగించని బ్యాంకు ఖాతాలలో నిధులు ఏమైనా ఉన్నాయా సరి చూసుకోవాలని, దీనికి సంబంధించి పెద్దపల్లి జిల్లా కు చెందిన 4.5 కోట్ల నిధులను ఉపయోగించని ఖాతాల నుంచి ఆర్.బి.ఐ వెనక్కి తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం అందిందని, వాటిని మళ్ళీ మన బ్యాంకు ఖాతాలలో తీసుకొని వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రాబోయే శుక్రవారం నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉంటే వాటి వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. డిసెంబర్ చివరి నాటికి పెద్దపెల్లి జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వస్తువుల పనులు పూర్తి చేసే దిశగా నిధులు మంజూరు చేయడం జరిగిందని, కలెక్టరేట్ నుంచి దాదాపు 30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామన్నారు.ప్రతి జిల్లా అధికారి రెండు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీచేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలని, రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, పాఠశాల అవసరాలకు ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి అభినందనలు

**-14 నెలల్లో 1200 డెలివరీలు**
**-వీటిలో సహజ కాన్పులు 349**
**-గత నెల అక్టోబర్లో 105 డెలివరీలు**
**-వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య**

వేములవాడ, నవంబర్, 01, తెలంగాణ పత్రిక.



వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు, సిబ్బందిని సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంచలయ్య మాట్లాడారు. దవాఖానలో గత నెల అక్టోబర్లో 105 కాన్పులు జరిగాయని, గత ఏడాది ఆగస్టు నుంచి ఇప్పటివరకు 1200 కాన్పులు జరగగా, అందులో 349 సాధారణ కాన్పులు ఉన్నాయని వెల్లడించారు.గైనకాలజిస్ట్ డాక్టర్లు, మత్తు వైద్యులను, కాన్పుల వార్డు సిబ్బందిని, పిల్లల వైద్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. వైద్యులు లేని సమయంలో గైనిక్ వైద్యులను కేటాయించి సహకరించిన జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకరిస్తున్న కమిటీ చైర్మన్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్, ఆసుపత్రి కి అవసరం అయిన దాదాపు కోటి ఎనభై లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలు అందజేసిన కేంద్ర మంత్రి శ్రీ బండి సంజయ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య పిలుపు ఇచ్చారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**

వేములవాడ రూరల్, నవంబర్, 01, తెలంగాణ పత్రిక.






జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించాలి.వేములవాడ మండలం హన్మాజీపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది రిజిస్టర్లు తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యా బోధనను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన నిశితకు సన్మానం



ఇల్లంతకుంట, నవంబర్ 1 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట గ్రామానికి చెందిన బొంగోని నిశిత ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా గ్రామ గౌడ సంఘ సభ్యులు శనివారం గౌడ సంఘ భవనంలో ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు కూడా నిశితను సన్మానించారు. గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు మాట్లాడుతూ మొదటి దశలోనే నిశిత ఎంబీబీఎస్ సీటు సాధించడం గౌడ సంఘానికి గర్వకారణం. గ్రామ యువత ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, అంతటి శ్రీకాంత్, బండారి నర్సయ్య, ముత్యం మల్లయ్య, సుదగోని నాగేంద్ర, అంతటి రాజయ్య, ఓల్లాల నాగరాజు, సల్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్య హెూమములు



మఠంపల్లి, నవంబర్ 1(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమములు జరిగినవి. కార్తీక మాస సందర్భంగా స్థానిక శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు విశేష అర్చనలు నిర్వహించబడినవి. తదుపరి నిత్య కళ్యాణం మరియు సత్యనారాయణ స్వామి వ్రతములు దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. దేవాలయం అన్నదానంలో 210 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

## బాగాపూర్ నారాయణ గుట్ట వద్ద 'కార్తిక ఏకాదశి' ప్రత్యేక పూజలు



లోకేశ్వరం నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):

లోకేశ్వరం మండలం బాగాపూర్ శివారులో గల రాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా శనివారం లక్ష్మీనారాయణ స్వామి మూలవిరాట్ కి పంచామృతాలతో అభిషేక పూజ గావించడం జరిగింది. అలాగే సహస్ర తులసీదళాలతో స్వామివారిని పూజించడం జరిగింది, నిండు పలాలను నివేదన గావించడం జరిగింది. ఆలయ అర్చకుడు నరసింహస్వామి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు మాట్లాడుతూ తొలి ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు గాఢ నిద్రలోకి వెళ్లడం జరిగిందని, నాలుగు నెలల తర్వాత అనగా కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొనడం జరుగుతుందని కార్తీక శుద్ధ ఏకాదశి రోజున స్వామి వారిని దర్శించినా, స్వామివారి ముందు 33 పిండి దీపాలు వెలిగించినా, దీపా దానం చేసినా ఎంతో పుణ్యఫలం కలుగుతుందని సిరిసంపదలు సిద్ధిస్తాయని భక్తులకు ఆయన తెలియజేసారు. ధర్మోరా, లోకేశ్వరం, మన్మద్,రాజురా, పొట్పెల్లి,గడ్చందా గ్రామాల భక్తులు వచ్చి స్వామివారి ముందర దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

వరంగల్ జిల్లా నవంబర్ 1 తెలంగాణ పత్రిక



గీసుకొండ మండలకేంద్రంలో అనారోగ్యంతో మరణించిన సీనియర్ సిటిజన్ సారంపెల్లి గోపాల్ రెడ్డి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి గీసుకొండ గ్రామ శ్రీమంతుడు శ్రీ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ గారు మానవత్వంతో స్పందించి రూ5000/- ల ఆర్థిక సహాయాన్ని పంపగా, అట్టి నగదును గీసుకొండ సోషల్ సర్వీస్ టీం కన్వీనర్ కర్ణకంటి రాంమూర్తి మృతుని కుమారులకు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక పెద్దలు వటుకుల చంద్రారెడ్డి , సారంపెల్లి రాజిరెడ్డి , నరేందర్ రెడ్డి వటుకుల గోపిరెడ్డి గారు పాల్గొన్నారు.

## ఐఐటీ - జెఇఇ/నీట్ ఏ ఒలింపిడ్ ర్యాంకర్స్ కు మెడల్స్ బహుకరణ



నవంబర్, 01, తెలంగాణ పత్రిక:



ఈరోజు జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నందు జరిగిన ఐఐటీ – జెఇఇ/నీట్ ఏ ఒలింపిడ్ కార్యక్రమంలో సెప్టెంబర్ నెల ర్యాంకర్లకు మెడల్స్ ను సదాశివపేట మున్సిపల్ కమిషనర్ టీ. శివాజీ అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ దేశంలో ప్రతిష్టాత్మకమైన ఐఐటీ మరియు మెడికల్ కాలేజ్ నందు సీట్లు సాధించాలని తెలిపారు జీనియస్ స్కూల్ నందు విద్యార్థులకు ఒలింపిడ్ మరియు ఐఐటీ ఫౌండేషన్ ఇస్తున్నందుకు మేనేజ్మెంట్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మున్సిపల్ ఇంజనీర్ రాజేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏఎస్పీ



ముధోల్:01నవంబర్(తెలంగాణ పత్రిక)




మండల కేంద్రమైన ముధోల్ సర్కిల్ పోలీసు కార్యాలయాన్ని శనివారం బైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ తనిఖీలు చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఏఎస్పీకి పోలీసులు గౌరవ వందనం తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి మొక్కను నాటి నీటిని పోశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, పోలీసుల విధుల గురించి సీఐ మల్లేష్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రతి కేసును చేదించడంలో సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సిస్ అభినందించారు. ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. రాత్రుల్లో ముమ్మరంగా రెండు విభాగాలుగా బ్లూ కోల్ట్ సిబ్బంది గస్తీని చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులు విధుల్లో క్రమశిక్షణగా బాధ్యతయుతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.ఏఎస్పీ వెంట ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సెస్ తోపాటు పోలీసులు ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం గంధం రాజు

కూకట్‌పల్లి నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)



నగరంలోని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కంటెస్టెండ్ కార్పొరేటర్ గంధం రాజు అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్ ప్రభృతులతో కలిసి గంధం రాజు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను కలసి ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం గంధం రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపునకు దోహదపడతాయన్నారు. జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువకుడైన నవీన్ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన నియోజకవర్గం ఓటర్లను కోరారు. పేదల పార్టీ అయిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో గిరిజనేతరులు ప్రభుత్వ భూములలో ఇందిరమ్మ ఇల్లుల అక్రమ నిర్మాణాలు







-ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం

-ఆదివాసి సంక్షేమ పరిషత్ తుడుం దెబ్బ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ఏజెన్సీలో గిరిజనేతరులు ప్రభుత్వ రెవెన్యూ భూముల లో, అదేవిధంగా ఫారెస్ట్ భూములలో ఇందిరమ్మ ఇల్లుల అక్రమ కట్టడాలను పట్టించుకోని అధికారులు. శనివారం కొత్తగూడ గ్రామ పంచాయతీ ఆవరణం లో, ఆదివాసి సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశంలో ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షుడు ఈసం రామస్వామి మాట్లాడుతూ.. కొత్తగూడ, గంగారం మండలాలలోని ఉన్నటువంటి గ్రామాలలో 1/70 చట్టానికి విరుద్ధంగా, భారత రాజ్యాంగం ప్రకారం ఐదవ షెడ్యూల్ ఏజెన్సీలోకి వలస వచ్చినటువంటి నాన్ ట్రైబల్స్ రెవెన్యూ అదేవిధంగా ఫారెస్ట్ భూములలో ఎలా ఇందిరమ్మ ఇల్లులు నిర్మిస్తారని ప్రభుత్వ అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. కొత్తగూడ, గంగారం మండలాలలో స్థానికంగా నివసిస్తున్నటువంటి పేద ఆదివాసీలకు, అర్హులైన పేద ఆదివాసీలకు ఐటీడీఏ నుండి వచ్చినటువంటి ఇల్లులు ఆదివాసీలకు మాత్రమే ఇవ్వాలి. కానీ ప్రభుత్వం నుండి వచ్చిన ఇందిరమ్మ ఇల్లులు కూడా ప్రభుత్వ పాలకులు 1/70 చట్టానికి విరుద్ధంగా ఏజెన్సీలో నాన్ ట్రైబల్స్ కు ఈ విధంగా కేటాయిస్తున్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో పీసా చట్టం 1996 ద్వారా షెడ్యూల్ ప్రాంతాలకు ప్రత్యేక నిబంధనలు ఉన్నప్పటికీ కూడా అటు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నూతాధికారులు కవోచ్చు, ఇటు మండల రెవెన్యూ తహసీల్దారు కార్యాలయం అధికారులు కవోచ్చు, భారత రాజ్యాంగంలో రాయబడినటు వంటి చట్టాలను పక్కతోవ పట్టిస్తూ.. ప్రభుత్వ పాలకులకు తొత్తులుగా పనిచేస్తున్నారు. ఏజెన్సీ 1/70 చట్టాలని ఉల్లంఘిస్తూ ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ఆర్టికల్ 24 4(1) స్వయం పాలనను తెలియజేస్తుందని,1/59 దాని సవరణ1/70 చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్ వలసలు ఆదివాసీలకు నిషేధమని, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉమ్మడి కొత్తగూడ మండలం అధ్యక్షులు ఈసం రామస్వామి అన్నారు. 1/70 ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ అధికారులు పాలకుల అడుగులకు మడుగులొత్తుతూ.. పని చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చేటటువంటి నిధులుగానీ, సంక్షేమ పథకాలుగానీ దక్కకుండపోయి, ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. ఏజెన్సీలో 1/70 చట్టానికి విరుద్ధంగా వలసవాదులైనటువంటి ఏజెన్సీ లో, నాన్ ట్రైబల్స్ గ్రామాలలో కడుతున్నటువంటి ఇందిరమ్మ ఇల్ల కట్టడాలను తక్షణమే తొలగించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సిద్ధబోయిన భాస్కర్, గౌరవ అధ్యక్షుడు పెండకట్ల సమ్మయ్య, ఉపాధ్యక్షుడు ఈక నాగేశ్వరరావు, కార్యదర్శి పెండకట్ల లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి బంగారి సారంగపాణి, మండల కమిటీ కోశాధికారి భూపతి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికి నూతన ఆరంభం

-జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 1





ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం మరియు చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శనివారం రోజున పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు.ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు. తరువాత, ఎమ్మెల్యే మరియు కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.

## వానరాల దాడిలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన కమిషనర్

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 01 (తెలంగాణ పత్రిక)





సుల్తానాబాద్ కేంద్రంలోని జవహర్ నగర్ లో వానరాల దాడిలో గాయపడిన బాధితుడిని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరామర్శించారు. శుక్రవారం కోతులు ఒకేసారి మూకుమ్మడిగా స్థానికంగా పాల వ్యాపారం నిర్వహిస్తున్న ఎల్లె మల్లేశంపై దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాయి వానరాలు ఒకే సారి మీదకు రావడంతో వాటిని తరిమేందుకు ప్రయత్నించగా మూకుమ్మడిగా దాడి చేయడంతో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి.శనివారం కమిషనర్ బాధితుడిని పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే కోతులను తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.మున్సిపల్ లో శాశ్వతంగా కోతులను తరలించేందుకు ప్రత్యేకంగా వాటిని అదుపులోకి తీసుకునే బృందాలను ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే వానరాల బెడద లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

## రైతులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే

-రాష్ట్రంలో పీఎం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలి.

-బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 01.



మీడియాతో మాట్లాడుతూ. మొంథా తుఫాన్ కారణంగా కురిసినటువంటి భారీ వర్షాలకు వరి పత్తి నీటిలో మునిగి నష్టం వాటిల్లడం జరిగిందనీ నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్న రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక చేతులెత్తేస్తున్న తెలంగాణ రాష్ట్ర సర్కారు. ఇటీవల మొంథా తుపాన్ కారనంగా వలిగొండ మండలంలోని పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి చేతికి రాకుండా అయ్యాయి. రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ. దాంతో అప్పులపాలై మనోవేదనకి గురికాకుండా ఉండటం కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రవేశపెడితే రైతులకు లాభసాటీగా ఉంటుందని. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలనిడిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం సహాయం చేయాలని ప్రభుత్వాన్ని మీడియా ద్వారా కోరినారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 1 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ కాలనీలో బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు తులసి రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు అమీన్పూర్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు మల్లేష్, కొల్లూరు చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు తల్లారి రాములు, నల్ల రవీందర్ రెడ్డి, కొల్లూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా నదిలో గల్లంతైన చేపల వలలు పుట్టీలు

**-ప్రభుత్వం వలలు పుట్టీలు కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలని తహసిల్దార్ కి వినతి**

**అడవిదేవులపల్లి /నవంబర్ 01/ తెలంగాణ పత్రిక**

మొంథా తుఫాను ప్రభావంతో కృష్ణా నదిలో పుట్టీలు చేపల వలలు గల్లంత కావడం వలన ఆర్థికంగా నష్టపోయామని ప్రభుత్వం ద్వారా మత్స్యకారులను ఆదుకోవాలని శనివారం నాడు మత్స్యకార సంఘం తరఫున తహసిల్దార్ రాగ్య నాయక్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు దేవుడు మాట్లాడుతూ అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సత్రశాల కృష్ణా నదిలో మొంథా తుఫాను తీవ్రంగా కొనసాగడంతో



కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో కృష్ణమ్మ అలలు భారీగా ఎగిసపడడంతో కృష్ణ నదిలో చేపల వేటకు వెళ్లేందుకు వీలు కాకపోవడంతో నది ప్రాంతం వద్దకు వెళ్లి చూడగా నదిలో చేపల కోసం వేసిన వలలు అలాగే నది ఒడ్డున పెట్టిన వలలు పుట్టీలు మర బోట్లు గల్లంతయినట్లు తెలిపారు అడవిదేవులపల్లి కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో చేపల వేట చేస్తూ సుమారు 25 మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నామన్నారు. ఈ ఏడాదిలో ఆగస్టు నెలలో సత్రశాల డ్యాంకు భారీగా వరద నీరు రావడంతో ఆ వరద తాకిడికి మత్స్యకారుల వలలు పుట్టిలు కృష్ణా నదిలో గల్లంతయ్యాయి, మొంథా తుఫాను కారణంగా మరోసారి భారీగా వరదలు రావడంతో వలలు,పుట్టిలు వరద తాకిడికి గల్లంతయాయన్నారు. ఈ ఏడాదిలో రెండుసార్లు వలలు పుట్టిలు గల్లంతుకావడంతో మరింతఆందోళనకుగురయ్యామన్నారు.మత్స్యశాఖ అధికారులు స్పందించి,నష్టపోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోండి..

**-ఎకరాకు 30 వేల నష్టపరిహారం ఇవ్వాలని తహసిల్దార్ కు వినతి పత్రం..**

**-తడిసిన వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి తరలించండి...**

**-బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్....**

**వీణవంక ప్రతినిధి, నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక).**





వీణవంక మండల పరిధిలో ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలని చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో బిజెపి మండలం అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ..రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్లుగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వ్యవహారం ఉందని , మొంథా తుపాను వల్ల పంట నష్టం జరిగి రైతులు కన్నీరు పెడుతుంటే కాంగ్రెస్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని బిజెపి మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఘాటు గా వ్యాఖ్యానించారు. తుఫాన్, అకాల వర్షాల వల్ల వీణవంక మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని శనివారం రోజున బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన ఆందోళన చేపట్టి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. పంట చేతి కచ్చే సమయానికి వేల మంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని , కొన్ని ప్రాంతాల్లో పంట నీట మునిగిపోతే, మరికొన్ని ప్రాంతాల్లో పంటలు కొట్టుకుపోయాయని తెలిపారు.పంట నష్టపోయిన రైతుల బాధ వర్ణనాతీతమని , వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా వరి పంట ఎకరానికి పెట్టుబడి రూ.30వేలు ఖర్చు అవుతుందని , అందుకే రైతులకు ఎకారానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే ఇంత వరకు అధికారులతో మాట్లాడిన దాఖలులేవు రైతుల గోస పట్టింపు లేదు ఎమ్మెల్యేకు బై ఎలక్షన్ మీద ఉన్న ప్రేమ సొంత నియోజకవర్గంలో రైతుల పైన లేదని మరోసారి రుజువైనది గత ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు కూడా సుమారు పంట నష్టం వాటిల్లిందని, అంతకు ముందు ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు సుమారు వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని , అపుడు వరద ప్రాంతాల్లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి ఎకరాకు రూ.పదివేల పరిహారం ప్రకటించారు. కానీ, ఆ బాధిత రైతులకు ముఖ్యమంత్రి ప్రకటించిన ఆర్థిక సహాయం ఇప్పటి వరకు అందించిన దాఖలాలే లేవన్నారు. ఈ ఏడాదే కాదు, గత ఏడాది కూడా ప్రకృతి వైపరీత్యాలకు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వ పరిహారం సరిగా అందించలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 23 నెలల్లో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన పంటనష్టమెంత, రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయం ఎంతనే అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క రైతుకి పరిహారం అందించాలని కోరారు. అకాల వర్షానికి తడిసిపోయిన పంట ఏ పరిస్థితుల్లో ఉన్నా కూడా కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తాలు , తేమ, తరుగు పేరిట రైతాంగాన్ని వేధించకుండా, పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేసి, బోనస్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీజేపీ మాజీ మండలం అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, జిల్లా ఐటీ కన్వీనర్ గొడుగు వినోద్, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, ఉడుత కుమార్,విజేందర్ రెడ్డి, ఎల్లగౌడ్,కొలిపాక వెంకటేష్, స్వామి, దేవాల్ రెడ్డి, వీరాస్వామి, రాజయ్య, చేతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, సాంసంన్,మధునయ్య ,కోరుకంటి రాజు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ దాష్టీకం...







**- ఇద్దరు విద్యార్థినుల మధ్య గొడవ**

**- ఒక విద్యార్థిని తలకు గాయం కాగా మరో విద్యార్థినిని చితకబాదిన ప్రిన్సిపాల్**

**- పోలీస్ స్టేషన్ మరియు ఎంఈఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన బాధిత తల్లిదండ్రులు**

**లోకేశ్వరం నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):**

తరగతి గదిలో ఇరువురు విద్యార్థుల మధ్య గొడవ జరిగి ఒక విద్యార్థిని తలకు గాయం కావటంతో ఆగ్రహానికి గురైన సదరు పాఠశాల ప్రిన్సిపాల్ మరో విద్యార్థినిని చితకబాదిన ఘటన శనివారం లోకేశ్వరం మండల కేంద్రంలో వెలుగు చూసింది. బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు, స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని హద్గామ్ గ్రామానికి చెందిన సాయన్న కూతురు శృతిక మండల కేంద్రంలో గల ఒక ప్రయివేటు పాఠశాలలో రెండవ తరగతి చదువుతుంది. ఈ క్రమంలో శుక్రవారం తన తరగతి గదిలో సహచర విద్యార్థిని సాత్వికతో గొడవ జరగటంతో శృతిక డస్టర్ తో సాత్విక తలపై బాధటంతో తీవ్ర గాయమై రక్తస్రావం కాగా విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ దివ్య శృతిక తండ్రి సాయన్నకు చరవాణిలో విషయం తెలపగా తన కూతురుని మందలించాలని చెప్పడం జరిగిందని దీంతో ప్రిన్సిపల్ దివ్య విద్యార్థినిని స్టాఫ్ రూమ్ లోకి పిలిపించుకొని స్కేలుతో వీపుపై తీవ్రంగా కొట్టడంతో విద్యార్థిని వీపంతా ఎర్రగా కమిలిపోయి వాతలు వచ్చి రాత్రంతా జ్వరంతో బాధపడుతూ రోధించిందని బాలిక తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం గ్రామానికి వచ్చిన పాఠశాల బస్సును బాధిత కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు అడ్డుకోవడంతో విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న ప్రిన్సిపాల్ తమ కూతురు పరిస్థితిపై విచారం వ్యక్తం చేయకాపోగా తప్పు చేసిన విద్యార్థినిని దండించకూడదని రాజ్యాంగంలో ఏమైనా రాసుందా అంటూ దురుసుగా ప్రవర్తించడంతో ఇక చేసేదేమీ లేక బాలిక తల్లిదండ్రులు న్యాయం కోసం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించాల్సిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలే ఇలా వ్యవహరించడం సమంజసం కాదని బాధిత తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కూతురిని ఇలా విచక్షణారహితంగా చితకబాది తమ మనోవేదనకు కారణమైన సదరు ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థిని తల్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

**మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేత**

విచక్షణ కోల్పోయి తమ కూతురిని విచక్షణారహితంగా బాదిన ప్రిన్సిపాల్ దివ్య పై, అదేవిధంగా పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ బాధిత కుటుంబ సభ్యులు మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రకాంత్ మాట్లాడుతూ తప్పు చేసిన విద్యార్థినిని ఈ విధంగా హింసించడం సమంజసం కాదని అన్నారు. ఇట్టి విషయమై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యల నిమిత్తం డీఈఓ కు నివేదిక పంపుతానని తెలియజేశారు.

**కొందరు కావాలనే పాఠశాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు - ప్రిన్సిపాల్ దివ్య**

ఈ ఉదంతం పై సదరు ప్రయివేటు పాఠశాల ప్రిన్సిపాల్ దివ్యరావును వివరణ కోరగా.. పాఠశాలలోని ప్రతి విద్యార్థి భద్రత మాకు ముఖ్యమేనని తలకు గాయమైన విద్యార్థిని తల్లిదండ్రులకు కూడా తాను సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందని అన్నారు. తప్పును ఒక వైపు నుంచే చూడడం సరికాదన్నారు. విద్యార్థిని శృతిక తండ్రి సాయన్నకు విషయం తెలిపిన తర్వాతనే క్రమశిక్షణ చర్యలో భాగంగా మాత్రమే విద్యార్థినిని దండించడం జరిగిందని ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య మాత్రం కాదని అన్నారు. కొందరు కావాలనే ఉద్దేశపూర్వకంగానే పాఠశాలపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆమె సందేహం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి

**-ముధోల్ ఎంపీడీవో లవ కుమార్**




**ముధోల్:01నవంబర్(తెలంగాణ పత్రిక)**

ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ పథకంలో మంజూరైన గృహాలను ఇప్పటికే మార్కౌట్ చేశరన్నారు. అదేవిధంగా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాల పనులు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని లబ్ధిదారులకు తెలియజేశారు. ఎంపీడీవో వెంట గ్రామపంచాయతీ ఈవో ఆన్వర్ఆలీ ఉన్నారు.

## "మొక్కజొన్న కొనుగులు కేంద్రం ప్రారంభం"



**సదాశివనగర్, నవంబర్1(తెలంగాణ పత్రిక):**

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని సదాశివనగర్ మండలం ఉత్తునూర్ ప్రాధమిక సహకార సంఘం చైర్మన్ ప్రభాకర్ రావు అన్నారు.శనివారం గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ సంగ్యానాయక్ తో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్కలు తీసుకెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడకుండా సహకార సంఘంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.మధ్య దళారుల ప్రమేయం లేకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం క్వింటాలకు రూ.2400 కేటాయించినట్లు,రైతులందరూ సద్విని చేసుకోవాలని వారు కోరారు.రైతులు మొక్కజొన్న పంటను అరబెట్టి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పీర్ సింగ్,మాజీ ఎంపీటీసి రాంచందర్ రావు,సీఈఓ నైమోద్దీన్,గ్రామస్తులు,రైతులు,పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో




**ముధోల్:01నవంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ లోని ఏడో అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీడీవో లవ కుమార్ శనివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల హాజరు పట్టిక ను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ వివరాలను అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. పిల్లల బరువు,ఎత్తు పోషకారాన్ని అందించాలన్నారు. గర్భిణీలకు, బాలింతలకు విధిగా భోజనం,గుడ్లను అందజేయాలని సూచించారు. ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను వచ్చే విధంగా చూడాలని తెలియజేశారు. ఎంపీడీవో వెంట గ్రామపంచాయతీ ఆన్వర్ ఉన్నారు.

## బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారుగా నియమితులు

**తెలంగాణ దినపత్రిక : నవంబర్ 1.**



బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి గారి నీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియ మించినందుకు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ శనివారం రోజున మర్యాదపూర్వకంగా పుష్ప గుత్తితో కలిసి ధన్యవాదములు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సుదర్శన్ రెడ్డి కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## మూడుముళ్ల బంధంతో అడుగులు వేసిన నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాయిని దంపతులు..



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 1 :



మానవ జీవితంలో అత్యంత శుభమైన ఘట్టం అయిన వివాహ బంధంలో ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు ఆత్మీయుల వివాహ వేడుకల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వారి ధర్మపత్ని నాయిని నీలిమా రెడ్డి మూడుముళ్ల బంధంతో కొత్త జీవితాన్ని ప్రారంభించిన నవ దంపతులకు ఎమ్మెల్యే దంపతులు నిండు మనసుతో ఆశీర్వదిస్తూ, సుఖసంతోషాలతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తు దీవించారు. ఈ వేడుకల్లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, సన్నిహితులు పాల్గొన్నారు.

## పత్తి, మొక్కజొన్న పంటలపై రైతులకు సూచనలు



-అగ్రికల్చర్ అధికారి ఏ నరసింహారావు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 01:



శనివారం నాడు కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి అవుకు నరసింహ రావు ఏనుకూరు మండలం హిమాంనగర్ గ్రామంలో పర్యటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న వేసుకోవాలను కున్న రైతులు కచ్చితంగా కంపెనీ వారి దగ్గర నుండి అగ్రిమెంట్ బాండ్ తీసుకొని వేయాలని సూచించారు విత్తనం తీసుకున్న రసీదు పంట కాలం పూర్తయ్యేంత వరకు దాచి పెట్టాలని తెలియజేశారు నవంబర్ 31 కల్లా మొక్కజొన్న పంట విత్తడం పూర్తి కావాలని తెలియజేశారు మరియు పత్తిలో పూత ,గూడు రాలకుండా బోరాక్స్ 1 లీడర్ నీటికి 15 గ్రాములు కలిపి వారంలో రెండు సార్లు పిచికారి చేయాలని,2 శాతం యూరియా ద్రావణం లేదా నీటిలో కరిగే ఎరువులైన 19. 19.19 మరియు 17.17.17 లేదా పొటాషియం నైట్రేట్ పిచికారి చేయాలి అని తెలిపారు. కాయ దశలో కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 30జి ఆర్, ప్లాంటమైసిన్ 2 జి ఆర్ చొప్పున 10 లీటర్ల నీటి కలిపి పిచికారి చేయాలి, బూస్టర్ డోసగా 25 కేజీలు యూరియా10 కేజీల పొటాష్ మొదల్లో కలపాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లహరి, రైతులు పాల్గొన్నారు.

## దుప్పల గట్టు బంగారు మైసమ్మ తల్లికి ప్రాణ ప్రతిష్ట

మఠంపల్లి, నవంబర్ 1(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్యతండ గ్రామ దుప్పలగట్టు మీద కొలువైన బంగారు మైసమతల్లి గార్ల నూతన విగ్రహ ప్రాణ ప్రతిష్టలో మంచ్యతండ ప్రజలు భారీ ఎత్తున గట్టుమీద చేరుకొని భక్తి పూజలతో అమ్మవారిని ప్రతిష్ఠించడం శనివారం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచ్యతండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాళోతు నాగ నాయక్ అమ్మవారికి హారతి పట్టి గ్రామ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలి పాడి పంటపొలాలు మంచిగా ఉండాలని నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని నాగ నాయక్ అమ్మవారికి ప్రార్థించడం జరిగింది. నవంబర్ 15,16,17 తేదీలలో జరిగే బంగారు మైసమ్మ తల్లి జాతరకు మంచ్యతండ హుజుర్ నగర్ నియోజకవర్గ ప్రజలు భారీగా వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోతు నాగా నాయక్ కోరారు. అదే విధంగా ఈజాతరకు తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరువుతున్నారని ఆయన తెలిపారు.

# ఈఎస్ఐ ఆసుపత్రిలో డాక్టర్ వెంటనే నియమించాలి..

-డాక్టర్ అందుబాటులో లేదు- ఆసుపత్రికి వచ్చే కార్మికులకు ఇబ్బందులు

-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్

సదాశివపేట, నవంబర్ 01,(తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిలో డాక్టర్ను వెంటనే నియమించాలని గత 20 రోజుల నుండి డాక్టర్ రాకపోవడంతో ఆసుపత్రికి వెళ్లే కార్మిక కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే డాక్టర్ను నియమించాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. సంగారెడ్డి కొండాపూర్ సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న కంపెనీ కార్మికుల యొక్క కుటుంబాలకు జ్వరాలు వస్తే సదాశివపేట పట్టణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రికి వచ్చి చూయించుకునే పరిస్థితి ఉండేది.



ఈఎస్ఐ కార్డు ఉన్న ప్రతి కార్మికునికి ఎవరికైనా వ్యాధులు వస్తే సదాశివపేట పట్టణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రికి వచ్చేవారు అని అన్నారు కానీ గత 20 రోజుల నుండి ఈ ఆసుపత్రికి డాక్టరు అసలు రావడం లేదు. డాక్టర్ రాకపోవడంతో కార్మిక కుటుంబాలు ఎవరి దగ్గరికి పోయి చూయించుకోవాలని అర్థం కాని పరిస్థితి ఉంది అన్నారు. అసలు డాక్టర్ ఎందుకు రావడం లేదు ఎవరు సమాధానం చెప్పడం లేదు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి కార్మిక కుటుంబాల యొక్క యోగక్షేమాల దృష్టిలో పెట్టుకొని సదాశివపేట పట్టణంలో ఉన్న ఈఎస్ఐ ఆసుపత్రిలో డాక్టర్ను వెంటనే నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## పెదవీడు గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మౌలిక వసతుల కల్పన కు శంకుస్థాపన

మఠంపల్లి, నవంబర్ 1(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామానికి 50 లక్షల రూపాయల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా గ్రామంలోని దళితవాడలలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శనివారం శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కరీం మాట్లాడుతూ మంత్రి సహకారంతో భవిష్యత్తులో మరెన్నో నిధులను గ్రామానికి తీసుకువచ్చి గ్రామంలోని ప్రతి



ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పెదవీడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చిలక సీతమ్మ గురవయ్య,రామచంద్రపురం మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బూర సోములు గౌడ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ గాయం ఆదిరెడ్డి,హుజూర్ నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తెల్లబాటి శ్రీనివాస్,మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు చిలక లోకేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ రహీం,మల్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి,బుర్రి సుబ్బయ్య నాయుడు, అమరవరపు వెంకటేశ్వర్లు, యువనాయకులు చిలక రాంబాబు,సయ్యద్ నబీ,సలాం,సయ్యద్ పీరు సీతారాములు,కాశయ్య,నాగరాజు,ఘని,అహ్మద్,సైదా హుస్సేన్,వీరబాబు, యాసిన్,గుణగంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం

-పడమటి తండా (డి)లో సిఐటియూ నూతన గద్దె ఏర్పాటు, ప్రారంభం

-సీఐటీయూ జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్

దేవరుప్పుల నవంబర్ 1 (తెలంగాణ పత్రిక):

కార్మికుల హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తున్నదని సిఐటియూ జనగామ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ ఆరోపించారు. శనివారం దేవరుప్పుల మండలం ధర్మపురం పడమటి తండా (డి) గ్రామంలో 40 మంది కార్మికులు సిఐటియూ లో చేరారు. పడమటి తండా (డి) గ్రామంలో సీఐటీయూ గద్దెను నూతనంగా నిర్మించగా ముఖ్యఅతిథిగా విజేందర్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు హమలీ సంఘం అధ్యక్షులు బానోతు వీరన్న అధ్యక్షత వహించగా విజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరించిందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం వలన కార్మికులు స్వాతంత్రం రాక



పూర్వం నుండి అనేక పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్నటు వంటి ట్రేడ్ యూనియన్ చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, ఉద్యోగుల రాజ్య బీమా చట్టం (ఈఎస్ఐ ), ఎంప్లాయిస్ ప్రోవిడెంట్ ఫండ్ (పిఎఫ్ ), గ్రాడ్యూటీ చెల్లింపుల చట్టం, బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ సెస్ చట్టం, వర్కింగ్ జర్నలిస్ట్ వేతన రేట్ల నిర్ధారణ చట్టం, మోటర్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల చట్టాలతో పాటు 29 రకాల కార్మికుల హక్కుల రక్షణ కోసం చేసినటువంటి చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమన్నారు. పని గంటలను 8గంటల నుండి 12 గంటలకు పెంచడం కార్మికులను శ్రమ దోపిడీ చేయడమేనన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ ప్రజలు, కార్మికులు, రైతులు, సబ్బండ వర్గాల హక్కులను హరించి వేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడుదారుల కొమ్ము కాస్తుందన్నారు. పెట్టుబడుదారుల మెప్పు కోసమే బిజెపి ప్రభుత్వం ఈ చట్టాలను తయారు చేసిందని అన్నారు. 2016 నుండి అమల్లోకి వచ్చిన 7వ పే కమిషన్ పే స్కేలు ప్రకారం కార్మికులకు 26 వేల జీతం ఇవ్వాలన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తూ అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ నెలకు 9000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయపరమైనటువంటి డిమాండ్లను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి అడుగులకు మడుగులొత్తే విధంగా వ్యవహరిస్తుందన్నారు. పని గంటలను 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ చేసినటువంటి జీవో నెంబర్ 282ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు కార్మికులంతా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 7న జిల్లా కేంద్రంలో జరిగే సీఐటీయూ 4వ మహా సభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, మండల నాయకులు ఇంటి వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, కిషన్, రాజు, రవి, శ్రీను, సోమన్న, రవికుమార్, గోపి సింగ్, సంతోష్, నవీన్, మాలెందర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ఏలాంటి అంక్షలు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి- ర్యాకం శ్రీనివాస్

-కనీసం పాడి మ్యాచర్ 17 శాతం నుండి 25 శాతనికి పెంచాలి

-వర్షం దెబ్బతో కృంగిపోతున్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

-ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బిజెపి మండల నాయకులు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( నవంబర్ 1)

మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలనీ బీజేపీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని ఈ అకాల




వర్షాల వలన రైతులు కోసిన పంట ధాన్యం మరియు పత్తి పూర్తిగా దెబ్బతిందని,తడిసిన ధాన్యం తాలుతేమా లేకుండా కొనుగోలు చేయాలని వరి పత్తి మొక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని తడిసిన నల్ల వరీ ధాన్యాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని, పాడి మ్యాచర్ 17నుండి 25వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మాజీ జెడ్పీటీసీ వలిగే సాంబారావు, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు భోగి బిక్షపతి, జెట్టి సారంగపాణి, చెరుపల్లి రతన్ నాసాని రాజు సముద్రాల మొగిలి ఆకినపల్లి రవీందర్ పెండ్యాల తిరుపతిరెడ్డి చేరాల రాంబాబు వెలగం రాజు గోల్కొండ శ్రీకాంత్ ఇనుదాల రవి బేతీ మల్లయ్య లకిడి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమడుగులో కాలుష్య పరిశ్రమలపై ప్రజా పోరు - హెటిరో యూనిట్ -1తో సహా పరిశ్రమలను తక్షణం మూసివేయాలని డిమాండ్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 1 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ దోమడుగు గ్రామ ప్రజలు కాలుష్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజా పోరు నిర్వహించారు. గ్రామ పరిసరాల్లో కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలు నినాదాలతో గళమెత్తారు. హెటిరో డ్రగ్స్ యూనిట్-1తో పాటు ఇతర పరిశ్రమలు వెలువరిస్తున్న వ్యర్థాల కారణంగా మనుషుల ప్రాణాలు, పశువులు, భూగర్భ జలాలు, భూములు తీవ్రంగా నాశనమవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమల కారణంగా దోమడుగు పరిసర ప్రాంతాలు తీవ్రమైన



కాలుష్యానికి గురయ్యాయని, చెరువులు, కుంటలు పూర్తిగా కలుషితమయ్యాయని వారు పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మరియు కాలుష్య



నియంత్రణ మండలి అధికారులు స్పందించి కాలుష్య పరిశ్రమలను మూసివేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై అవగాహన పెంచుకోవాలి

**-మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్**

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక)**

మందమర్రి: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రహదారి భద్రతపై ప్రతి పౌరుడు అవగాహన పెంచుకోవాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో సింగరేణి, రవాణా, మున్సిపల్, రెవెన్యూ, జాతీయ రహదారి అధికారుల సమన్వయంతో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రోడ్డు భద్రత నియమాలను పాటల ద్వారా తెలియజేస్తూ, ప్రజల్లో చైతన్యం నింపేలా పోలీస్ కళాబృందం కళాజాతను నిర్వహించారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాలలో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదాల తీవ్రతను, అప్పటి ఫోటోలు, వీడియోలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను ప్రజలకు చూపించి, ప్రమాదాల పట్ల భయాన్ని, జాగ్రత్తను పెంచారు. ఆ తర్వాత రోడ్డు ప్రమాదాల తీవ్రతను ప్రజలు గుర్తించాలని కోరుతూ డిసిపి భాస్కర్ మాట్లాడుతూ, "గత రెండేళ్లలో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో 17 మంది రోడ్డు ప్రమాదాల ద్వారా చనిపోగా, కేవలం యాపల్ , అంగడి బజార్ ఏరియాలోని జాతీయ రహదారిపైనే ఈ రెండేళ్లలో ఏడుగురు మరణించారు. ఈ డేటా ఈ ప్రదేశంలో రోడ్డు ప్రమాదాల తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతోనే ఈ రోజు ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాము." అని వివరించారు.డీసీపీ భాస్కర్ ఐపీఎస్దిశానిర్దేశం: ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కింది నిబంధనలను తప్పక పాటించాలని డిసిపి ప్రజలకు చెప్పారు. ద్విచక్ర వాహనదారులు విధిగా ఐ.ఎస్.ఐ మార్కు గల హెల్మెట్‌ను ధరించాలి. ఇది తలకు రక్షణ కల్పించి, ప్రాణాలను కాపాడుతుంది.కారులో ప్రయాణించేవారు ముందు సీట్లలోనే కాక, వెనుక సీట్లలో కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలి.మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్)



అత్యంత ప్రమాదకరం. అటువంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలను అతివేగంగా నడపకుండా, రోడ్డుపై సూచించిన నియమిత వేగంతో మాత్రమే ప్రయాణించాలి. రోడ్డు మలుపుల వద్ద, పాఠశాలల వద్ద వేగాన్ని తగ్గించాలి. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం. తల్లిదండ్రులు బాధ్యతగా మైనర్లకు వాహనాలను దూరంగా ఉంచాలి.డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్‌లో మాట్లాడటం లేదా సందేశాలు చూడటం తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుంది. దీనిని పూర్తిగా నివారించాలి. ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేసేటప్పుడు, పక్క రోడ్ల నుండి వచ్చే వాహనాలను గమనిస్తూ, అత్యంత జాగ్రత్తతో, నిబంధనల మేరకు మాత్రమే చేయాలి.రహదారి చిహ్నాలను ఖచ్చితంగా పాటించాలి. నిరంతర తనిఖీలు: రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలలో, ముఖ్యంగా జాతీయ రహదారులపై పోలీస్ శాఖ తరపున నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించేవారిపై కఠినంగా వ్యవహరిస్తున్నాము. ఫుట్ ఓవర్ బ్రిడ్జికి హామీ: స్థానిక ప్రజల కోరిక మేరకు, యాపల్ అంగడి బజార్ ఏరియాలో త్వరలోనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ( ఎఫ్ ఓబి ) నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి, పోలీస్ శాఖ తరపున కృషి చేస్తామని డిసిపి, ప్రజలకు హామీ ఇచ్చారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ప్రసంగం: 'పోలీసులకు ప్రజల సహకారం అవసరం' రోడ్డు భద్రత విషయంలో పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ స్పష్టం చేశారు. "రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత కాదు, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత" అని ఆయన పేర్కొన్నారు.. వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులకు నిరంతరం అవగాహన సదస్సులు, కళాజాతలు నిర్వహిస్తూ చైతన్యం కల్పిస్తున్నాము.డ్రైవింగ్ లైసెన్స్, వాహన




పత్రాలు ( ఆర్ సి , ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్) వంటివి ప్రయాణ సమయంలో తప్పకుండా వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఇతర అధికారులతో సమన్వయం: రహదారుల మరమ్మతులు, సైన్ బోర్డుల ఏర్పాటు, బ్లాక్ స్పాట్‌లను సరిదిద్దడం వంటి వాటి కోసం జాతీయ రహదారి, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి పోలీస్ శాఖ సమన్వయంతో కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఏసిపి తెలిపారు.సింగరేణి సంస్థ మద్దతు:సింగరేణి మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ప్రమాదాల నివారణ కోసం పోలీసు వారికి ఎల్లవేళలా సహాయం చేస్తుందని, రోడ్డు భద్రత కోసం తమవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు:యాపల్ మరియు అంగడి బజార్ ఏరియాకు చెందిన స్థానిక ప్రజలలో కొందరిని ఎంపిక చేసి, వారిచే రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

**ఆర్థిక సహాయం:** మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు యాపల్ ఏరియాకు చెందిన రెండు రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు మంచిర్యాల డిసిపి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంజిత్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, జాతీయ రహదారి అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటువంటి ఉపయోగకరమైన అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు స్థానిక ప్రజలు పోలీస్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రోడ్డు భద్రత కోసం తాము కూడా నిబద్ధతతో ఉంటామని స్థానిక ప్రజలు హామీ ఇచ్చారు.

## బోధన్ పట్టణంలో సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) అమరవీరుల సంస్మరణ సభ. సమావేశాలు

**-నవంబర్ 1 నుంచి 7 వరకు అమరవీరుల సంస్మరణ సభలు జరపాలని పార్టీ పిలుపు**

**తెలంగాణ దినపత్రిక : నవంబర్ 1.**

బోధన్ పట్టణంలోని. శనివారం రోజున తాలూకా రైస్ మిల్ అసోసియేషన్ భవన్ లో సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సంస్మరణ సభకు పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్అధ్యక్షత వహించారు. ఈ సభలో డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ. ప్రజలకు భూమి, హక్కులు సాధించి పెట్టారు. ప్రజలలో సామాజిక, విప్లవ చైతన్యం రగిలించారు. కమ్యూనిస్టు విప్లవకారులు తమ ప్రాణం, జీవితం కంటే ఎందరో సోషలిస్టు ఆశయాన్ని మహోన్నతమైనదిగా భావించారు సమర శీలతను సమాజానికి అందించారు. అతివాద పంథా కు వ్యతిరేకంగా సరియైన పంథా కోసం నాయకత్వం వహించి సైదాంతిక, రాజకీయ పోరాటం చేశారు. కామ్రేడ్ రవన్న డీవీకే తదితరుల నాయకత్వంలో పోరాటం జరిగిందని, చివరకు కామ్రేడ్ డి.వి. కే నాయకత్వంలో 2022 ఫిబ్రవరి 22న సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా ను ఏర్పాటు చేశారు. మన దేశంలో ప్రజా తంత్ర, సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారని అట్టి అమరవీరుల స్వప్నాల సాఫల్యం కోసం మనం సమర సంకేతాలవ్వాలని సి. పి. ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాసంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ పిలుపునిచ్చారు. భారత దేశంలో వర్గ పీడన, దోపిడీ, కుల వ్యవస్థ, మతాలు, మూఢ నమ్మకాలు, సాంఘిక,రాజకీయ అసమానతలు, ఆర్థిక అంతరాలు పోవాలని, మనిషిని మనిషి టీడించే సమాజం అంతరించి నిండైన, మెండైన ప్రజాస్వామిక సమాజం రావాలని సోషలిస్టు సమాజం స్థాపించాలనే ఆశయాన్ని ఆ ఆశయం



వారి యావత్ జీవితాన్నే అర్పించారని వారి పోరాటాలను, త్యాగాలను స్మరించుకుని వారికి ఘనమైన నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకై ముందుకు సాగుదాం అన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని జీవితం అత్యున్నతమైనదని, తమ ప్రాణం జీవితం కంటే ఎందరో కమ్యూనిస్టు విప్లవకారులు సోషలిస్టు ఆశయాన్ని మహోన్నత మైనదిగా భావించి, తమ కృషి, త్యాగం ఫలించి ఈ దేశంలో సోషలిస్టు సమాజ స్వప్నం ఫలించాలని, కలలు కని, విరోచిత తెలంగాణ సాయుధ పోరాటం నక్సల్బరీ, దాని కొనసాగింపుగా సాగిన శ్రీకాకుళ గోదావరిలోయ పోరాటాలలో ఎంతోమంది ఉన్నతమైన త్యాగాలు చేసి, ప్రజలకు భూమి హక్కులు సాధించి పెట్టారని, ప్రజలలో సామాజిక విప్లవ చైతన్యం రగిలించారని, సమర శీలతను సమాజానికి అందించారన్నారు. కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్, డి.వి.కృష్ణ,విక్రమ్, సత్యనారాయణ సింగ్, కాను సన్యాల్, శ్రీ రాయల చంద్రశేఖర్, రామనర్సయ్య, రామచంద్రయ్య పైలా వాసుదేవరావు,మాదాల నారాయణస్వామి, ధర్మన్న, దొరన్న, మాధవన్న,ఎల్లన్న, కాచనాపల్లి అమరవీరులు, ముష్మీ అమరవీరులు, మురళి, పగడాల వెంకన్న, బాటన్న,లింగన్న, వేములపల్లి కిరణ్,పిట్ల ఎల్లన్న, కుమారస్వామి, కట్ట నరసింహారెడ్డి, యానాల మల్లారెడ్డి,ఏనుగు అప్పయ్య ఇలా ఎందరెందరో ఈ విప్లవోద్యమంలో తమ జీవితాలను ధారపోశారన్నారు. సీపీఐ, సీపీఎం రివిజనిస్టు పంథాల నుంచి తెగ దెంపులు చేసుకొని కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో 1969లో సీపీఐ (ఎం.ఎల్) ఏర్పడిన నేపథ్యంలో కామ్రేడ్ దేవులపల్లి, నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి, కొల్లా వెంకయ్య అతివాద పంథా కు వ్యతిరేకంగా



సరైన పంథా కోసం నాయకత్వం వహించి సైదాంతిక,రాజకీయ పోరాటం చేశారని విప్లవోద్యమ నిర్మాణం కోసం తమ శక్తి,యుక్తులు అన్నింటిని దారపోశారన్నారు. విప్లవోద్యమంలో ఎన్నో త్యాగాలు, ఎన్నో బలిదానాలు చేసి, వేల వేల మంది రక్త తర్పణలతో ఎర్రజెండాను ఎరు పెక్కించారని, ఈ క్రమంలో అతివాద దృక్పథం నుంచి బయటపడటానికి కృషిచేసినా,మౌళికంగా సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా సరైన పంథాను రూపొందించడంలో వైరుధ్యాలు ఎదురయ్యాయని సమాజంలో ఉత్పత్తి శక్తులు, సంబంధాలలో వచ్చిన మార్పుల కనుగుణంగా సమాజంలో పెట్టుబడి విస్తృతంగా వ్యాపించిందని భూస్వామ్య సంబంధాలను రద్దుచేసి అది అవశేషంగా మారిన పరిస్థితిని అర్థం చేసుకొని దానికనుగుణంగా కార్యక్రమాన్ని, ఎత్తుగడలను రూపొందించుకోవాలని పార్టీలో అంతర్గతంగా కామ్రేడ్ రవన్న,డీవీకే తదితరుల నాయకత్వంలో పోరాటం జరిగిందని,

సెంటిమెంట్లు,పిడివాదంతో 40 ఏళ్ల కాల కారణం జరిగిందని, చివరకు కామ్రేడ్ డీవీకే నాయకత్వంలో 2022 ఫిబ్రవరి 22న సీపీఐ (ఎం.ఎల్) ప్రజా పంథా ను ఏర్పాటు చేసుకున్నా మన్నారు.సమకాలిన పరిస్థితులు, పరిణామాలు ప్రజా పంథా లైను ను మరింతగా బల పరుస్తున్నాయని దీనిని మరింత మెరుగు పరుచుకొని ఆచరణలో బలంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పడాల శంకర్ అధ్యక్షత వహించగా పార్టీ నాయకులు జి. సీతారాం, బీపాషా బేగం, శంకర్, డి. పోశెట్టి, కాజా, పీరయ్య, మహేందర్, రాములు, అంజాద్,రమేష్ మరియు వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటూ వినతిపత్రం



**ఇల్లంతకుంట, నవంబర్ 1 తెలంగాణ పత్రిక**

మొంథా తుఫాన్ కారణంగా కురిసిన అకాల వర్షాలతో ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్ తెలిపారు.వరి, మొక్కజొన్న తదితర పంటలు నీటమునిగి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే పంట నష్టాలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఫారూఖ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు.తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి, నష్టపోయిన రైతులకు అన్ని విధాల సహాయం అందించాలని భూమల్ల అనిల్‌కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ లో నవీన్ యాదవ్ తరపున రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆదేశానుసారం ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు విస్తృత ప్రచారం..**



**(తెలంగాణ పత్రిక నవంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని 127 బూత్ లలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆదేశానుసారం ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ..కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ..ప్రతి ఒక్కరూ నవీన్ యాదవ్ చేతి గుర్తు పైన ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో మల్లన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్ చిలకల రామకృష్ణ,స్థానిక నాయకులు కోలేటి జానకిరామ్,వెంకట్,సీత తిరుమలయపాలెం యూత్ కాంగ్రెస్ మండల నాయకులు గూగులోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ యువ సేవా సంఘ్ - గో రక్ష దళ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడి గా చేవుల నరేష్,

**కల్లూరు నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)**



భారతీయ యువ సేవా సంఘ్ జాతీయ గో రక్ష దళ్ నేషనల్ ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలు ప్రత్యేక చొరవతో జాతీయ అధ్యక్షులు రోషన్ గుప్తా ఆదేశాల మేరకు జారీ చేయబడింది. చేవుల నరేష్ ఖమ్మం జిల్లాలో గోమాత రక్షణ, అవగాహన కార్యక్రమాలు, మరియు సేవా కార్యక్రమాలను పూర్తి నిబద్ధతతో నిర్వహించాల్సి ఉంటుంది అని తెలియజేశారు. సంఘం యొక్క ప్రాథమిక విలువలు సేవ (సర్వీస్), సన్స్కార్ (క్యారెక్టర్), రాష్ట్రమ్ నిర్మాణం (నేషన్ బిల్డింగ్) ఆధారంగా నడుచుకుంటూ, గో సేవా కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించబడింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుంది. భారతీయ యువ సేవా సంఘ్ గో రక్ష దళ్ తరపున చేవుల నరేష్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో గోమాత సేవా కార్యక్రమాలు మరింత బలంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము.డా. అడ్వ. సౌరభ్ దాస్ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థ) భారతీయ యువ సేవా సంఘ్ - గో రక్ష దళ్, గోసేవా హీ పర్మధర్మ హై

## యుడిఐఎస్ఈ నమోదు పైన శిక్షణ ..

**భిక్నూర్, నవంబర్ 1 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలో గల బాలికల ఉన్నత పాఠశాల యందు 2025-2026 విద్య సంవత్సరంకు సంబంధించి యుడిఐఎస్ఈ (డి సి ఫ్) నమోదు చేయవలసిన పాఠశాలకు సంబంధించిన వివరాల పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్, రాజ గంగారెడ్డి, ఎం ఐ ఎస్, కోఆర్డినేటర్ పాపయ్య, వివిధ గ్రామాల ఉన్నత పాఠశాలల, ఉచ్చతర, ప్రాథమిక పాఠశాలల, మరియు ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి ,లు పాల్గొన్నారు,

## మోడల్ సోలార్ విలేజ్ పథకానికి భిక్కనూరు ఎంపిక



కామారెడ్డి , నవంబర్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పీఎంసూర్యఘర్ ముఫ్తీ బిజిలి యోజన – మోడల్ సోలార్ విలేజ్ పథకం భాగంగా మోడల్ సోలార్ గ్రామం ఎంపిక కోసం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ ఏర్పడింది .ఈ పథకం ద్వారా దేశంలోని ప్రతి జిల్లాలో ఒక మోడల్ సోలార్ గ్రామాన్ని స్థాపించడం లక్ష్యంగా పెట్టుకుందని, మార్గదర్శకాల ప్రకారం, ఒక గ్రామం ఎంపికకు అర్హత పొందాలంటే 5000 కంటే ఎక్కువ జనాభా కలిగి ఉండాలన్నారు (తాజా జనాభా లెక్కల ప్రకారం). ఈ నిబంధనల మేరకు, కామారెడ్డి జిల్లాలోని ఎంపికకు 18 అర్హతగల గ్రామాలు పోటీకి అర్హత పొందాయి. పోటీ కాలం ముగిసిన అనంతరం అన్ని గ్రామాలలో అత్యధిక సోలార్ వ్యవస్థ శక్తి కలిగిన గ్రామం జిల్లాకు మోడల్ సోలార్ గ్రామంగా ఎంపిక అవుతుంది. పోటీ కాలం పూర్తయిన తర్వాత సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద మోడల్ సోలార్ విలేజ్ కామారెడ్డి జిల్లాలోని భిక్నూర్ గ్రామం ఎంపికైనట్లు కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.ఈ పథకంతో అన్ని రకాల ప్రభుత్వ భవనాలకు ఉచిత%శీ%ఘా సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయబడ్డాయి. మార్గదర్శకాల ప్రకారం, సోలార్ గ్రామ మార్గదర్శకాలకు అనుగుణంగా వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారు చేయాలని సౌర శక్తికి సంబంధించిన అధికారులను ఆదేశించారు. డిపిఆర్ ఆమోదం పొందిన సంవత్సరంలోపు ప్రాజెక్టులు పూర్తిగా అమలు అయ్యేలా చూసుకోవాలని,కామారెడ్డి జిల్లా స్థాయి కమిటీ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి ఆయన తెలిపారు.

## లోకల్ బాడి అదనపు కలెక్టర్ ఇంచార్జి గా మదన్ మోహన్ బాధ్యతల స్వీకరణ



కామారెడ్డి ,నవంబర్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా రెవెన్యూ అధికారి గా విధులు నిర్వహిస్తున్న మదన్ మోహన్ కు ఇంచార్జి లోకల్ బాడి అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ . ఈ సందర్భంగా మదన్ మోహన్ అదనపు కలెక్టర్ లోకక్ బాడి బాధ్యతలను శనివారం స్వీకరించినందున జిల్లా కలెక్టర్ గారిని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటుపాట్ల కు తావులేకుండా వంద శాతం పనులు జరగేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా ఎంపికైన ప్రైవేట్ ఉద్యోగులు

-టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి.

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక )



పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ టాస్క్ సెంటర్ ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.పెద్దపల్లి రీజనల్ టాక్స్ సెంటర్ నందు నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువత శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో వివిధ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రైవేట్ కంపెనీలలో మంచి ప్యాకేజీ లతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా ఇప్పించడం జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు రీజనల్ టాస్క్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీ నందు నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన గుర్రాల సింధుజ, పెర్క సాయి సింధు, మినీష ఓడనాలా లను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కూల్చినా ... కబ్జాలు కూలలేదే...!

పరికి చెరువు పరిరక్షణ కమిటీ...కబ్జాదారుల దుశ్చర్యలపై ప్రభుత్వాన్ని చర్యలకు డిమాండ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 1:



కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్ట, ఎల్లమ్మ బండ, కూకట్పల్లి ఆల్విన్ కాలనీ పరిధిలో విస్తరించి ఉన్న పరికి చెరువును రక్షించాలని పరికి చెరువు పరిరక్షణ కమిటీ గత కొన్నేళ్లుగా నిరంతరంగా పోరాడుతోంది. ఈ నేపథ్యంలో గత ఫిబ్రవరిలో కమిటీ వినతిపత్రం మేరకు హైడ్రా అధికారులు చెరువు పరిసర ప్రాంతాల్లో జరిగిన అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేసిన విషయం తెలిసిందే. నేడు అదే ప్రాంతంలో మళ్లీ నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ కబ్జాలు రోజురోజుకూ విస్తరించి పోతున్నాయని, ఇలాగే కొనసాగితే పరికి చెరువు ఆనవాళ్లు కూడా మిగలవని హెచ్చరించారు. జగద్గిరిగుట్ట లో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ, హైడ్రా అధికారులు తక్షణమే మరోసారి చర్యలు తీసుకొని చెరువు సరిహద్దులను గుర్తించి, హద్దు రాళ్లు వేసి పరికి చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే చెరువు భూములను అక్రమంగా అమ్ముతున్న కబ్జాదారులపై పిడి యాక్ట్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్పందన రాకపోతే ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని పరికి చెరువు పరిరక్షణ కమిటీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉమా మహేష్, సభ్యులు సాయి పంతులు, పవన్, ప్రవీణ్, బాబు, సహదేవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించండి
- రైతులకు సూచించిన ఎమ్మెల్యే రామారావు పటేల్
- లోకేశ్వరం మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

లోకేశ్వరం నవంబర్ 01 ( తెలంగాణ పత్రిక):



రైతులు దళారులని నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ రైతులకు సూచించారు. మండలంలోని అబ్దుల్లాపూర్, కనకాపూర్,జోహార్ పూర్, వాస్తాపూర్,వట్టోలి,ధర్మోర, పంచగుడి,మొహాళ, గడ్చంద,రాజుర,లోకేశ్వరం గ్రామాలలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకెపి) మరియు ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కోనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రాల ప్రారంభ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధాన్యం అమ్ముకోవడానికి రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అధికారులు అన్ని చర్యలు చేపట్టటం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాల్ ధాన్యానికి 2389 రూపాయలు , సాధారణ రకం ధాన్యానికి రూ. 2369 గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేస్తారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కనీస మద్దతు ధర కంటే తక్కువ రేటుకు ధాన్యం కొన్నా, కొనూగోళ్ళ సమయంలో రైతులను ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని నిర్వాహకులకు హెచ్చరించారు. శ్రమ దోపిడికి గురి కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి ధాన్యానికి తేమ 17 శాతం వచ్చేలా చూసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఎమ్మెల్యే రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, ఐకెపి సిబ్బంది, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి మరో రూ.15 కోట్లు

-పట్టణ రూపు రేఖలు మార్చడమే లక్ష్యం

-సుల్తానాబాద్ ప్రజల్లో ఒకడిగా పట్టణం రుణం తీర్చుకుంటా

-ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 01 (తెలంగాణ పత్రిక)



సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పట్టణ రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందులో భాగంగా పట్టణ అభివృద్ధికి గాను మరో రూ. 15 కోట్లు మంజూరు చేయించినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. ఇందుకు సంబంధించి మున్సిపల్ శాఖ జారీ చేసిన జీవో (566) కాపీలను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో సుల్తానాబాద్ పట్టణం పై సవతి తల్లి ప్రేమ చూపించారని. అభివృద్ధిలో పట్టణం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. తాను పక్కనే ఉన్న శివపల్లి గ్రామంలో పుట్టినప్పటికీ,సుల్తానాబాద్ ప్రజల్లో ఒకరిగా ఇక్కడే పెరిగి చదువుకున్నానని చెప్పారు. అందుకే పట్టణం రుణం తీర్చుకునేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. రూ. 15 కోట్లను పట్టణంలో ఇంటర్నల్ రోడ్లు,జెంక్షన్ లు,డ్రైనేజీలు,కల్వర్టులు,విలీన గ్రామాల అభివృద్ధికి వెచ్చించనున్నట్టు చెప్పారు. కోరగానే నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు,మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలు తనకు అండగా నిలవాలని,మరిన్ని నిధులను సమీకరించి అభివృద్ధి పనులు చేపడతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొంద తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరహారం చెల్లించాలి

- బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, చిలుకూరి రమేష్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 1 (తెలంగాణ పత్రిక )



భద్రాది కొత్తగూడెం జిల్లా,కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అధిక వర్షాలు వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని,జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల గురించి పట్టించుకోకుండా అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన కూడా రైతులకు నష్ట పరిహారం ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అయిన దగ్గర నుంచి అధిక వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నవి మొన్న వచ్చిన మొంథా తుఫాన్ వల్ల పత్తి పూర్తిగా మొలకెత్తి 90% పత్తి రాలిపోయినది. జిల్లాలో అధిక వర్షాల వల్ల 90% రైతులు ఇంతవరకు ఒక్కసారి కూడా పత్తి తీయలేదు,అదే కాకుండా కూరగాయలు పంటలు,వరి, మిర్చి, పండ్ల తోటలు, పప్పు దినుసు పంటలు మరియు అన్ని రకాల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నవి,కానీ అగ్రికల్చర్ అధికారులు ఎక్కడా సర్వే చేయకుండా తూతూ మంత్రంగా ఇంట్లో ఉండి మండలానికి 5 ఎకరాలు 10 ఎకరాలు రాసి పంపినారు,కావున నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి,పత్తి వేసిన రైతు తీవ్రంగా నష్టపోయినారు కావున పత్తి వేసిన ప్రతి రైతు కూడా నష్టపరిహారం ఇవ్వాలి,వరి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయినారు,పంటల బీమాను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల ప్రతి రైతుకు నష్టం జరిగినది,కావున రైతులకు పూర్తి నష్టపరహారం చెల్లించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జల్లారపు శ్రీనివాసరావు,గొడుగు శ్రీధర్ యాదవ్,సిరిపురపు ప్రసాద్, వందనపు సుబ్బు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చుంచుపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వనమా జన్మదిన వేడుకలు

-బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బొమ్మిడి రమాకాంత్

కొత్తగూడెం ఆర్ సి నవంబరు 1 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండల కేంద్రంలోని, కొత్తగూడెం అభివృద్ధి ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రివర్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు, జన్మదిన సందర్భంగా చుంచుపల్లి మండలంలోనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కొత్తగూడెం నియోజకవర్గానికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన వనమా, కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఎంతోమంది నాయకులను తయారుచేసిన ఘనత మాజీ మంత్రి వనమా,కి దక్కుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొమ్మిడి రమాకాంత్, పెయింటర్ రాజేష్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, నవతన్, మాజీ ఉప సర్పంచలు దుర్గేష్, శ్రీహరి, నాయకులు రాజా, పోకల నగేష్, గోవిందు, శివ, కనుకుంట్ల రవి, బబ్లు, గడ్డం వెంకటేశ్వర్లు, పులి, మల్లయ్య, శంకర్, గోపి, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయండి

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ,జిల్లా సహాయ కార్యదర్శి, కందగట్ల సురేందర్**

కొత్తగూడెం ఆర్ సి నవంబరు 1 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయంలో, ముఖ్య పరకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, ఈనెల ఒకటో తారీకు నుంచి తొమ్మిదో తారీఖు వరకు, అమరవీరుల సంస్కరణ సభలు నిర్వహించాలని, వారు పిలుపునివ్వడం జరిగింది,ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మలుగూరి సుగుణ అధ్యక్షతన జరిగింది. అమరవీరులను స్మరిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రాంమ్మూర్తి చేతుల మీదగా జెండానూ ఎగురవేశారు,ఈ కార్యక్రమాన్నిఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కందగట్ల సురేందర్ మాట్లాడుతూ భూమికోసం భూక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం ఎందరో వీరులు దీరోదాతలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా పీడత ప్రజల కోసం అర్పించారని వీరుల త్యాగాలని మననం చేసుకుంటూ,వారి ఆశయ సాధనలో కంకణ బద్ధులమై పోరాడాలని పిలుపునిచ్చారు. అర్ధవలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను క్రూకటి వేర్లతో పికిలించి దాని స్థానంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడం కోసం అనేకమంది విప్లవ వీర కిశోరాలు నేల రాలేరని,వారి త్యాగాలు వెలకట్టలేనివని నూతన సమాజం కోసం వారి చూపిన త్యాగాల బాటలో పునరక్కీతం కావాలని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో దున్నేవానికి భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టేన చరిత్ర విప్లవకారులదని,వారి అసమాన త్యాగాలతో గోదావరి లోయ నెత్తుటి సాక్షాలుగా నిలిచి సాధించి పెట్టిందని గుర్తు చేశారు. కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి తరిమిల నాగిరెడ్డి కొల్లా వెంకయ్య చారు మజుందార్ వీరితో పాటు అనేకమంది మెరికల్ లాంటి కామ్రేడ్స్ నక్సల్ బరి శ్రీకాకుళం మూషహరి గోదావరి లోయ ప్రతిఘటన అనేక పోరాటాలలో అసువులొడ్డి అమరులయ్యారని అన్నారు. అమరుల త్యాగాలను పునికి పుచ్చుకొని,వారి ఆశయ సాధనలో,ప్రయాణించాలని,అప్పుడు మాత్రమే వారికి నిజమైన వారసులుగా ఉంటామని గుర్తుచేస్తూ,అమరుల త్యాగాలు ఎప్పటికీ ప్రజల హృదయాలలో సదా చిరస్మరణీయులుగా వెలుగొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో,తిరుపతి కోంద్రు ఎల్లయ్య వజ్జ రాము శ్రీను లక్ష్మి కోటయ్య మహేష్ సత్యం సలీం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ఖండించండి

**-సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

కామారెడ్డి ,నవంబర్ 1, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



ఖమ్మం జిల్లాలో సిపిఎంపార్టీ రాష్ట్ర నాయకులు సామినేని రామారావు ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి అని కామారెడ్డి జిల్లా సిపిఎం కమిటీ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాల తో ప్రజా ఉద్యమాలను ఆపలేరనీ ఖమ్మం జిల్లా లో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హత్య ఘటన అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉందని సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు కార్యాలయంలో వారి మృతి కి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సమావేశంలో మాట్లాడారు. అనేక ప్రజా ఉద్యమాలకు రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించిన రామారావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామాల్లో నిన్న తెల్లవారుజామున కాంగ్రెస్ మూకల కిరాయి గుండాలు అత్యంత కిరాతకంగా చంపారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా పార్టీ జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు .పాతర్లపాడు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ గా రెండు సార్లు ప్రజాప్రతినిధిగా పనిచేశారు గ్రామంలో రాజకీయంగా సిపిఎం ను ఎదుర్కోలేని కాంగ్రెస్ గుండాలు కిరాయి గుండాలతో చ0పించారనీ సౌమ్యుడు ప్రజలలో కలిసి పోయే మనిషిగా పేరు ఉండి అనేక ఉద్యమాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా నిర్వహించిన సందర్భంలో అంకితభావంతో పనిచేశారని చెప్పారు వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరం, కొత్త నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు రేణుక, ముదాం అరుణ్ లు ఉన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-మాదకద్రవ్యాలఅక్రమ రవాణాపై కఠిన చర్యలు : అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు)చంద్రశేఖర్**

సంగారెడ్డి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి.....






మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మార్గదర్శకత్వంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.ద శనివారం ఎమ్మెన్నార్ వైద్య కళాశాలలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యాసంస్థల్లో యాంటి డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డిని మాదకద్రవ్య రహిత జిల్లాగా మలచడం లక్ష్యమని స్పష్టం చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా సంక్షేమాధికారి కె.లలితా కుమారి తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు " మిషన్ పరివర్తన " కార్యక్రమం ద్వారా పలు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్నవారి వివరాలను హెల్ప్‌లైన్ : 14446 కు తెలియజేయాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాటక కళా ప్రదర్శన ద్వారా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఖాసిం బేగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, దివ్యాంగుల శాఖ సిబ్బంది, నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ఉమేరా, సహిష్ట, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న మిరప తోటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి..





తల్లాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 1:

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో మెంతా తుఫాను ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న మిరప తోటలను ఈరోజు ఉద్యానవన శాఖ హార్టికల్చర్ అధికారిణి హెచ్ ఈ ఓ వినోద పరిశీలించారు. ఈ సందర్శనలో రైతులతో పాటు భాజపా నాయకులు ఆపతి వెంకట రామారావు కూడా పాల్గొని తుఫాను ప్రభావిత తోటలను పరిశీలించారు. తుఫాను తీవ్రత వలన అన్నారుగూడెం మరియు పరిసర గ్రామాల్లో మిరప తోటలు నేల వాలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆపతి వెంకట రామారావు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ కి ఫోన్ ద్వారా తెలియజేశారు. ప్రస్తుతం రైతులు కూలీలను పెట్టి తోటలను తిరిగి నిలబెట్టే పనిలో నిమగ్నమై ఉన్నారని, దీనివల్ల వారికి అదనపు ఖర్చులు వస్తున్నాయని ఆయన వివరించారు. మిరప తోటలు తిరిగి పుంజుకుంటాయో లేదో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రభుత్వం అన్ని మిరప తోటలను విస్తృతంగా పరిశీలించి, ప్రతి ఎకరానికి తగిన నష్టపరిహారం రైతులకు అందించాలని మా విజ్ఞప్తి" అని ఆపతి వెంకట రామారావు పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రైతుల సమస్యలను సానుకూలంగా విని, ప్రభుత్వానికి తక్షణ నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ తోటల పరిశీలన కార్యక్రమంలో బీరెల్లి సామేలు, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పిన్ని వీరయ్య, బొబ్బిళ్ళ వెంకటేశ్వరరావు, గోవిందు సురేష్, గోవిందు బాబు, విసన్నపల్లి వెంకటి, మల్లేడి రామారావు,బట్టు జనార్ధన్, సుదర్శన్, ప్రకాశం, బీరెల్లి సుధాకర్ తదితర రైతులు పాల్గొన్నారు. మీ ఆపతి వెంకట రామారావు జిల్లా కిసాన్ మోర్చా నాయకులు నాయకులు

# బహుజన లెఫ్ట్ పార్టీ- బిఎల్ పి కామారెడ్డి జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు ఎంపిక

కామారెడ్డి, నవంబరు1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వడ్ల సాయి కృష్ణ,BLP,కామారెడ్డి జిల్లా కార్యదర్శి



నాగారపు ఎల్లన్న BLP,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు

కామారెడ్డి జిల్లా నూతన కమిటిని రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్, సిద్దిరాములు ప్రకటించారు. బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్పి కామారెడ్డి జిల్లా కమిటి నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్. ఎల్లన్న (దోమకొండ, మండలం) ప్రధాన కార్యదర్శిగా వడ్ల సాయి కృష్ణ ,(లింగం పేట్ మండలం) ఉపాధ్యక్షురాలుగా కే గంగామణి, (కామారెడ్డి) సహాయ కార్యదర్శిగా అవుసుల, లక్ష్మీ, కోశాధికారిగా సి. స్వామి ,(బిక్కనూర్ మండలం) జిల్లా కమిటి సభ్యులుగా వడ్ల స్వప్న, చిన్న లక్ష్మీ, కూచిన శ్రీనివాస్, చౌకి ప్రసాద్, జిలుకరి రాజాశేఖర్ బాల్ కిషన్, గంగాదర్ ,లను ఎన్నిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు ప్రకటించారు.

# మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన: పోలీస్ కమిషనర్



(తెలంగాణ పత్రిక నవంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ అమరవీరులో వారోత్సవాల్లో భాగంగా ఖమ్మం రూరల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో నేలకొండపల్లి మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి భారీ స్పందన లభించింది. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 1,500 మందిపైగా దాతల నుంచి రక్తం సేకరించారు.. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారని, ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. తలసేమియా రోగులకు ప్రతి15 రోజులకు ఒకసారి రక్తం అవసరం అవుతుందని, అందు కోసమే అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాట చేసినట్లు తెలిపారు.ఈ శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఖమ్మం రూరల్, ముదిగొండ, కూసుమంచి, నేలకొండపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ లు మురళి, రాజు, సంజీవ్,సాగర్, ఎస్ ఐ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి బయలుదేరిన ఎమ్మార్పియస్ నాయకులు

మఠంపల్లి, నవంబర్ 1(తెలంగాణ పత్రిక)



ఎమ్మార్పియస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సి జె గవాయ్ మీద జరిగిన దాడికి నిరసనగా హైదరాబాద్ నగరంలో నిర్వహించే దళిత ఆత్మగౌరవ నిరసన ర్యాలీనీ విజయవంతం చేయాలని హుజూర్ నగర్ పట్టణము నుండిఎమ్మార్పియస్ శ్రేణులు శనివారం బయలుదేరివెళ్లడం జరిగింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ దళితులపై ఇట్లాంటి దాడులను హేయమైన చర్యగా భావించి దాడి చేసిన వ్యక్తి పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి ఇలాంటి దాడులను ఉసిగొలిపిన వ్యక్తులను గుర్తించి వారి పై కూడా చట్టపరమైన చర్య తీసుకోవాలి డిమాండ్ చేస్తూ దళిత ఆత్మగౌరవ నిరసన ర్యాలీకి హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్, సూర్యాపేట జిల్లా నాయకులు చింతరాల నాగయ్య, హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు మంద నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి సోమపంగు రవీంద్ర,ఉపాధ్యక్షులు మేళ్లచెరువు సురేష్, ఎమ్మార్పియస్ యువ నాయకులు కస్తాల దిల్, మండల నాయకులు ప్రశాంత్,మెల్లచెరువు వీరస్వామి, ఎమ్ ఎస్ పి నాయకులు పల్లె క్రాంతికుమార్ తదితరులు తరలి వెళ్లడం జరిగింది.

# నవంబర్ 4 నభారత వాయుసేనలో చేరేందుకు అవగాహన సదస్సు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి ,ప్రతినిధి నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక )



భారత వాయుసేనలో చేరేందుకు నవంబర్ 4న మంగళవారం రోజున బంధం పల్లి లోని స్వరూప గార్డెన్స్ లో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ" కమాండింగ్ ఆఫీసర్" భర్తీ అధికారి (ఆంధ్ర ,తెలంగాణ రాష్ట్రం) ఈ కార్యక్రమంలో పాల్గొనే యువతకు భారత వాయుసేనలో చేరడం ఎలా వాయుసేనలో అవకాశాలు ఎలా ఉంటాయి, పరీక్ష విధానం,సిలబస్ ,పూర్తి సెలక్షన్ ప్రాసెస్ గురించి అభ్యర్థులకు వివరించడం జరుగుతుంది.భారత వాయుసేనలో చేరేందుకు ఇదొక సువర్ణ అవకాశం గా ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క అభ్యర్థి వినియోగించుకొని పెద్దపల్లి నుండి అత్యధిక యువత భారత వాయుసేనలో చేరాలని తెలిపారు.ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగును. 16 సంవత్సరాల వయసు నుండి 21 సంవత్సరాల వయసు ఇంటర్మీడియట్ చదువుతున్న, ఆపై చదువు పూర్తి చేసుకున్న పురుష, మహిళ అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భారత వాయుసేనలో చేరడానికి గల అవకాశాలను వివరిస్తూ తెలుపబడే బుక్లెట్ ని ఇవ్వడం జరుగుతుంది, మరిన్ని వివరాలకై ఫోన్ నెంబర్లకు 9949725997, 8333044460 సంప్రదించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన వేడుకలు



నార్సింగి నవంబర్ 01 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లీ గ్రామంలో మెదక్ శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు జన్మదిన వేడుకలను ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కోసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ నాయకులు మాట్లాడుతూ రోహిత్ వందేళ్లు ఆయురారోగ్యాల తో వర్ధిల్లాలని,ఎన్నో పదువులను అధిగమించాలని వారు కోరారు.త్వరలోనే రోహిత్ రావు కు కేబినెట్ లో మంత్రి పదవీ లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీరామ్ భారత్,మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మి నరసింహులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల కృష్ణ,వెంకటేష్,బాలాజీ, నర్సింలు గౌడ్,శ్రీనివాస్ తదితరాలు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు




కూకట్‌పల్లి నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు (జీబీఆర్) అన్నారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపే లక్ష్యంగా ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు పలు బస్తీలు, కాలనీల్లో గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు కరపత్రాల ద్వారా కారు గుర్తుకు ఓటు వేయలంటూ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు కరపత్రాల ద్వారా ఓటర్లకు వివరించి వారి మద్దతు కూడగట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, నవంబరు1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇటీవలే అధిక వర్షాల నేపథ్యంలో ఉద్యాన పంటలలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రస్తుతం కామారెడ్డిజిల్లాలో చోటు చేసుకుంటున్న అధిక వర్షాల కారణంగా పంటల నష్టం నివారించేందుకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు,కూరగాయలు, పూల పంటలు, మామిడి, అరటి, పనస, చింత, మిరప, టమోటా వంటి పంటల రైతులు ఈ క్రింది సూచనలను పాటించాలన్నారు.

**సాధారణ సూచనలు:**

పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా వెంటనే కాలువలు ఏర్పరచి నీరు వెలుపలికి వెళ్లేలా చూడాలి. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాల్లో తాత్కాలిక డ్రైనేజీ ఏర్పాట్లు చేయాలి. వర్షం తగ్గిన తర్వాత తడి నేలపై యంత్రసామగ్రిని ఉపయోగించడం నివారించాలి. ఆకులు తడిగా ఉన్నప్పుడు ఎరువులు లేదా పురుగుమందులు పిచికారీ చేయరాదు.

**పంటల వారీ సూచనలు:**

అరటి పంట: మొక్కలు వాలిపోకుండా మద్దతులు (స్టాకింగ్) ఇవ్వాలి. నీరు నిల్వ ఉండకుండా చూడాలి. మామిడి పంట: వర్షం ఆగిన వెంటనే పండ్ల కుళ్లును నివారించేందుకు కాపర్ ఆక్సీక్లోరైడ్ (3 గ్రా/లీ) పిచికారీ చేయాలి. టమోటా, మిరప, వంకాయ: నీరు నిల్వ ఉండకపోవాలి. ఫంగల్ వ్యాధులు కనిపిస్తే మాన్కోజెబ్ లేదా కాపర్ ఆధారిత మందులు పిచికారీ చేయాలి. పూల పంటలు: పువ్వులు కుళ్లకుండా నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. కొబ్బరి, పపయగాలి వేగం ఎక్కువగా ఉన్నప్పుడు మొక్కల చుట్టూ నేల దృఢంగా చేయాలి, వాలకుండా చూడాలి.

**అత్యవసర సూచనలు**

పంట నష్టాన్ని గమనించిన రైతులు వెంటనే స్థానిక వ్యవసాయ అధికారి / ఉద్యాన శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలి. వర్షాల తరువాత పంటలు పునరుద్ధరణకు సంబంధించిన సూచనలు జిల్లా ఉద్యాన శాఖ ద్వారా అందించబడతాయి. రైతులు పంటలను రక్షించుకోవటానికి శాఖల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, సహజ విపత్తు వల్ల కలిగే నష్టాన్ని తగ్గించేందుకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కూరగాయలు టమాట, వంకాయ, ఉల్లి, మిరప, బెండ, తీగ జాతి కూరగాయలలో తీసుకోవలసిన చర్యలు పొలంలో నిలిచిన నీటిని తీసివేయాలి పంట మీద 13-0-45 .5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి మొక్కలకు మట్టిని ఎగదోయాలి, నిటారుగా పెరిగే మొక్కలకు ఊతమివ్వాలి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు యూరియా ద్రావణం ఏ 10 గ్రా / లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి, చనిపోయిన మొక్కలను తీసివేసి ఆ ప్రదేశంలో మల్లి విత్తుట లేదా నారు నాటుట చేపట్టాలి కలుపు నివారణకు అంతర కృషి చర్యలు చేపట్టాలి 19-19-19 ఏ 5 గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి తరువాత సూక్ష్మపోషక మిశ్రమం ఏ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున పిచికారీ చేయాలి, మిరపలో 10 గ్రా యూరియా ం 10 గ్రా చక్కర ఒక లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి మొక్కలు ఎక్కువ కాలం నీటిలో మునిగినట్లైతే మెగ్నిషియం సల్ఫేట్ 5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి, ఇనుము ధాతువు లోపం కనిపించినట్లైతే 50 గ్రా అన్నభేది ం 10 గ్రా నిమ్మఉప్పు 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పంట పై పిచికారీ చేయాలి. ఆకు మచ్చ, బూడిద బూజు తెగుళ్ల నివారణకు కార్బన్డజిమ్ ం మాంకోజెబ్ 2.5 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి. కాయ తొలుచు పురుగుల నివారణ కోసం నోవాల్యూరాన్ 0.75 ఎమ్మెల్లీటరు నీటికి చొప్పున లేదా థయోధికార్బ్ 1 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. బాక్టీరియా ఆకు మచ్చ తెగులు , కోనోఫోరా ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రా ం ప్లాంటమైసిన్ 1 గ్రా 10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి., కాయ కుళ్ళు, పక్షి కన్ను తెగులు నివారణకు ప్రొపికోనజోల్ 1 ఎమ్మెల్ లీటరు నీటికి లేదా డైఫెంకోనజోల్ 0.5 నీటికి చొప్పున కలిపి వారం వ్యవధితో రెండు సార్లు పిచికారీ చేయాలి. బంతి:, నారు దశలో :

కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా/లీ (లేదా) కార్బెండజిమ్ - 2 గ్రా/లీటర్ లేదా క్యాప్టాన్ ఏ 2 గ్రా స్ప్రే (లేదా) మొక్క మొదలులో పోయాలి. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు కోల్పోయిన రైతులకు

**-ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలి**

**-బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు చామకూరి సునీల్ (చిట్టి )**

(తెలంగాణ పత్రిక నవంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



మొంథా తుఫాన్ ప్రభావం తో పంటలు కోల్పోయిన ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు ఒక్కంటికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు చామకూరి సునీల్ ( చిట్టి) డిమాండ్ చేశారు మొంథా తుఫాన్ తో భారీగా కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా (వరి పత్తి మిర్చి)తదితర రైతుల పంటలతో పాటు సాధారణ, పేద ప్రజలకు ఇండ్లు, ఆస్తి నష్టం జరిగింది, ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంటలను, జరిగిన నష్టాన్ని గుర్తించి తగిన నష్టపరిహారం ఇవ్వాలని టిఆర్ఎస్ మండల పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు చామకూరి సునీల్ ( చిట్టి ) మాట్లాడుతూ పత్తి, వరి పంటలు మార్కెట్ కు వస్తున్న తరుణంలోనే తుఫాన్ చాలా నష్టం కలిగించి ప్రకృతి వైపరిత్యంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు తీవ్రంగా నష్టపోయాయని, ఐకేపీ సెంటర్స్ ల్లో పోసిన దాన్యం తడిసి మొలకలేత్తాయని అన్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి మద్దతు ధర చెల్లించాలని అన్నారు. మొంథా తుఫాన్ గాలి వానతో చేతికోచ్చిన పంటలు నేల మట్టం అయ్యాయని పేర్కొన్నారు. నిరుపేదల ఇండ్లు ధ్వంసం అయ్యాయని, లోతట్టు గ్రామాలు నీట మునిగాయని తెలిపారు. అధికారులు నిర్వాసితులను గుర్తించి ఆదుకోవాలని పత్తికి ఎకరానికి 40000 వారికి ఎకరానికి 50వేల రూపాయలు మిర్చికి ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు చామకూరి సునీల్ చిట్టి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బురద రాఘవాపురం ఉన్నత పాఠశాలలో అల్పాహారం

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 01:





ది. 01/11/2025 నుండి పదవ తరగతి విద్యార్థులకు ఏనుకూరు మండలంలోని బురద రాఘవాపురం పాఠశాల లోఉదయం అల్పాహారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ పి. ప్రభాకర్ రెడ్డి , సీ ఎమ్ ఓ బి.ప్రవీణ్ కుమార్,పంచాయతీ సెక్రెటరీ కోటేశ్వర్ రావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగిరెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈరోజు నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అయ్యేంతవరకు ఉదయం అల్పాహారం ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేయడమైనదని ప్రధానోపాధ్యాయులు పి. నాగిరెడ్డి తెలిపారు. ఉదయం విద్యార్థులు ఏమి తినకుండా పదవ తరగతి ప్రత్యేక తరగతులకు 8 గంటల కల్లా వస్తున్నందున, వారు ఆకలితో ఉంటున్నారని భావించి ముందుగా ఉపాధ్యాయులు అందరూ కలిసి అనుకొని ప్రారంభించడం జరిగింది. ఇది ఉదయం అల్పాహారం అనేది పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అయ్యేంతవరకు జరుపుతామని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉదయం తప్పక సకాలంలో పాఠశాలకు రావాలని, అల్పాహారాన్ని తీసుకొని చదువు ప్రారంభించాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఆరోగ్యంగా ఉంటేనే శ్రద్ధగా చదవగలరని తెలియజేశారు. ఖమ్మం జిల్లాలోని మొట్టమొదటిసారిగా మన పాఠశాలలో ఉపాధ్యాయుల సహకారంతో అల్పాహారం ప్రారంభిస్తున్నామని అందుకు చాలా సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు హాజరైన ఏ ఎం ఓ మాట్లాడుతూ, జిల్లాలోనే మొట్టమొదటిసారిగా ఉపాధ్యాయుల సహకారంతో ఉదయం పూట అల్పాహారం అందించడం ఇదే ప్రథమం అని పాఠశాల సిబ్బందిని ప్రశంసించారు. విద్యార్థులందరూ కూడా టైం ప్రకారం ఉదయం వచ్చి అల్పాహారం తీసుకొని ప్రత్యేక తరగతిలో మంచిగా చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీ ఎమ్ ఓ ప్రవీణ్ ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ, విద్యార్థులకు మంచి కార్యక్రమం ప్రారంభించారని, విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , మధ్యాహ్న భోజన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 1

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రమదానం కార్యక్రమ0 ను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి పాక ధర్మపురి ఆధ్వర్యంలో నిర్వహించారు కళాశాల బొటానికల్ గార్డెన్ లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి గడ్డిని తీసివేసి శుభ్రపరచారు కళాశాల ఆవరణ ను పరిశుభ్రంగా ఉంచుకొనుట మన యొక్క బాధ్యత అని ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఆంజనేయులు, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి వాణి టాస్క్ కోఆర్డినేటర్ జే శ్రావణ్ కుమార్, అధ్యాపకులు ఆదివిష్ణు, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం,దీపిక, రమ్య, రవీందర్ అధ్యాపకేతర బృందం ఆసిఫా, రజియా, జ్యోతి,రవి విద్యార్థులు పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఫుడ్ పాయిజన్ పాపం ప్రభుత్వానిదే

**-52 మంది విద్యార్థులు అస్వస్థతపై రవి గౌడ్ ఆగ్రహం**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్01, తెలంగాణ పత్రిక

గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని ధర్మవరం బీసీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ పాపం ప్రభుత్వనిదేనని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. ఈ ఘటనపై నిరసనగా శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని చేనేత చౌక్ వద్ద కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు విద్యార్థులపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఘోరమని కంచర్ల రవి గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచినా విద్యార్థుల సంక్షేమంపై ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుండి 110 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. అయినప్పటికీ



ప్రభుత్వం సమీక్షలు చేయకపోవడం సిగ్గుచేటు" అని ఆయన అన్నారు.హాస్టళ్లలో చదివే విద్యార్థులు ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారని, వారి తల్లిదండ్రులు ఆశతో పంపిస్తే పిల్లల ప్రాణాలపై ఇలాంటి నిర్లక్ష్యం చూపడం దారుణమని ఆయన విమర్శించారు.హాస్టల్‌లలో జరుగుతున్న వ్యవస్థలపై విచారణ జరిపి, బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు."కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు శాపంగా మారిందని విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి నాయకత్వంలో అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం చికిత్స పొందుతున్న విద్యార్థులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలనీ, హాస్టల్‌ల పరిస్థితిని ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షించాలని" రవి గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె. అప్రోచ్, హరీష్, సాయి, ఆదిత్య, రామ్, వరుణ్, జస్వంత్, అనీష్, సాయి తేజ, విష్ణు, రిశ్విత్, అభినయ్, విక్రం, సిద్దార్థ శ్రీశేషం, లవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యేసు నాధుని ప్రేమపై అతి చిన్న వయసులో పునీతులైన సునీత

**-చిన్న తేరేజమ్మ -ఆంధ్ర- తెలంగాణ రాష్ట్రాల ప్రొవిన్షియల్ రెవ.ఫా.అమృత రాజ్...**

కల్లూరు అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

కల్లూరు లో ఘనంగా సునీత చిన్నతేరేజ్ అమ్మ దేవాలయ మహోత్సవ వేడుకలు... ఏసుప్రభు పై భక్తి ప్రేమ విశ్వాసంతో అతి చిన్న వయసులోనే పునీతులైన గొప్ప తల్లి సునీత చిన్నతేరెజమ్మ అని ఆంధ్ర- తెలంగాణ రాష్ట్రాల ప్రొవిన్షియల్ రెవ. ఫా. అమృతరాజు అన్నారు. శుక్రవారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పునీత చిన్నతేరేజ్ అమ్మ దేవాలయ 52వ మహోత్సవ వేడుకలను కల్లూరు విచారణ గురువులు రెవ. ఫా. సురేష్ జోషి ఆధ్వర్యంలో ఘనంగా మహోత్సవ వేడుకలను నిర్వహించారు, ఉదయం 10 గంటల నుండి ఆర్యం చర్చి ప్రాంగణం కోలాటం, నృత్యంతో గురువులకు స్వాగతం పలుకుతూ అంగరంగ వైభవంగా పుణ్యత చిన్నతరేజమ్మ దేవాలయ 52వ వార్షికోత్సవ వేడుకలను అటహాసంగా నిర్వహించారు ఆటపాటలతో సందడి చేస్తూ తిరుగులకు స్వాగతం పలుకుతూ కల్లూరు విచారణ సంఘస్తులు, మర్యాదలం, యువకులు, సిస్టర్లు గురువులకు ఘన స్వాగతం పలికారు, అనంతరం ప్రొవెన్షనల్ దివ్య బలి పూజను నిర్వహించి ప్రసంగించారు తల్లి ప్రేమ గొప్పతనాన్ని మరియు తల్లి యొక్క విశేషాలను క్లుప్తంగా



వివరించారు యేసునాధుడు సిలువపై మనల కోసం మన పాపాల కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప దేవుడని ఈ లోకానికి వెలుగై వచ్చి మన మధ్యలో ఉంటూ ప్రేమ అనురాగాలను నేర్పి తోటి వారితో ప్రేమగా ఉండాలి మనకు ఉన్నదాంట్లో ఇతరులకు సహాయపడాలి పేదలకు దానం ధర్మాలు చేయాలి నరహత్యలు చేయరాదు అంటూ అనేక ప్రేమను పంచి మన మధ్యలో ఉంటూ తాను పడిన కష్టాలు అనుభవించిన శ్రమలను కల్వరి గిరి కొండపై అతికిరాతంగా సిలువ వేసి ప్రాణ త్యాగం చేసిన మనకై మరణించి మన పాపాలను క్షమించి మనలకు నిత్యం పరలోక రాజ్యానికి అధిపతి నేనున్నానంటూ మనకు అనేక గొప్ప వెలుగులను, అద్భుతాలను, రోగులను తాకి మంచి వ్యక్తులుగా మార్చి, గొప్ప విశేషాలను అద్భుతాలను సృష్టించిన ఒకే ఒక వ్యక్తి ఆయనే యేసుక్రీస్తు అని అన్నారు, అనంతరం



కల్లూరు విచారణ పరిధిలోని 10 గ్రామాల ప్రజలకు మహా అన్న ప్రసాదములను అందించారు అనంతరం సాయంత్రం 6 గంటల నుండి అంబేద్కర్ నగర్లోని పురవీధులలో పునీత చిన్నతరేజమ్మ స్వరూపాన్ని, మరియమాత స్వరూపాన్ని, భక్తులు భారీ సంఖ్యలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర- తెలంగాణ రాష్ట్రాల కౌన్సిలర్ రెవ. ఫా. ధనరాజ్, కల్లూరు సహాయ గురువులు రెవరెండ్ ఫాదర్ విజయ్, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ ఆనంద్, రెవరెండ్ ఫాదర్ ఫ్రాన్సిస్, రెవరెండ్ ఫాదర్ మ్యారియో, రెవరెండ్ ఫాదర్ రాజు, రెవరెండ్ ఫాదర్ మనోజ్, కల్లూరు విచారణ ప్యారిస్ కమిటీ, ఉపదేశకులు, 10 గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిఈ నెల 15-11-2025న ప్రత్యేక లోక్ అదాలత్

సంగారెడ్డి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక్) ప్రతినిధి

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారు ఈ రోజు జిల్లా కోర్ట్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది ఈ నెల 15-11-2025న జరగబోయే ప్రత్యేక లోకఅదాలత్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, సమన్వయ చర్యలు మరియు కేసుల గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశానికి గౌరవనీయ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి-కమ్-చైర్‌పర్సన్, జిల్లా న్యాయ సేవా అధికారం శ్రీమతి జి. భవాని చంద్ర గారు అధ్యక్షత వహించగా, జిల్లా న్యాయ సేవా అధికారి కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు కూడా పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రతినిధులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు లైజన్ అధికారులు మరియు జిల్లా న్యాయ సేవా అధికార సిబ్బంది పాల్గొన్నారు. గౌరవనీయ చైర్‌పర్సన్ గారు మాట్లాడుతూ, లోకఅదాలత్ ప్రజలకు వేగవంతమైన, తక్కువ వ్యయంతో మరియు సయోధ్య పద్ధతిలో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు శాంతియుత పరిష్కారం లభించడం లోకఅదాలత్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీసు శాఖ సహకారం వల్ల సమాజంలో న్యాయ అవగాహన పెరిగి, వివాదాలు సయోధ్య పద్ధతిలో పరిష్కారం పొందుతాయని గమనించారు. గౌరవనీయ చైర్‌పర్సన్ గారు పోలీసు అధికారులకు సూచిస్తూ, ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సయోధ్య సాధ్యమైన కేసులను ముందుగానే గుర్తించి వాటి జాబితాలు సిద్ధం చేయాలని, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్




కేసులు, చిన్నపాటి వివాదాలు, కుటుంబ సంబంధిత మరియు మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులను ప్రాధాన్యతగా గుర్తించాలని అన్నారు. మహిళా, కుటుంబ, పొరుగు లేదా సామాజిక వివాదాల విషయంలో ముందుగా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం సాధ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, లైజన్ అధికారి సమన్వయ బిందువుగా వ్యవహరించి కేసుల వివరాలు, పక్షాల సమాచారం మరియు కేసు స్థితి గురించి కోర్టు మరియు న్యాయ సేవా అధికారికి తక్షణం తెలియజేయాలని సూచించారు. ప్రజలకు లోకఅదాలత్ సౌకర్యాలు, ప్రయోజనాలు మరియు సయోధ్య ద్వారా లభించే న్యాయం గురించి అవగాహన కల్పించడం పోలీసు శాఖ బాధ్యత అని ఆమె గుర్తు చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను లోకఅదాలత్‌లో తమ కేసులు పరిష్కరించుకోవడానికి ప్రోత్సహించాలని అన్నారు. చైర్‌పర్సన్ గారు పోలీసు శాఖ సహకారం లేకుండా లోకఅదాలత్ విజయవంతం కాదని స్పష్టం చేశారు. అందువల్ల అన్ని స్థాయిలలో సమన్వయం, క్రమశిక్షణ మరియు ప్రజా ప్రయోజనం దృష్ట్యా కృషి చేయడం అత్యవసరమని తెలిపారు. ఆమె ప్రత్యేక లోకఅదాలత్‌లో చెక్కు బౌన్స్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, పెండింగ్ సివిల్ సూట్లు, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్



కేసులు, బ్యాంకు రికవరీ మరియు ఇతర సయోధ్య సాధ్యమైన కేసులను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వివరించారు. గౌరవనీయ చైర్‌పర్సన్ గారు పోలీసు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి కేసు సయోధ్య ద్వారా పరిష్కారం పొందితే అది రెండు పక్షాలకూ లాభదాయకం అవుతుందని, ప్రజల న్యాయ సమస్యలను కోర్టు వరకు రాకుండానే శాంతియుత పద్ధతిలో పరిష్కరించడం ద్వారా సమాజంలో న్యాయం మరియు నమ్మకం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక లోకఅదాలత్ విజయవంతం కావడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులు గరిష్టంగా సయోధ్య సాధ్యమైన కేసులను గుర్తించి లోకఅదాలత్‌కు పంపించేందుకు మరియు ప్రజా అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా గౌరవనీయ చైర్‌పర్సన్ గారు పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా న్యాయ సేవా అధికారం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ కేసులు లోకఅదాలత్‌లో సయోధ్య పద్ధతిలో పరిష్కరించుకోవాలనుకుంటే, జిల్లా న్యాయ సేవా అధికారం, సంగారెడ్డి కార్యాలయాన్ని లేదా సంబంధిత కోర్టు న్యాయ సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

# నవంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలించాలి

**- హై స్కూల్ ప్యానెల్ ఉపాధ్యాయ శిక్షణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక )

నవంబర్ 6 నుంచి ఉన్నత పాఠశాలలో విద్యాబోధన పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల , జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన హై స్కూల్ ఉపాధ్యాయ ప్యానల్ మెంబెర్స్ శిక్షణ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతులను పరిశీలించేందుకు 30 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నవంబర్ 6 నుంచి జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను 30 మంది ఉపాధ్యాయులు తనిఖీ చేసి తరగతి గదులలో బోధన పద్ధతులను పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందని, ఆ నివేదిక ఆధారంగా ఉన్నత తరగతులలో బోధన అంశాల పట్ల ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి పిఎం షేక్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు

**-గజమాలతో సత్కరించిన అభిమానులు**

**-మాజీ యం పి టి సి మద్ది మధు సూదన్ రెడ్డి**



మోతె నవంబర్1 తెలంగాణ పత్రిక

శనివారం మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్ గ్రామంలో సీనియర్ అడ్వకేట్ పొదిల ప్రదీప్ కుమార్ నివాసంలో అభిమానులు గజమాలతో ఘనంగా సత్కరించి కేక్ కటింగ్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరిపినారు ఈ యొక్క కార్యక్రమంలో ఉదయ్ , సామ ప్రభాకర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి , మాజీ సర్పంచ్ మూడు కృష్ణ , కోలా రవీందర్ గౌడ్ , బొడ్డు వెంకట్ , కోల రవి , శ్రీ లక్ష్మీ ప్రసన్న ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రొప్రైటర్ బుర్రాజు మల్లయ్య యాదవ్ , గణేష్ హోటల్ ప్రోపరేటర్ రాఖి , మాజీ సర్పంచ్ మామిడి నాగార్జున స్వాతి , బత్తిని కనకయ్య గౌడ్ , గుండాల సైదులు యాదవ్ , పాలకూరి సైదులు గౌడ్ , ఎల్లా చారి , మండల నాయకులు , గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎస్ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత



కామారెడ్డి, నవంబర్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బీబీపేట మండలంజనగామ గ్రామానికి చెందిన చాకలి భూమయ్య ఆరోగ్యం బాగోలేక చనిపోవడముతో వారి ఖర్మ కండల నిమిత్తం వారి కిటుంబానికి సుభాష్ రెడ్డిఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎస్సార్ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడ బిడ్డలను ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

మోతె నవంబర్ 1తెలంగాణ పత్రిక



ప్రతి పేదింటి ఆడ బిడ్డలను ఆదుకోవడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం మని కోదాడ శాసనసభ్యులు నల్లమాద పద్మావతి రెడ్డి అన్నారు శనివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మోతె మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు 11లక్షల 25వేల రూపాయల కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందించడం జరిగిందని చెప్పారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ యం వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , మాజీ జడ్పి టీసి పందిళ్ళ పల్లి పుల్లారావు , కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ ముది రెడ్డి మధు సూధన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ పులి ఈదయ్య , సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వ పల్లి గణేష్ , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ యువ నాయకుడి జన్మదిన వేడుకలు



ఊరుకొండ నవంబర్ 01 (తెలంగాణ పత్రిక)

శనివారం రోజు హైదరాబాద్లో బీజేపీ యువనాయకులు ఊరుకొండ మండలానికి చెందిన బోల్గం దివాకర్ గౌడ్ జన్మదిన సందర్భంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నివాసంలో మర్యాదా పూర్వకంగా కలిసిసారు. అనంతరం మంత్రి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర మంత్రి సమక్షంలో వారి ప్రోత్సాహం ఎప్పటికీ మరిచిపోలేనిది అని బోల్గం దివాకర్ గౌడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు రాజశేఖర్,అరవింద్ గౌడ్,శ్రీకాంత్,శివ,హరీష్ ఉన్నారు.

## పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించాలి

-మండల విద్యాధికారి యన్. శంకర్



సదాశివపేట,నవంబర్ 01,(తెలంగాణ పత్రిక )

సదాశివపేట మండలంలోని ఎంపీపీఎస్ ఆత్మకూరు పాఠశాలను మండల విద్యాధికారి ఎన్ శంకర్ ఆకస్మికంగా తనికి చేయడం జరిగింది.. మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రుచికరమైన మరియు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనంను తయారు చేయాలని, మధ్యాహ్న భోజనం అందించే కార్మికులు శుభ్రతతో ఉండాలని. స్కూలు ఆవరణం పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని అదేవిధంగా స్కూలు ఆవరణలో ఎలాంటి మొరికి గుంటలు నీటి గుంటలు ఉండకుండా శుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని హెచ్ఎం పాఠశాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది. పాఠశాలలోని విద్యార్థులకు పక్షాన సామర్థ్యాన్ని పరీక్షించడం జరిగింది.

## పదవి విరమణ పొందిన టెలికం ఉద్యోగిని జి కృష్ణ బాయికి వరి కుటుంబం నేపథ్యం దృశ్య టెలికం ట్రాన్స్కో ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

-టిజి. ట్రాన్స్కో, ఓ.యం.సి సర్కిల్, విద్యుత్ ఉద్యోగులు ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన వారికి ఘన సన్మానం

(తెలంగాణ పత్రిక నవంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





టీజీ ట్రాన్స్కో ఖమ్మం సర్కిల్ నందు వివిధ హోదాలో పనిచేసిన అధికారులు ఏడీలు పిల్లి ప్రసాద్ , ఆర్ మార్టిన్ మరియు పిఓ వెంకటేశ్వర్లు ల రిటైర్మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతకాలం తమ సర్వీస్ లో తమకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా గత నెలలో పదవి విరమణ పొందిన టెలికం ఉద్యోగిని జి కృష్ణ బాయికి వరి కుటుంబం నేపథ్యం దృశ్య టెలికం ట్రాన్స్కో ఏడిఇగా పనిచేస్తున్న బి బాబు నాయక్ ప్రేరణతో ట్రాన్స్కో నందు పనిచేస్తున్న ఉద్యోగస్తులందరూ కలిసి తమ వంతుగా మొత్తం ఐదు లక్షల రెండు వేల ఐదు వందల ఏడు ( 5,02,507) రూపాయలను చెక్కు రూపంలో రిటైర్డ్ సిఈ జి పుల్లయ్య చేతుల మీదుగా అందజేయడం జరిగింది . ఇందులో ఏడిఈ బాబు నాయక్ ఒక్కరే తమ వంతుగా ఒక్క లక్ష (1,00,000) రూపాయలను ఇవ్వడం అభినందించ తగిన విషయమన్నారు . ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ రాంబాబు , డీఈలు కృష్ణారావు , దాసు , స్వామి , నాగరత్నం మేడం మరియు ఇతర ట్రాన్స్కో ఉద్యోగులు పాల్గొన్నారు .

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 01 (తెలంగాణ పత్రిక)







.ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పేర్కొన్నా రు. శనివారం పెద్దపల్లి జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐ.టి.ఐ.కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిదిగా హాజరైయారు. అనంతరం వారు మాట్లాడుతూ. బాలల హక్కులు, బాల్య వివాహాల నిరోధం, ర్యాగింగ్ నిరోధక చట్టాలు, వంటి అంశాలపై అవగాహన కల్పించారు.పుట్టుక నుంచి మరణం వరకు చట్టాలు కలిగి ఉన్నాయన్నారు. మహిళల పట్ల ప్రతి ఒక్కరు గౌరవం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవా లన్నారు. చదువుకునే వయస్సులో చెడు వ్యసనాలకు అలవాటు పడి కేసుల బారిన పడవద్దని సూచించారు. మహిళల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని, వాటి గురించి తెలుసుకోవాలన్నారు. ఆకతాయిలు ఎవరైనా మహిళలను, బాలికల ను వేధిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. మహిళా రక్షణ చట్టాలు, లైంగిక వేధింపుల నిరోధక చట్టాలతో పాటు, పోక్సో చట్టం గురించి వివరించారు. ఉచిత న్యాయ సేవలు, పేద, బలహీన వర్గాల ప్రజలు ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, న్యాయ సేవలు ఎక్కడ అందుబాటులో ఉంటాయో వివరంగా తెలిపారు.యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకొవద్దన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ,ఎవైనా న్యాయ సలహాలు కావాలంటే 15100 కి కాల్ చేయాలని ప్రతి న్యాయస్థానంలో ఉచిత న్యాయ సహాయం అందించడానికి న్యాయసేవాదికార సంస్థ అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరు దానిని సద్వినియోగం చేసుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నుచ్చు శ్రీనివాస్, ఎం.శరత్ కుమార్, ఆర్.ఝాన్సీ , టి.నరేష్ తదితరులు పాల్గొన్నారు .

# మెడికల్ షాప్ లలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ల తనిఖీల జాడ ఎక్కడ...?

-రోగులపై ధరల బాదుడే బాదుడు

-రోగుల ప్రాణాలతో చెలగాటం

-నామమాత్రంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ల తనిఖీలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 1





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ,డ్రగ్ కంట్రోల్ శాఖ నిర్లక్ష్యం తో మండలంలో మెడికల్ షాప్ నిర్వహకుల ఆగడాలు మితి మీరుతున్నాయి అనర్హులు షాపులను నిర్వహిస్తున్నారు.డాక్టర్ రాసిన చీటి ఉంటేనే మందులు ఇవ్వాలి అన్న నిబంధన ఉన్నా ఎవ్వరు పాటించడం లేదు.కొందరు షాపు యజమానులు వైద్యుల అవతారం ఎత్తి ఇంజెక్షన్లు,సెలైన్లు ఎక్కిస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడటంతో పాటు జేబులు నింపుకుంటున్నారు అవగాహన లేమితో ఒక మందు ఇయ్యాల్సిన చోట వేరే మందు ఇచ్చి జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత.పల్లెలలో ఎక్కువ శాతం ముసలివాళ్ళు జ్వరానికి, నొప్పులకు మెడికల్ షేపుల పై ఆధారపడి ఉంటారు.నిబంధనలకు విరుద్ధమే అయినా అర్హత ఉండి కాస్తో కూస్తో ఔషధ పరిజ్ఞానం ఉన్న వారు మందులు ఇస్తేనే ఏమి జరుగుతుందో అన్న భయం ఉన్నా,కనీస పరిజ్ఞానం లేని వారు రోగులకు చికిత్స అందించడం,మందులు ఇవ్వడం ఎంత ప్రమాదకరమో అందరికీ తెలుసు. మండలంలో మందుల షాపులలో ఇంత జరుగుతున్నా సంభందిత అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం, ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మెడికల్ షాప్ నిర్వహకులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి







-ఒడితల ప్రణవ్.

-బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్

-పాడి పంటలతో గ్రామం విరసిల్లాలి

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( నవంబర్ 1)

గ్రామ దేవతలుగా కొలుచుకొనే భూలక్ష్మి,మహాలక్ష్మి, బొడ్రాయిని ప్రతిష్ఠించడం వలనా గ్రామంలో ఎలాంటి ఆటంకాలు రావనేది మన నమ్మకం బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.కమలాపూర్ మండలం పరధిలోని జోజునూరు పల్లె గ్రామంలో శ్రీ అభ్యయా జనేయస్వామి సాహిత గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవము భూలక్ష్మి, మహలక్ష్మి, బొడ్రాయి, సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రణవ్ కు ఘనస్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని శ్రీ అభ్యయాజనేయస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమపూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని,గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు.శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు.ప్రతిష్ఠ మహోత్సవానికి తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు, కమలాపూర్ మండల నాయకులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

-స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లు విద్యార్థుల హక్కు

-ఎస్ఎఫ్ఐ జిల్లా ఎర్రోళ్ల మహేష్

-ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేయడం జరిగింది.





తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం ( నవంబర్ 1)

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ విద్యార్థుల పైన ఎందుకు లేదని వారు అన్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మీ పిల్లలకు ఉన్నతమైన చదువులను అందిస్తానని హామీలు ఇస్తూ ,ప్రస్తుతం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు ఎందుకు ఇవ్వడంలేదని అన్నారు. అధికారంలోకి రావడం కోసం మాయమాటలు చెబుతున్నారు ఉప ఎన్నిక పైన ఉన్న శ్రద్ధ ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల పైన ఎందుకు లేదు,స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్లు పైన ఆధారపడి చదివె విద్యార్థులు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా ? కళాశాలలకు విద్యార్థులు వెళ్లి సర్టిఫికెట్లు ఇవ్వమని అడిగితే రియంబర్స్మెంట్ మీరే కట్టాలని వేధిస్తున్న పరిస్థితి యాజమాన్యాలు వ్యవహరిస్తున్నారు.దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్తు రోడ్ల పైన పడుతున్న పరిస్థితి. విద్యార్థులు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకపోవడం ద్వారానే రోడ్ల మీదికి వచ్చి అనేక ఆందోళనలో పోరాటాలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అణచివేసే కుట్ర పన్నుతుంది తప్ప విద్యార్థుల సమస్యని పరిష్కరించడంలో ఏమాత్రం కూడా ముందుకు పోవడం లేదని వారు ఆరోపించారు, గత ప్రభుత్వం చేసిన తప్పునే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారసత్వంగా ముందుకు తీసుకు వెళ్తూ విద్యార్థుల జీవితాలను చిక్కుల్లో పెట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భిక్షాటన చేస్తూ ఉంటే ప్రజలు సంపూర్ణంగా మాకు మద్దతు తెలియజేస్తూ మీ పోరాటాల్లో మేము కూడా భాగస్వామ్యం అవుతామని విద్యార్థులకు నాయకులకు ధైర్యం చెబుతూ పోరాటాలను కొనసాగివ్వాలని ప్రజలు భారీ సంఖ్యలో ఈరోజు చేపట్టిన భిక్షతలలో తెలియజేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా మంత్రిగా దామోదర్ రాజనర్సింహ గారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి మంత్రి గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు వారి చదువులకు దూరం అవుతున్న సంగతి వారికి ప్రత్యక్షంగా తెలుసు దీన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లే విధంగా మంత్రులు పనిచేయాలని ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు దీనిపైన నిర్ణయం తీసుకొని విద్యార్థులకు రావాల్సిన బకాయిలను విడుదల చేసే విధంగా వారు. పని చేయాలని ఆకాంక్షించారు. లేనియెడల 4వ తేదీ రోజున మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గొల్ల శంకర్,ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు,శ్రీనివాస్ , నర్సింహులు, రాజు,రాకేష్, సందేశ్, నాయకురాలు, మమత , కవిత, అనిత, మల్లేశ్వరీ, అఖిల్, నవనీత, తదితరులు పాల్గొన్నారు...

# 42% బిసి రిజర్వేషన్ల సాధనకై బిసి కులాల ప్రజలు ఉద్యమించాలి

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్**

కామారెడ్డి ,నవంబర్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% బిసి రిజర్వేషన్ల సాధనకై బిసి కులాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర సాధన తరహాలో గ్రామ స్థాయిలో ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ పిలుపునిచ్చారు. ఈరోజు హైదరాబాద్ నల్లకుంట లోగల బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిసి కులాల ప్రజలు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో తమ జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమించడంతో బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్, టిడిపి, వైసిపి తదితర ఆధిపత్య కులాల యాజమాన్యం లోని అన్ని రాజకీయ పార్టీలు తాము కూడా బిసి కులాల ప్రజల పోరాటాలకు మద్దతుగా నిలుస్తున్నట్లు రాజకీయ లబ్ధి కోసం ఉద్యమాలను పక్కదారి పట్టించే కుట్రలు చేస్తున్నాయని దండి వెంకట్ ఆరోపించారు. తెలంగాణలో 42% రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు ఇస్తున్నట్లు చెప్పె బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు పార్లమెంట్ సమావేశాల్లో చట్టం చేయాలని ఎందుకు పార్లమెంట్ లో డిమాండ్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. బిసి కులాల ప్రజలు తమ తమ కులాల వారిగా తమ జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాజకీయ పోరాటం చేయాలని దండి వెంకట్ పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఔట్ సోర్సింగ్ వ్యవస్థలో విధులు నిర్వహిస్తున్న బహుజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఎల్ పి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్, బిఎల్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు, ఉపాధ్యక్షురాలు సబ్బని లత, రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్ల సాయి కృష్ణ, ఎలమినేటి శ్రీశైలం, రాష్ట్ర కోశాధికారి మారోజు సునీల్ కుమార్, నిజామాబాద్, కామారెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా, నాగర్ కర్నూల్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాల పార్టీ కన్వీనర్ లు వై.అనిల్ కుమార్, ప్రవీణ్,టి.సంజయ్, దబ్బెట ఆనంద్, ఎన్. ఎల్లయ్య, బి. జగదీష్, ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలిగించని చోట మద్యం షాపులను ఏర్పాటు చేయాలి

కామారెడ్డి, నవంబర్ 1, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో ఈ సంవత్సరం ఏర్పాటు చేయబడే మద్యం షాపులను ప్రస్తుతం ఉన్న చోటు నుండి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలిగించని చోటుకు తరలించాలని దోమకొండ గ్రామ పౌరుడు ఎరువ వేణుమాధవ్ వినతిపత్రం ఎక్సైజ్ సీఐ స్థానిక మండల తాసిల్దార్ కు ఆయన అందజేశారు ఈ విషయమై ఇరువురు ప్రభుత్వ అధికారులు సానుకూలంగా స్పందించారు. బిబిపేట రోడ్లో ఒకే దగ్గర పక్కపక్కనే వైన్ షాపులు ఉండటం వలన మద్యం కొనుగోలుదారులు షాపుకు వచ్చినప్పుడు వాహనాలు మద్యం షాప్ ముందు పెడుతూ ఉండడంతో బండ్లు రోడ్డు దాటి బయటకు వస్తున్నందున రోడ్డు వెంట అటువైపు వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుచున్నారు ఈ విషయం అందరికీ తెలిసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు వాక్యాన్ని స్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని వాహనదారులు రాకపో కలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గ్రామ యువకులు గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలు..

**-రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్‌లు విడుదల చేయాలి**

**-వేములవాడలో భిక్షాటన కార్యక్రమం**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్01, తెలంగాణ పత్రిక




రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్‌లు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం వేములవాడలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద విద్యార్థులు, నాయకులు పాల్గొని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో విద్యార్థులకు హామీలు ఇస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఆ హామీలను మరిచిపోయింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సమస్యలపై ఎందుకు చూపడం లేదో? అని ప్రశ్నించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు స్కాలర్షిప్‌లు, రీయింబర్స్మెంట్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని, ఇవి ఆగిపోవడంతో వారు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు .కళాశాలల యాజమాన్యాలు రీయిం బర్స్మెంట్ బకాయిలను విద్యార్థుల నుంచే వసూలు చేస్తున్నాయని, ఇది వారి భవిష్యత్తును రోడ్లమీదకు నెట్టేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం లానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా వారసత్వంగా తప్పుల ను కొనసాగి స్తోంది అని ప్రశాంత్ విమర్శించా రు .భిక్షాటనలో పాల్గొన్న ప్రజలు కూడా విద్యార్థుల పోరాటానికి మద్దతు తెలుపుతూ విద్యార్థుల హక్కుల కోసం మేమూ మీతో ఉన్నాంఅని ధైర్యం ఇచ్చారు అని అన్నారు . ప్రభుత్వం తక్షణమే స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా ప్రాతినిధ్యం వహిస్తు న్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కడారి శివ, నాయకులు సాయికుమార్, నందిని, నాగరాణి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానాలు పుణ్య కార్యాలు

**-ఆధ్యాత్మికత కు ప్రతీక కార్తీక మాసం**

**-అయ్యప్ప మాల ధారణలతో ఆధ్యాత్మికత ,ఆరోగ్యం ,సత్ప్రవర్తన**

**-అయ్యప్ప స్వాముల దీక్షలు విజయ వంతం కావాలి**

**-కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణా రావు**

కోదాడ : నవంబర్ 01(తెలంగాణ పత్రిక)



అయ్యప్ప స్వాములకు అన్నదానాలు పుణ్య కార్యాలు అనీ కోదాడ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణా రావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని గోపి రెడ్డి నగర్ లో వారి నివాసం లో కృష్ణా రావు దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావెళ్ల కృష్ణా రావు మాట్లాడుతూ ఆధ్యాత్మికత కు ప్రతీక కార్తీక మాసం అన్నారు.అయ్యప్ప మాల ధారణలతో ఆధ్యాత్మికత , ఆరోగ్యం ,సత్ప్రవర్తన కలుగుతుందన్నారు.సమాజ శ్రేయస్సు కోసం అధ్యాత్మిక కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. అయ్యప్ప స్వామి దీవెనల తో స్వాములందరి దీక్ష లు విజయ వంతం కావాలన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం వుంటుందన్నారు. కాగా కృష్ణారావు దంపతులు స్వాములకు పండ్లు ఫలాలు అందజేసి పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు స్వాములు ఉన్నారు.

# వరద తాకిడీ ప్రాంతాల్లో వైద్య బృందాల పర్యటన

**-ఇంటింటికీ తిరిగి జ్వర ఇతర వ్యాధుల వివరాలు సేకరణ**

నవంబర్ 1 ఖమ్మం నగరం (తెలంగాణ పత్రిక)





ఖమ్మం నగరం. ఇటీవల వచ్చిన వర్షాలకు వచ్చిన వరద తాకిడికి గురైన ప్రాంతాల్లో వెంకటేశ్వరనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది పర్యటించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యధికారి ఆదేశాల మేరకు వరద తాకిడీకి గురైన బొక్కలగడ్డ ప్రాంతాంలో సర్వేనిర్వహించారు. నీటిద్వారా సంక్రమించే వ్యాదుల వివరాలు తెలియజేస్తూ జలుబు జ్వరం వళ్ళునొప్పులు ఇతర లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వారికి అవసరమైన మందులు అందజేశారు. అలాగే అర్బన్ మలేరియా సిబ్బంది లార్వా ప్రబలకుండా ముందుజగ్రత్తగా యాంటీ లార్వా స్ప్రెయింగ్ (తీమోఫాస్) నిర్వహించారు. అలాగే డీవాటారింగ్, బ్లీచింగ్ చల్లించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. వరద తగ్గిన తర్వాత ప్రబలే వ్యాధులపట్ల ప్రజలకు అవగాహనా కలిగించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ నాగమణి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సుపర్వైజర్లు జడ్ ఎస్ జయపాల్, మన్నన్, చావా రజినీ, సిబ్బంది శిరీష, శారద, రహీంబి, ప్రసన్న, కావ్య యుఎంఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాలతో వరద తాకిడి ప్రాంతాల్లో వైద్యశిబిరాలు వైద్యాధికారి నాగమణి మున్నేరు వరద తాకిడికి గురైన ప్రాంతాల్లో నిరంతరంగా వైద్యసిబ్బంది పర్యటిస్తున్నారని యుపి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే జరుగుతుందన్నారు. కాల్వవద్దు, జూబ్లీపుర, బొక్కలగడ్డ తదితర ప్రాంతాల్లో సిబ్బంది రెండు రోజులుగా సర్వే రోగుల వివరాలు సేకరించేందుకు ఇంటింటి సర్వే చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే వరద ప్రారంభమైన రోజునుండే నాయబజార్ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటుచేసి నిత్యం సుమారు 2 వందల మందికి ఆరోగ్య సేవలు అందించామని చెప్పారు. ఈ ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఐఏఎస్, జిల్లా వైద్యధికారి డాక్టర్ కళావతీబాయ్, డిప్యూటీ డి ఎంహెచ్ఓ డాక్టర్ చందూనాయక్ లు వరద ప్రాంతంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. వరద తగ్గిన తర్వాత వచ్చే జ్వరాలు.జలుబు నొప్పులు ఇతర వ్యాధులు.వరద ప్రాంతాల్లో సోకే వ్యాధులను గుర్తించి.వారికి తెలిజేస్తూ అవగాహనా కలిపిస్తున్నట్టు వివరించారు బొక్కలగడ్డ, జూబ్లీపుర ఇతర ప్రాంతాల్లో శిబిరలు నిర్వహిస్తున్నామని అలాగే సిబ్బందికి ప్రజలు రాజకీయ రాజకీయేతర స్వచ్ఛంద సంస్థల నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భద్రతలకు విఘాతం కల్గించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు..

**-సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ**



సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్01, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గించి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ముగ్గురు వ్యక్తులపై పట్టణ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి, వారిని రిమాండ్‌కు తరలించినట్లు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ వెల్లడించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ మాట్లాడుతూ.. పట్టణంలోని సుందరయ్య నగర్, సిక్కువాడకు చెందిన ముగ్గురు వ్యక్తులు – బుర్వాని నరసింగ్ ఏ బుర్వాని నరసింహ సింగ్ (39 సం), రాజేష్ సింగ్ (32 సం), బురాని గోపాల్ సింగ్ (51 సం) లు తల్వార్లతో (పెద్ద కత్తులతో) రోడ్డు మీదికి వచ్చి భయంకరంగా అరుస్తూ, వారిలో వారు ఒకరిపై ఒకరు దాడి చేసుకుంటూ చుట్టూపక్కల ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. ఈ ఘటన ప్రజా శాంతికి తీవ్ర భంగం కల్గించింది.సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి, ఆ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి మూడు తల్వార్లను స్వాదీనం చేసుకున్నారు. ప్రజా శాంతికి భంగం కల్గించినందుకుగాను వారిపై కేసు నమోదు చేసి, ఈ రోజు రిమాండ్‌కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# ప్రమోద్ ను హత్య చేయడం దుర్మార్గం.

**– రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**



దుబ్బాక, నవంబర్ 01(తెలంగాణ పత్రిక):

పోలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను రౌడిషిటర్, దొంగ రియాజ్ హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. నిజామాబాద్ లో స్థిరపడ్డ మిరుదొడ్డి మండలం పెద్దచెప్యాల గ్రామానికి చెందిన తహశీల్దార్ స్వర్గీయ నర్సింలు కుమారుడు దొంగ చేతిలో హత్యకు గురైన దళితుడైన పోలిస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని శనివారం నాడు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించి, ప్రమోద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రజా సేవలో ఉన్న పొలీస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను హత్య చేయడం బాధకరమన్నారు. ప్రమోద్ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. మనో ధైర్యంతో వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, దళిత నేత సాయిలు, పాతూరి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లనే ధాన్యం విక్రయించాలి

**– దుబ్బాక డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య.**

దుబ్బాక, నవంబర్01(తెలంగాణ పత్రిక):



రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని దుబ్బాక డివిజన్ ఏడిఏ కాంపాటి మల్లయ్య సూచించారు. తొగుట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పిఎసిఎస్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా దుబ్బాక డివిజన్ ఏడిఏ మల్లయ్య మాట్లాడుతూ వరి ధాన్యాన్ని తేమ శాతం 17% లోపు ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా వాతావరణం వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ధాన్యాన్ని వర్షంలో తడవకుండా జాగ్రత్త పడాలన్నారు. వరి గ్రేడ్ ఏ రకమునకు ఒక క్వింటాలుకు మద్దతు ధర 2389 రూపాయలు, మొక్కజొన్న పంటకు మద్దతు ధర 2400 రూపాయలు, మొక్కజొన్న తేమశాతం 14 లోపు ఉండేటట్లు ధాన్యాన్ని శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని తెలిపారు. క్రాప్ బుకింగ్ ఆన్లైన్ ఎంట్రీలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, వ్యవసాయ అధికారిని గాని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు రాజేష్, శ్రీ సాయి కుమార్, పిఏసియస్ సి. ఇ. ఓ గంగా రెడ్డి, ఐకెపి సెంటర్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**-బిజెపి పార్టీ జిల్లా నాయకులు, జల్లారపు శ్రీనివాస్**



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 1 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుంచుపల్లి మండల కేంద్రంలోని, గరిపేట గ్రామపంచాయతీ నందు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ దేశంలో ఉంటూ ఈ దేశ సైనికులను వారి త్యాగాలను, అవమానపరుస్తూ చేసిన వ్యాఖ్యలతో నిరసనగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సుజాతనగర్ మండలం గరిపేటలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా నాయకులు జల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఒక్క సీటు గెలవడం కోసం ప్రజలలో ఉన్న ఐక్యతను దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నాడు వెంటనే ముఖ్యమంత్రి పై దేశద్రోహ కేసు నమోదు చేసి ముఖ్యమంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని రాష్ట్ర గవర్నర్ కి,భారతదేశ రాష్ట్రపతికి ఈ విషయాన్ని చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ దేశ పౌరులందరూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర నాలుగు కోట్ల మంది ప్రజలు రాష్ట్రపతికి చేరే విధంగా నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకన్న యాదవ్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్,జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి సలీం,కాసర్ల గోవిందా చారి,కనకరాజు, బండారు యాదగిరి,బడే రమేష్, పొనిగంటి రాజు, గొడుగు శ్రీధర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.?

## నవంబర్ 5 నుండి బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర

**-వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



మంచాల నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):-

ఈ నెల నవంబర్ 5 నుండి ప్రారంభమయ్యే ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర (బుగ్గజాతర) ఉత్సవాల సందర్భంగా అందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు.ఈ యొక్క కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,దేవాలయ కమిటీ సభ్యులు ఆరుట్ల మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి,గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ,మార లక్ష్మణ్,కంబాలపల్లి బుగ్గరాములు,కోరే బాబు,పాండాల శ్రీనివాస్,రావుల నాగరాజు,భాస్కర్,రైనా,ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి లో ఘనంగా సప్త నాగేంద్ర స్వామి ప్రతిష్టాపన వేడుకలు



సంగారెడ్డి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి.....

సంగారెడ్డి లోని మహబూబ్ సాగర్ చెరువు కట్ట పై ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో సప్త నాగేంద్ర స్వామి నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీ మాధవానంద స్వామి వారి కమల మూలచే ప్రతిష్ట గావించబడిన శ్రీ సప్త సంతాన నాగేశ్వర స్వామి విగ్రహానికి అందరూ ప్రతిరోజు పూజలు చేసుకుంటూ విశేషంగా అసలేష నక్షత్రం రోజు విశిష్ట పూజలు నిర్వహించాలని తెలిపారు. 27 సార్లు సప్త సంతాన నాగేశ్వర స్వామియే నమః జవాబు ఇంటి వద్ద చేసుకుని ఈ స్వామికి తొమ్మిది సార్లు ప్రదక్షిణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా శ్రీ తోపాజి అనంత కిషన్ దంపతులు ప్రతిరోజూ పూజలు చేస్తూ శ్రీ మడేల్ మహారాజ్ పూజలు కూడా చేస్తూ విద్యాపీఠం ప్రతినిధిగా ఇక్కడ పూజా గావించబడడానికి శ్రీ మాధవ నంద స్వామి ఆదేశించారు.

## మాటమీద నిలబడే వ్యక్తి రాహుల్ గాంధీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి...

టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డి లో శనివారం మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ మాట మీద నిలబడే వ్యక్తి అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ 300 సీట్లు గెలిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఆలోచించి బిజెపి ప్రభుత్వం ఫలానా పనిచేసినమని తెలుపాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ వారు ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేశారు ప్రతి బూర్లో ఒక బ్యాంకు మరి బిజెపి వారు చేసింది ఏమీ లేదు, అలాగే రాహుల్ గాంధీ గారు సాఫ్ట్వేర్ మార్చి నిరంతరం సేవలందించేలా చేశారు మరి బిజెపి ఏం చేసిందని ఆయన సూటి ప్రశ్న అడిగాడు. ప్రజలందరూ చైతన్యవంతులు కావాలి మత రాజకీయాలకు మారిపోవద్దు అని ఆయన నిజానికి ఏ మతం వారైనా నచ్చినపాటికి



ఎంచుకోవాలని సూచించారు. తెలంగాణలో మనము కనీసం 30 సీట్లు గెలిపించుకుంటే రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి అవుతారని ఆయన సూచించారు. కాంగ్రెస్కు ఉన్న చరిత్ర ఏ పార్టీకి లేదని ఆయన పార్టీలను విమర్శించారు ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఉన్నప్పుడు భారతదేశాన్ని శాసించే విధంగా ప్రధానమంత్రి చేశారని ఆయన కాంగ్రెస్ పార్టీని పొగిడారు. బిజెపి ప్రభుత్వం రైతులకు ఒక పని చేసిన మని చెప్పమనండి లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు గాని ,రైతులకు గాని, మాట ఇస్తే నిలబడే వ్యక్తి రాహుల్ గాంధీ కుటుంబమని ఆయన తెలిపారు ప్రజలు చైతన్య వంతులు అయి కాంగ్రెస్ను గెలిపించి ప్రయత్నం చేయాలని ప్రజలు కూడా తెలుసుకోవాలని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఆయన తెలిపారు. అందుకే తెలంగాణ బిజెపి ప్రభుత్వం సిస్ బ్యాంకు నుంచి నల్లధనం తెచ్చి ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షలు రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని నరేంద్ర మోడీని ఎందుకు నిలదీయడం లేదని ప్రశ్నించారు. ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు బిజెపి వారికి ఉండయని ఆయన మండిపడ్డారు. మా యొక్క లక్ష్యం రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యమని మీడియా ముందు తెలిపారు.

## త్రివేణి విద్యా సంస్థ డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి జన్మదిన వేడుకలు

**- వేడుకల్లో రైతుల సహాయార్థం (1,00016)రూ లక్షా పదహారు రూపాయల సేకరణ.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 01.

శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ త్రివేణి విద్యాసంస్థల గౌరవ డైరెక్టర్ మరియు ఆధ్యాత్మిక వేత్త డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరిగాయి.రైతుల సహాయార్థం ప్రత్యేక కార్యక్రమంగా త్రివేణి కుటుంబం మొత్తంగా ఒక లక్షా నూట పదహారు రూపాయల నిధులను సేకరించింది.ఈ మొత్తాన్ని త్వరలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు అందజేసి, రైతులకు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పర్యావరణ హితమైన వేడుక ప్రస్తుతం అయ్యప్ప



మాలలో ఉన్న డా. వీరేంద్ర చౌదరి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పుచ్చకాయతో చేసిన ప్రత్యేక కేక్ను కోసి వేడుకలను ప్రారంభించారు.డా. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, రైతులకు సహాయం చేయడం తమ విద్యాసంస్థ యొక్క సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని, ఈ సేవా యజ్ఞంలో



విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావడం గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ సెంట్రల్ టీమ్, జోనల్ టీమ్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డైరెక్టర్కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీనే

**- శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 01.

జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉప ఎన్నికలలో కచ్చితంగా గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీ నే అని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేసారు. ఉప ఎన్నికల ప్రచారం లో భాగంగా ఈరోజు 01/11/2025 న షేక్ పేట్ డివిజన్ షేక్ పేట్ గ్రామం లోని వివేకానంద నగర్ కాలనీ లో నిర్వహించిన ఇంటింటి ప్రచారం లో గౌరవ తెలంగాణ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ మరియు మెదక్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి మరియు ఎల్లారెడ్డి మాజీ



శాసనసభ్యులు సురేందర్ మరియు కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా తో కలిసి ప్రచారం చేయడం జరిగింది. ప్రచారం లో భాగంగా సాయిబాబా, సునీత గోపినాథ్ ని శాలువాతో



సత్కరించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితి లో లేరు. వాళ్ళు ఇచ్చిన 420 హామీలను ప్రశ్నిస్తూ ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ మంత్రులను సైతం ప్రశ్నిస్తూ వెనక్కి పంపిస్తున్నారు. కచ్చితంగా ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పి తీరుతారు.అడుగడుగునా జనాలు హారతులతో మా అభ్యర్థి ని స్వాగతం పలుకుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో తప్పకుండా ఎగురాబోయేది బిఆర్ఎస్ జెండా నే అని తెలియజేశారు.

## ప్రజలను మోసం చేసే పార్టీకి కాదు ప్రజల సంక్షేమానికై పనిచేసే పార్టీకి ఓటేయండి

**-సంక్షేమానికై బీజేపీ పార్టీని గెలిపించండి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 01.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా ఈ రోజు షేక్పేట్ డివిజన్లోని ద్వారక నగర్ ప్రాంతంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి , బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగా షేక్పేట్ గచ్చిబౌలి డివిజన్ల నాయకులు స్థానిక నేతలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసినది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పన్నెండేళ్లుగా ఇరు పార్టీలను నమ్మి ప్రజలు ఓటు వేసినా, నాయకులు మాత్రమే సంపన్నులై సుఖంగా ఉన్నారని, కానీ జూబ్లీహిల్స్ ప్రజలు మాత్రం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీలకు చరమగీతం పాడి, అభివృద్ధి చేయగలిగే మోదీ పాలనను జూబ్లీహిల్స్కు అందించేందుకు బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. నవంబర్ 11న జరగబోయే ఉప



ఎన్నికల్లో ప్రజల జీవితాలకు భరోసానిచ్చిన బీజేపీకి మద్దతు తెలుపుతూ,1వ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేసి శ్రీ లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ప్రజలతో మమేకమవుతూ సాగిన పాదయాత్రలో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు చేసిన మోసాలను,జూబ్లీహిల్స్ అభివృద్ధి పట్ల వాటి నిర్లక్ష్య ధోరణిని ప్రజలకు వివరించారు. జూబ్లీహిల్స్ నిజమైన అభివృద్ధి సాధించాలంటే ప్రజలకు అందుబాటులో ఉండే, సేవాభావంతో పనిచేసే అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని ఆయన కోరారు.బీజేపీ మాత్రమే ప్రజల సమస్యలను అర్థం



చేసుకొని వాటికి శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ అని గంగాధర్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్ను ముందుకు తీసుకువెళ్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించిందని, అదే మార్గంలో తెలంగాణ కూడా అభివృద్ధి చెందాలంటే ఈ ఉప ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్, షేక్పేట్ డివిజన్ అధ్యక్షులు రాకేష్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, స్వామి గౌడ్, నరేందర్ యాదవ్, దయాకర్, వరలక్ష్మి ధీరజ్, ఉదయ లక్ష్మి,రంజిత్ పూరి, సుమన్, శేఖర్, శ్యామ్ యాదవ్, సామ్రాట్ గౌడ్, దుర్గా రామ్, గోపాల్, రాహుల్, గణేష్ ముదిరాజ్, విజయ్, మహేష్ తదితర స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్లు, బూత్ ఇంచార్జ్లు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పిఎచ్ సి లో శిక్షణ పొందుతున్న నర్సింగ్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ మీకు కళాశాలలో నిర్దేశించిన అకడమిక్ మూల్యాంకనం ప్రకారం శిక్షణ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా శిక్షణ పొందాలని తెలిపారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఫీల్డ్ ఆఫీసర్ లు రోజు అటెండర్ రిజిస్టర్ లో సంతకం పెట్టాకె ఫీల్డ్ కి వెళ్ళేలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో స్టాఫ్ మరియు మౌలిక వసతులు కొరత ఉంటే డి ఎం అండ్ ఎచ్ ఓ సంప్రదించాలని, సమయ వేళలు పాటించాలని మెడిసిన్, పరికరాలు అందుబాటులో ఉంచుకుని ప్రజలకు ఓపికగా వైద్యం చేయాలని, విధులు సక్రమంగా నిర్వహించాలని..., లేనిహెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పెండింగ్ కేసులను లోక్ అదాలత్లో రాజీమార్గంలో పరిష్కరించుకోవాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆర్ఆర్. వరప్రసాద్**

కామారెడ్డి, నవంబర్ 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి ఆర్.వరప్రసాద్ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి కార్యదర్శి టి. నాగరాణి గారు తెలియజేయునది ఏమనగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి జిల్లా పరిధిలో ప్రత్యేక లోక్ అదాలత్ 15 నవంబర్ 2025 తేదీ న నిర్వహించబడుతుంది. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా జిల్లా పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించడానికి ప్రత్యేక అవకాశం కల్పించబడుతుంది. ఇరుపక్షాల మధ్య పరస్పర అంగీకారంతో వివాదాలను శాంతియుతంగా ముగించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కేసులు (చెక్కు బౌన్స్ కేసులు) పరస్పర అంగీకారంతో పరిష్కరించదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, వివాహ సంబంధిత కేసులు, రోడ్డు ప్రమాద పరిహార దావాలు , పెండింగ్ సివిల్ సూట్లు మరియు బ్యాంకులకు సంబంధించిన సివిల్ కేసులు వంటి వివిధ కేసులను పరిష్కరించడానికి అవకాశం ఉంటుంది. ఈ లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తమ వివాదాలను సత్వరంగా, సులభంగా మరియు తక్కువ వ్యయంతో పరిష్కరించుకునే సదవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో సఖ్యతా భావం పెంపొందించడం, న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తోంది అని తెలిపారు అందువల్ల, కామారెడ్డి జిల్లా పరిధిలో పెండింగ్‌లో ఉన్న సంబంధిత కేసుల పక్షాలు ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో పాల్గొని తమ కేసులను రాజీ తో పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి టి. నాగరాణి తెలిపారు. ప్రజలు తమ కేసుల గూర్చి జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యాలయాన్ని సంప్రదించడం ద్వారా ఈ స్పెషల్ లోక్ అదాలత్‌లో భాగస్వామ్యం కావచ్చు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం జిల్లా లో ని అన్ని కోర్టు భవనాల్లో లో నవంబర్ 15వ 2025 తేదీ ఉదయం 10:00 గంటల నుండి ప్రారంభమవుతుంది. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ కేసులను శాంతియుతంగా మరియు పరస్పర రాజీ తో పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కామారెడ్డి విజ్ఞప్తి చేస్తోంది.

# అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బిజెపి డిమాండ్

**-జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన బిజెపి నేతలు**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్01, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాలో అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరికొండ శ్రీనివాస్ మరియు పొన్నాల తిరుపతిరెడ్డి ఇవాళ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో వారు పేర్కొన్న విషయాల ప్రకారం, ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులు భారీగా నష్టపోయారని తెలిపారు. వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఉచితంగా టార్పాలిన్ కవర్లు పంపిణీ చేయాలని వారు కోరారు.అదేవిధంగా, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో తేమ శాతం నిబంధనలు లేకుండా వెంటనే కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తేనే రైతులకు నష్టం జరగకుండా చూడవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి, మేడిశెట్టి బాలయ్య, రాజు తదితర బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని, ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలని వారు అదనపు కలెక్టర్‌ను కోరారు.

# నవంబర్ 3 న ఏటూరు నాగారం ఐటిడిప ముట్టడిని జయప్రదం చేయండి

**-తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు, సనప కోటేశ్వరరావు**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ ఒకటి (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం కొత్తగూడెంలో గల గాజులరాజం బస్తి లో జరిగిన సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు మాట్లాడుతూ లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఆదివాసి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం మూడో తారీకు నాడు ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడిని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. లంబాడాలకు ఎస్టీ హోదాలో చట్టబద్ధత లేదని ఆదివాసీలకు అందాల్సిన ఉద్యోగాలు లంబాడీలు దోపిడి చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల కు అందాల్సిన సీట్లు గురుకులం,ఏకలవ్య మోడల్ స్కూల్, కాలేజీలో , సీట్లు రాకుండా లబడీలు చేస్తూ ఆదివాసీలకు అందాల్సిన విద్యా ,ఉపాధి అవకాశాలను,కొల్లగొడుతున్నారు.లంబాడి లను తోగిస్తేనే ఆదివాసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. లంబాడీల ను %ర్% జాబితా నుండి తొలగించే కార్యక్రమాలలో ఆదివాసీలు అందరూ వివిధ సంఘాల,నాయకులు ,విద్యార్థి,మహిళలు, మేధావులు,ఉద్యోగాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకులు దారబోయన రమేష్, సోయం కన్నరాజు జేఏసీ నాయకులు, బచ్చల వెంకటేశ్వర్లు ఖమ్మం జిల్లా అధ్యక్షులు, బట్టు కనకరాజు సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు, వర్ష నరసింహారావు.. అధ్యక్షులు),కొండ్రు రామకృష్ణ, కీసరి వెంకటేశ్వర్లు, సనప సురేష్ ,కొండ్రు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లకు ప్రత్యేకమైన నిధులు కేటాయించాలి

**-బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సంజయ్ తల్లారే డిమాండ్.**

తెలంగాణ పత్రిక : నవంబర్ 1.



నిజామాబాద్ జిల్లా సుభాష్ నగర్ లో గల జిల్లా కార్యాలయంలో. బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ( బీడీఎస్ఎఫ్ ) విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఒక ప్రత్యేక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సంజయ్ తల్లారే మాట్లాడుతూ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టలకు ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వాటి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని, సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలన్నిటి వెంటనే పరిష్కరించాలని అన్నారు. సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు పౌష్టికమైన భోజనాన్ని అందించాలని. పేద విద్యార్థులకు విద్యతోపాటు వసతి మంచి భోజనం అందించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాలు గురుకురాలు,ఆశ్రమ పాఠశాలలో, కస్తూర్బా గాంధీ పాఠశాలలో సమస్యలకు నిలయంగా మారాయ అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్న క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి అని, వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి అన్నారు. దశాబ్దాలుగా సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు మెరుగుపడకపోగా పాలకులు చిన్నచూపు కారణంగా దిగ జారుతున్నాయి అని, గత తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు ప్రత్యేకంగా గురుకులాల విద్యాలయాలు ఏర్పాటు చేయడంతో పాటు కొత్త సంక్షేమ వసతి గృహాలు మంజూరు చేసినప్పటికీ వాటిలో సౌకర్యాలు లేక చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టలకు ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే సంక్షేమ హాస్టలకు రావాల్సినటువంటి జూన్ నుండి ఇప్పటివరకు సుమారు ఆరు నెలల పాటు బిల్స్ రావాల్సి ఉందని వాటిని కూడా వెంటనే విడుదల చేయాలని హాస్టల్లో వార్డెన్ ల బాధలు తట్టుకోలేక అప్పుల పాలు అవుతున్నారని వెంటనే వారిని కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం అని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయి ఉన్న హాస్టల్ మిస్ చార్జీలు హాస్టల్ బిల్సులను వెంటనే విడుదల చేయాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా అందులో ఉన్న కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లాలు, నరేందర్, రాకేష్, మంగేష్, సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసుల సేవానిరతికి ప్రపంచ రికార్డు గౌరవం!

**-తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ.వ్యవస్థాపక చైర్మన్.పూట్కూరి శ్రీనివాస్ రెడ్డి**

కొడిమ్యాల నవంబర్ 01. తెలంగాణ దినపత్రిక.



?కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పూట్కూరి శ్రీనివాస్ రెడ్డి సేవానిరతికి దక్కిన ప్రపంచ రికార్డును ఆయన స్వగ్రామం కొడిమ్యాల మండల కేంద్రములోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి శనివారం ఉదయం 10.30 గంటలకు తీసుకొచ్చారు.?ఈ అరుదైన ప్రపంచ రికార్డును స్వామివారి సన్నిధిలో ఉంచి, ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు రమేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం, ప్రధాన అర్చకులు పూట్కూరి శ్రీనివాస్ రెడ్డి,కి వేద ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ ,స్థానిక ఎస్.ఐ. సౌదం సందీప్, స్థానిక ప్రముఖులు పాలకుర్తి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, కొండూరి సురేష్, చెన్న దేవేందర్, బూస గణేష్. పూట్కూరి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.పూట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సందర్భంగా తన స్వంత వూరి మిత్రులకు, స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు. తన స్వగ్రామ దేవాలయంలో రికార్డుకు పూజలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## చిలుకూరు లో యశోద ట్రస్ట్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ : నవంబర్ 01(తెలంగాణ పత్రిక)

గ్రామీణ ప్రాంతం చిలుకూరు లో కార్పొరేట్ స్థాయి వైద్య శాల ఏర్పాటు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం చిలుకూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన యశోద ట్రస్ట్ హాస్పిటల్ ను ప్రారంభించి మాట్లాడారు.వైద్యులు పూర్తి వ్యాపార ధోరణి తో కాకుండా సేవ దృక్పదం తో సేవలు అందించాలన్నారు.నాణ్యమైన వైద్య సేవలతో ప్రజల్లో వైద్య శాల పేరు గడించాలి అన్నారు.పేదలకు అందుబాటు లో ఉండే వైద్య శాల లకు ప్రభుత్వం పక్షాన సహకారాలు అందిస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య శాల సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శాల నిర్వాహకులు మాట్లాడుతూ వైద్య శాల లో జనరల్ వ్యాధుల, యాక్సిడెంట్ కేసులు, చిన్న పిల్లల, గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ, మహిళల కు ప్రసూతి, దీర్ఘ కాలిక వ్యాధులు బీపీ షుగర్, తో పాటు చర్మ వ్యాధుల చికిత్స, అన్ని రకాల అధునాతన సదుపాయాలతో ల్యాబ్ సదుపాయాలు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో యశోద ట్రస్ట్ హాస్పటల్ యజమానం కాసాని దశరథ యశోద గ్రామ శాఖ అధ్యక్షులు సోందుమియా కొదారు బాబు కడియాల వెంకటేశ్వర్లు వట్టి కోటి నాగయ్య గరినే శేషగిరిరావు వట్టికూటి వెంకటేశ్వర్లు, ఇర్ల నారప్ప రెడ్డి, సుమన్ రెడ్డి,అశోక్ ఉపేందర్ సురేష్ రావిలాల ఉత్తేజ్ మంగయ్య శ్రీనివాసరావు నాగేశ్వరరావు బండి కాశయ్య బంధుమిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో కలం కన్నీరు పెడుతోంది

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 1:



పత్రికలకు రాజకీయ మరకలు అంటుకున్న తర్వాత జనం మెచ్చిన జర్నలిజానికి తెగులు పట్టింది.కలానికి ఆంక్షలు విధించిన తర్వాత అక్షరం తడబడింది.నిజానికి, నిజాయితీకి తూట్లు పొడిచిన తర్వాత నాలుగో స్తంభం బీటలు వారింది.పత్రికలు కరపత్రాలుగా మారిన తర్వాత పాత్రికేయునికి విలువ లేకుండా పోయింది.స్వార్థానికి, స్వభావానికి ప్రాధాన్యతనిచ్చిన తర్వాత జర్నలిజం స్వరం మారింది.తాము రాసిందే నిజమని పతాక శీర్షికలో వచ్చిన తర్వాత జనం దృష్టిలో చులకనైంది ఏది నిజమో ఏది అబద్ధమో తెలియక నవ్వులపాలైంది,ధైర్య సాహసాలతో అక్షర తూటాలను పేల్చిన జర్నలిస్టులు మౌనం వహిస్తుంటే,దమ్మున్న జర్నలిస్టులు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతుంటే,కదిలించే కథనాలు రాసే జర్నలిస్టులు కనుమరుగవు తుంటే,పత్రికా స్వేచ్ఛను నొక్కే స్తున్నారని,నాలుగో స్థంభాన్ని కూల్చేస్తున్నారని, కన్నీటి చుక్కలు రాల్చుతున్న కలం ఒకనాటి విలువలకు తిలోదకాలిస్తున్నారని కన్నీరు పెడుతోంది.

## సంగారెడ్డి జిల్లా రైకోడ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్




సంగారెడ్డి సెప్టెంబర్ 01 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి....




శనివారం రాయికోడు పోలీస్ స్టేషన్ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. అంతేకాకుండా స్టేషన్కు వచ్చే వారితో మర్యాదగా వ్యవహరించాలని సిబ్బందికి సూచనలు జారీ చేశారు. చుట్టుపక్కల ఉన్నటువంటి పల్లెటూర్లు చదువు వచ్చిన వారు ఉంటారు రానివారు ఉంటారు కాబట్టి అందరికీ ఒక రకంగా మర్యాదపూర్వకంగా మాట్లాడి సమాధానం చెప్పే విధంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఎస్సై చైతన్య కిరణ్ ఎస్పీ గారికి అన్ని రకాలుగా సహకరించి బోర్డు మీద రాసినవి అన్ని సూచి సక్రమమైన పద్ధతిలో ఉంటున్నామని చెప్పడం జరిగినది.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



# బోధన్ పట్టణంలో పోలీస్ అమరవీరులను స్మరిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ.



తెలంగాణ పత్రిక : నవంబర్ 1.

బోధన్ పట్టణంలో జిల్లా ఎస్పీ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు పోలీసుల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరులకు నివాళులర్పిస్తు కొవ్వొత్తుల. తో ర్యాలీ కార్యక్రమం బస్టాండ్ నుండి ప్రారంభమైన అమర వీరులకు జోహార్ లు నినాదాలు స్మరిస్తూ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం కూడలి వరకు కొనసాగించారు. కొవ్వొత్తుల ర్యాలీ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ త్యాగాలు మరువలే వని గుర్తు చేసినారు. సమాజంలో అసాంఘిక శక్తులతో అలుపెరుగని పోరాటం చేసి వీరమరణం పొందిన పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.పోలీసు అమరవీరుల త్యాగాలు వృథా కావని, వారి ఆశయాల సాధన కోసం నిరంతరం శ్రమిస్తూ మన్నారు. పోలీస్ శాఖ ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తుందని పోలీసులు సహకారం అన్ని మార్గాల ప్రజలు తమ వంతు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 1



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల నవంబర్ 1వ తేది నుండి 30 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు .శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# మోడల్ స్కూల్ కి బంగారు పథకం

ఓదెల నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)



ఓదెల మోడల్ స్కూల్ కి బంగారి పథకం విద్యార్థికి అభినందనలు శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ అండర్ 19 విభాగంలో ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన వేల్పుల అక్షయ మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బంగారు పతకం సాధించారు అదేవిధంగా వరంగల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినదని . జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించిన అక్షయ ను ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్, పి ఈ టి కుమారస్వామి పూల బోకే అందించి అభినందనలు తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 1 తెలంగాణ పత్రిక

మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవలే పరమపదించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని హరీష్ రావు ను శనివారం హైదరాబాద్ లోని వారి నివాసం క్వీన్స్ విల్లాలో పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్ కేటీఆర్ సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాయ ప్రవీణ్ గంధమల్ల బాలరాజు పొట్ట వినోద్ కుమార్ చౌడబోయిన రాజు ముదిరాజ్ తదితరులు పాలొన్నారు.

# రాష్ట్రంలో పీఎం ఫసల్ బీమా యోజన పథకం అమలు చేయాలి

-బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 01.



మీడియాతో మాట్లాడుతూ. మొంథా తుఫాన్ కారణంగా కురిసినటువంటి భారీ వర్షాలకు వరి పత్తి నీటిలో మునిగి నష్టం వాటిల్లడం జరిగిందనీ నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశం మొత్తం అమలవుతున్న రాష్ట్రంలో అమలు చేయక, రైతులను ఆదుకోలేక చేతులెత్తేస్తున్న తెలంగాణ రాష్ట్ర సర్కారు. ఇటీవల మొంథా తుపాన్ కారణంగా వలిగొండ మండలంలోని పలు గ్రామాలలో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి చేతికి రాకుండా అయ్యాయి. రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేయాలని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారనీ. దాంతో అప్పులపాలై మనోవేదనకి గురికాకుండా ఉండటం కోసం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ప్రవేశపెడితే రైతులకు లాభసాటీగా ఉంటుందని. రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం అభిమానం ఉన్న రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన పథకం అమలు చేసి రైతులను ఆదుకోవాలనిడిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణం సహాయం చేయాలని ప్రభుత్వాన్ని మీడియా ద్వారా కోరినారు.

# నారాయణ స్కూల్స్ -స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (SLC) ఘనంగా నిర్వహణ

(తెలంగాణ పత్రిక నవంబర్ 1 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జమ్మిబండ స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (SLC) కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ స్కూల్స్ డైరెక్టర్ శ్రీమతి రామాదేవి విచ్చేసి విద్యార్థులను ప్రోత్సహించారు . గెస్ట్గా ఏజీఎం శ్రీ రామ్‌కీ పాల్గొని విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు . ఈ సందర్భంలో విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని స్వయంగా వివరించి తల్లిదండ్రుల ముందు తమ నేర్చుకున్న విషయాలను ప్రదర్శించారు . ఎస్ ఎల్ సి ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసం , నాయకత్వ నైపుణ్యం , కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ప్రజల ముందు తమ ఆలోచనలను స్పష్టంగా వ్యక్తీకరించే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడం ప్రధాన లక్ష్యం అని ముఖ్య



అతిథులు పేర్కొన్నారు . ఎస్ ఎల్ సి కార్యక్రమం విద్యార్థులు తమ బలహీనతలను గుర్తించి , అభివృద్ధి దిశగా ముందుకు సాగడానికి మార్గం చూపుతుంది . ఈ ప్రక్రియలో తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ముగ్గురు భాగస్వాములుగా ఉంటారు . ఈ కార్యక్రమంలో ఆర్ – హెడ్ శ్రీమతి స్వాతి లక్ష్మి , కోఆర్డినేటర్ శ్రీమతి వినోద , ఆర్ ఐ క్రాంతి కుమార్ ,



ప్రిన్సిపాల్ రేఖ , వైస్ ప్రిన్సిపాల్ రమ్య పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను అభినందించారు . ఏజీఎం రాంకీ మాట్లాడుతూ – "ఈ రకమైన కార్యక్రమాలు పిల్లల్లో నేర్చుకోవడంపై ఆసక్తిని పెంచి , భవిష్యత్‌లో స్ఫూర్తిదాయక నాయకులుగా ఎదగడానికి పునాది వేస్తాయి" అని పేర్కొన్నారు . కార్యక్రమం విజయవంతంగా ముగిసింది .

# నిర్లక్ష్య ధోరణి లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు

-ప్రారంభానికే పరిమితమైన మొక్కల కొనుగోలు కేంద్రం

-ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మచ్చ తెచ్చే విధంగా పిఎసిఎస్ నిర్వాకం.

-గోదాములు ఓపెన్ చేయడం లేదంటూ సాకు చెపుతున్న సొసైటీ సిబ్బంది

-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు.

నర్సంపేట నవంబర్ 1 తెలంగాణ పత్రిక

మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు కేంద్రం వద్ద చెల్లించేందుకుగాను మార్క్ పెడ్ ద్వారా నర్సంపేట వ్యవసాయ ప్రాథమిక సొసైటీ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో గత నెల 22న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించగా అది నేటికీ ఆచరణకు నోచుకోలేదు. రైతులు మొక్కజొన్న కోసిన నాటి నుండి అకాల వర్షాలుతో అష్ట కష్టాలు పడుతూ వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ.. మొక్కజొన్నలను ఎండబెట్టగా ఆ రైతు కుటుంబాలు మార్కెట్ యార్డు వద్ద ఎప్పుడు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారో అని గత 20 రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. మొక్కజొన్నల కొనుగోళ్ల విషయంపై కొనుగోలు కేంద్ర నిర్వాహకులైన నర్సంపేట సొసైటీ సిబ్బందిని మొక్కజొన్నల కొనుగోలు అనంతరం వాటిని నిలువ పెట్టేందుకు గోదాములు తెరవడం లేదంటూ



చుక్కలు చూపిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. మార్కెట్ ద్వారా మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అక్కడే మొక్కజొన్నలను ఆరబోసి అమ్మకానికి సిద్ధంగా ఉంచిన మహిళా రైతుతో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయించారు.ఐతే ప్రారంభం చేయించేటప్పుడు మహిళా రైతుతో మొక్కజొన్నలను గోనే సంచుల్లో నింపి కాంటా పెట్టినట్లుగా సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఫోటోలు దింపించుకొని పలు పత్రికలలో ,సోషల్ మీడియాలో ప్రచురణ చేసుకున్నారు. కానీ ప్రారంభం చేసి పది రోజులైనా ఆ మహిళా రైతు బాణోతు శాంత అనే కుటుంబం యొక్క మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కొనుగోలు చేయకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి మొక్కజొన్నలు అమ్ముకోవడం గమనార్హం.గత 20 రోజుల క్రితం నుండి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో





మొక్కజొన్నలు ఎండబెట్టుకున్నాం.వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ మార్క్ పేడ్ సహకారంతో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభం చేయడంతో మాకు మంచి మద్దతు ధర వస్తుందని ఆశపడ్డాము.కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం అయినప్పడినుండి సొసైటి వాళ్ళను అడుగుతున్నాము.మొక్కజొన్నలు కొన్న తర్వాత వాటి స్టాక్ ( నిల్వ) చేయడానికి గోదాములు ఇవ్వడం లేదని అందుకు కొనుగోలు చేయడం లేదని నర్సంపేట సొసైటి సీఈఓ రాజు తెలిపారని దుగ్గొండి మండలం రేకంపెల్లి గ్రామానికి చెందిన గాదం లలిత అనే మహిళా రైతు ఆరోపించారు. ఏది ఏమైనప్పటికీ నర్సంపేట నియోజకవర్గ రైతుల శ్రేయస్సు కోరే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం అక్కడికే పరిమితం కావడం ఎమ్మెల్యేకు తీరనిమచ్చ అని పలువురు రైతులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహణ

-కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించాలి

-3 సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు రాజీ చేయవచ్చు

-స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక )

నవంబర్ 15న స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహిస్తున్నామని ,రాజీ చేసుకోవాలనుకునే వారు దీనిని వినియోగించుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. రంగంపల్లి లోని జిల్లా కోర్టులో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత మాట్లాడుతూ, లీగల్ సర్వీస్ అథారిటీ తరపున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకోవాలనుకునే క్రిమినల్ ,సివిల్ కేసులకు లోక అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు.ఇంటి గోడవలు, భూమి తగాదాలు యాక్సిడెంట్ , భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. 3 సంవత్సరాలలోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు కూడా లోక్ అథాలత్ లో రాజీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అథాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న నంది మేడారం



సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, రామగుండం కోర్టులలో స్పెషల్ లోక్ అథాలత్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని చిన్నచిన్న కేసులు రాజీ చేసుకోవాలని ఆమె కోరారు. లోక్ అథాలత్ లో మాత్రమే కాకుండా కోర్టు సమయాలలో కూడా న్యాయ సేవాధికారి సంస్థ వద్దకు వచ్చి కేసు రాజీ చేసుకోవాలనుకుంటున్నాం అని తెలిపితే ఇతర పక్షాల వారిని పిలిచి చర్చించి రాజీ చేసేందుకు ప్రయత్నించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 1 లో వాటర్ సమస్యని పరిష్కరించిన ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 1 తెలంగాణ పత్రిక

హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ వన్ గత నాలుగు రోజులుగా మంచినీటి పైప్ లైన్ పగలడం వలన ప్రజలు తీవ్ర నీటి సమస్యతో బాధపడుతున్నారని కాలనీ వాసులు ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకురావడం జరిగింది ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో వెంటనే స్పందించి వాటర్ బోర్డు అధికారుల తో శనివారం మాట్లాడి నీటి సమస్య పనుల మరమ్మతులు చేయించడం జరిగింది. అక్కడ ఉన్న కాలనీ వాసులకి వేంటనే వాటర్ ట్యాంకర్స్ తెప్పియడం జరిగింది.కాలనీ వాసులు కోరడం తో



అరుణ్ అక్కడ ఒక వాల్ వేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ శివరాజ్ మాదిగ మేడ్చల్ జిల్లా సెక్రటరీ గంగాధర్



యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు జావేద్,ఇందిరమ్మ కమిటీ మెంబెర్ ధర్మరాజు సురేశ్ సీదులు సిహెచ్ లక్ష్మీనారాయణ వంగూరు నర్సింగరావు సాయికుమార్ సాయి అస్లాం ఇర్ఫాన్ సుమితు కాలనీ వాసలు తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- ఎవరు అధైర్య పడొద్దు
- మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక)

వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎవరు అధైర్య పడరాదని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29వ తేదీన ఇంతకుముందున్నడు లేని విధంగా జిల్లాలో కురిసిన వర్షానికి నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. ముఖ్యంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో అతి భారీ వర్షం సంభవించి ప్రజలకు అపార ప్రాణ మరియు ఆస్తి నష్టం కలిగించిందని, పంట చేలలో ఉన్న వరి మరియు ఇతర పంటలే కాకుండా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అమ్మడం కోసం తీసుకువచ్చిన వరిధాన్యంలో 90 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పూర్తిగా కొట్టుకపోవడమే కాకుండా వేలాది మెట్రిక్ టన్నుల వరిధాన్యం అకాల వర్షానికి తడిచి రైతులకు అపార నష్టాన్ని కలిగించిందని అన్నారు. ఈ అపారనష్టం పై వెంటనే స్పందించి స్వయంగా జిల్లా కలెక్టర్ కె. హైమావతి తో కలిసి హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని మండలాలు మరియు హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గల హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించాము. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున ఆదుకునేందుకు తక్షణమే చర్యలు చేపట్టడం జరిగిందని, అక్కన్నపేట మండలం మోత్కులపల్లి వద్ద



వరదలో గల్లంతయి మృత్యువాత పడ్డ ముగ్గురి కుటుంబాలను, మరియు అధిక వర్షాలతో మృత్యువాత పడ్డ ఎనిమిది పశువుల యజమానులను ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని అన్నారు. ఈనెల 31వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి ఏరియల్ సర్వే ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో పంట నష్ట తీవ్రతను, చెడిపోయిన రహదారులను, కల్వర్టులను పరిశీలించి హనుమకొండ కలెక్టరేట్ లో అధికారులతో వరద నష్టం పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో అధిక వర్షాలతో ప్రధాన రహదారితోపాటు వివిధ కాలనీలలో నిలిచిన వరద నీటితో ప్రజలు పడ్డ ఇబ్బందులు భవిష్యత్తులో కలగకుండా హుస్నాబాద్ పట్టణంలో మురుగునీరు, వరదనీరు డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణానికి 80 కోట్ల రూపాయల తో డిపిఆర్ ను రూపొందించడం జరిగిందని అన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా అధిక వర్షాలతో 3491 మంది రైతులకు సంబంధించిన 4844 ఎకరాల్లో వరి, 393 రైతులకు సంబంధించిన 588 ఎకరాల్లో పత్తి, 32 రైతులకు సంబంధించి 51 ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం కలిగిందని, వాటిలో హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో 2565 మంది రైతులకు సంబంధించిన 3454 ఎకరాలలో వరి, 24 మంది రైతులకు సంబంధించిన 37 ఎకరాల మొక్కజొన్న, 290 మంది రైతులకు సంబంధించిన 454 ఎకరాల పత్తి పంట నష్టంను ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని అన్నారు. వాటితోపాటు అధిక వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి రోడ్లను, కల్వర్టను గుర్తించి వాటి పునరుద్ధరణ పనులతో పాటు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత నిర్మాణాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో అధిక వర్షాలతో తడిసిన 100 మంది పైగా రైతులకు చెందిన 230 మెట్రిక్ టన్నులకు పైగా వరిధాన్యం తడువగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో తడిచిన ఆ వరి ధాన్యాన్ని మద్దతు ధరతో సేకరించి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు.

## హబ్సిగూడ లో మంచినీటి పైపులైను సమస్యను పరిష్కరించిన కంది శ్రవణ్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 1 తెలంగాణ పత్రిక

హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ 1 నందు గత నాలుగు రోజులుగా మంచినీటి కృష్ణ పైప్ లైన్ పగలడం వలన ప్రజలు తీవ్ర నీటి సమస్యతో బాధపడుతున్నారని తెలిసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వాటర్ బోర్డు సహకారంతో మేడ్చల్ మల్కాజ్గిరి మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హుటాహుటిన నీటి సమస్యకు పనులు జరుగుతున్నాయి ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు





గన్నారం విజయకుమార్ శివరాజ్ మాదిగ ఏదుల సాయి కిరణ్ వంగూరు కృష్ణ గ్యార రాజు ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బెల్లి మండలంలలోని పలు వివాహాది కార్యక్రమాలకు హాజరైన

-నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన మాజీ ఆర్ఎస్ఎస్ గ్రామ కోఆర్డినేటర్ మండల సమైక్య అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి -చక్రపాణి దంపతుల కుమార్తె కీర్తన - కృష్ణ వివాహం గీసుకొండ లోని పిడిఆర్ గార్డెన్ లో జరగగా ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

నల్లబెల్లి నవంబర్ 1 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు అంబరగొండ సుమలత రాజు కూతురు మనీషా అనీష్ వివాహం గిర్ని బావి లోని వందన గార్డెన్ జరగగా ఈ



వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నల్ల బెల్లి బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు ఈ వివాహానికి నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్ రావు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగా చారి, క్లస్టర్ ఇంచార్జి గందె శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచులు నానె బోయిన రాజారాం యాదవ్, ఊరటి అమరేందర్, వక్కల చంద్రమౌళి, చింతపట్ల సురేష్, మల్లాడి విజేందర్ రెడ్డి,తోటకూరి దేవేందర్, బానోతు మురళి, ఊట్కూరి అశోక్, మాజీ ఎంపీటీసీ లు బోళ్ల రమేష్, సపావత్ దేవ్, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు మూరాల ప్రతాప్ రెడ్డి, సునావత్ దేవా, మాజీ సొసైటీ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ నాయకులు హింగే రమేష్, మామిళ్ళపల్లి రాజు, పిట్టల ప్రవీణ్, ఆకుల జగ్గయ్య, మారేడు కొండ దేవేంద్ర చారి, తో పాటు ఆయా గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కార్తీక మాస పూజలు ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్నవంబర్ 1 తెలంగాణ పత్రిక

కార్తీక వనసమారాధన, అభిషేకములు కార్తీక దామోదరపూజ సహస్ర సువాసినీ పూజ ఆత్మీయ సమ్మేళనము లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మల్లాపూర్ వి ఎన్ ఆర్ గార్డెన్ లో జరిగిన కార్తీక వన సమారాధన అభిషేకములు కార్తీక దామోదరపూజ సహస్ర సువాసినీ పూజ ఆత్మీయ



సమ్మేళనము లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఐఏఎస్ దేవసేన స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి రాచర్ల రవిచంద్ర శర్మ చే పూజా కార్యక్రమములు - కొడకండ్ల రాధాకృష్ణ శర్మ మునిపల్లె శ్రీనివాస్(అధ్యక్షులు )కె.వి.ఆర్.వి.భాస్కరమూర్తి ప్రధాన కార్యదర్శి యన్ రఘునందన్ కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్స్ కార్తిక మాస వనభోజనాల్లో పాల్గొన్న అమీన్పూర్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 1 తెలంగాణ పత్రిక:

కార్తిక మాస వనభోజన కార్యక్రమంలో భాగంగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శనివారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ప్రాంగణంలో గౌడ్స్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ కమ్యూనిటీ కుటుంబ సభ్యులంతా ఐక్యతతో కలిసిమెలిసి ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ వనభోజనాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, మహిళలు, యువత మరియు స్థానిక బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చర్లపల్లిలో సీసీ రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన నేమూరి మహేష్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 1 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్ల పల్లి గ్రామంలో బంగారు మైసమ్మ దేవాలయం వద్ద సీసీ రోడ్ పనులను పరిశీలించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నాడు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యాదయ్య లక్ష్మయ్య బాబు రాములు అనిల్ కుమార్, బాల కృష్ణ శ్రీనివాస్ భాను వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు



ముస్తాబాద్ నవంబర్ 01(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.శుక్రవారం రోజు రేవంత్ రెడ్డి భారత ఆర్మీ మీద చేసిన అనుచిత వాక్యాలను కండిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజగౌడ్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు గుండవేని తిరుపతి,చీకోటి మహేష్,వరి వెంకటేష్, కస్తూరి కార్తీక్ రెడ్డి,చిట్నేని శ్రీనివాసరావు, మీసా శంకర్,గూడ బాల్రెడ్డి,నర్రా ప్రశాంత్ రెడ్డి,ధీటి సత్తయ్య,హరీష్,కట్ల అజయ్,తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో విద్యుత్ శాఖ అధికారుల బస్తీ బాట



సంగారెడ్డి నవంబర్ 01 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి....

సంగారెడ్డి పట్టణంలోని 16వ వార్డులో విద్యుత్ శాఖ అధికారులు శనివారం బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు. ట్రాన్స్ఫార్మర్ల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, ఇంటింటికి వెళ్లి విద్యుత్ సరఫరా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరిస్తామని అధికారులకు హామీ ఇచ్చారు ఇక్కడ పిచ్చి మొక్కలు కనిపించిన ట్రాన్స్ఫారం మధ్య ఉన్న కానీ మాకు ఫోన్ చేసి తెలపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ స్వామి పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



ఆత్మకూర్ :నవంబరు 01, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లి గ్రామానికి చెందిన కొన్ని సురేందర్ స్వప్న కూతురు వివాహానికి శనివారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో కాంతల కేశవరెడ్డి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన

-ఎమ్మెల్యే మాధవరెడ్డి



నల్లబెల్లి నవంబర్ 1 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ డ్యాగల మల్లికాంబ -రమేష్ ల ప్రథమ పుత్రుడు కృష్ణ (రాజేష్ ) వివాహం ఊటుకూరి భాగ్యలక్ష్మి -చక్రపాణి గౌడ్ ల పుత్రిక కీర్తన తో కోటగండి లోని పిడిఆర్ ఏసీ ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, తోకల శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల తిరుపతి రెడ్డి, ఇస్తారి శేఖర్ గౌడ్, నాగపూరి కృష్ణ మూర్తి గౌడ్,వైనాల అశోక్, బత్తిని మహేష్,పాలాయి రవీందర్, జిల్లా మునిందర్, చుక్క రమేష్, నీల శ్రీధర్, కత్తి కిరణ్ గౌడ్, రాజు, మాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

-రఘునాథపాలెం సిఐ

నవంబర్ 1 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా రఘునాథ పాలెం లోని ఆపిల్ సెంటర్ లో ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం టౌన్ ఏసీపీ పర్యవేక్షణలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక అనుమానస్పద వాహనంలోని ఇద్దరు వ్యక్తుల నుండి 30 లక్షల విలువ గల హాషీష్ ఆయిల్ (గంజాయి ఆయిల్) వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రఘునాథపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్, సబ్ ఇన్స్పెక్టర్ గజ్జెల నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# గల్లంతయిన మృతదేహం లభ్యం



తంగళ్ళపల్లి నవంబర్ 01(తెలంగాణ పత్రిక

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మానేరు వంతెనపై దూకి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.రెండు రోజుల క్రితం మానేరు వంతెన పై నుండి దూకి ఆత్మహత్య చేసుకోవడంతో అతడి మృతదేహం కోసం గాలించడం జరిగిందని మృతదేహం లభ్యం కాకపోవడంతో ఎన్ డి ఆర్ ఎఫ్ ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి మానేరు వాగులో గాలించగా శనివారం ఉదయం కృష్ణ మృతదేహం లభ్యమయిందని,మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించామని తెలిపారు.మృతునికి సంబంధించి ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు అన్ని కోణాల్లో పరిశీలించి తగిన దర్యాప్తు చేస్తామని తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లో టీజి ట్రాన్స్‌కో అధికారుల పర్యటన







-ఇటీవల హెచ్ఎండిఏ నిధులతో సాంక్షన్ అయిన హై టెన్షన్ లైన్ రోడ్డు లో అధికారులతో కలిసి పర్యటించిన తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 1 తెలంగాణ పత్రిక

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ లో ఇటీవల హెచ్ ఎం డి ఏ నిధులతో సాంక్షన్ అయిన హైటెన్షన్ లైన్ లో జరుగుతున్న రోడ్డుపనులను టీజిట్రాన్స్కో అధికారి ఏడిఈ ఈ హెచ్ టి మౌలాలి బాలకృష్ణ పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైటెన్షన్ పవర్ లైన్‌ల ద్వారా ఎలాంటి ప్రమాదాలు లేదా ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డుపనులు ట్రాన్స్కో నిబంధనల ప్రకారం సాగాలని సూచించారు. రోడ్డుపనుల సమయంలో విద్యుత్ భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, సంబంధిత కాంట్రాక్టర్ ఇంజినీరింగ్ సిబ్బందికి దిశానిర్దేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని రోడ్డుపనుల పురోగతిని పరిశీలించారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా పనులు అతి త్వరలో పూర్తి చేసి,అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు అలాగే వెంటనే స్పందించిన టీజీ ట్రాన్స్ కో ఏ డి ఈ ఈ హెచ్ టి మౌలాలి బాలకృష్ణ కు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపి,ట్రాన్సకో నిబంధనల ప్రకారం రోడ్డు పనులను పూర్తి చేయాలనీ తుంగతుర్తి రవి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ట్రాన్స్కో సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మెపా రాష్ట్ర అధ్యక్షులు

-మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, కుటుంబసభ్యులు

ఆత్మకూరు: నవంబర్ 01, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బయ్య రామకృష్ణ శిరీష ముదిరాజుల కూతురు అర్షిత ముదిరాజ్ నూతన ఫల పుష్పాలంకర కార్యక్రమం ఆత్మకూరు మండల కేంద్రంలోని వారి నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుల బంధువు కుటుంబ సభ్యులు మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై అర్షిత ముదిరాజ్ ను దీవించి ఆశీర్వదించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజుల శుభకార్యాలలో కుటుంబ సభ్యులందరి పాల్గొని పెద్దమ్మ తల్లి దీవెనలు తీసుకోవాలని ఈ సందర్భంగా విచ్చేసిన కుల బంధువులతో మాట్లాడి సంస్కృతి సాంప్రదాయాలు పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా నాయకులతోపాటు కుటుంబ సభ్యులు చెలకలపల్లి రజిత, పిట్టల రమ, రాజు,సుధ,పులి స్వామి,శ్రావణి,రమ, అల్లే కొమురయ్య, రాణి,శ్రీనివాస్, సురేష్, పులి రాజు లతో పాటు వివిధ గ్రామాల బంధువులు పాల్గొన్నారు.



# ఐఎంఏ కాన్ఫరెన్స్ విజయవంతం చేయండి

- డాక్టర్ పి కిషన్




కరీంనగర్ టౌన్, నవంబర్1(తెలంగాణ పత్రిక)

ఆదివారం రోజున జరిగే ఐఎంఏ కాన్ఫరెన్స్ కు వెయ్యి మంది వస్తారని డాక్టర్ పి కిషన్ తెలిపారు.దీనికి ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్ బాబు, కవ్వంపల్లి సత్యనారాయణ హాజరవుతారని విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ చెందిన డాక్టర్లు పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-వివిధ శాఖల అధికారులతో సమీక్ష

రాజన్న సిరిసిల్ల నవంబర్ 01(తెలంగాణ పత్రిక)



తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఇటీవల తుఫాన్ తో జిల్లాలో జరిగిన నష్టం అంచనాలు రూపొందించడంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇటీవల తుఫాన్ కారణంగా పాక్షికంగా,పూర్తిగా నష్టపోయిన ఇండ్ల వివరాలను రెవెన్యూ అధికారులు,పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు,రోడ్లు, బ్రిడ్జిలు,కల్వర్టులు నష్టంపై ఆర్అండ్ బీ,పీఆర్ అధికారులు,స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు,రెసిడెన్షియల్ హాస్టళ్ల,ప్రభుత్వ శాఖల భవనాల్లో లీకేజీలపై డీఈఓ,డీడబ్ల్యూఓ, ప్రాజెక్టులు,చెరువులు,కుంటల లీకేజీలు, మరమ్మత్తుపై నీటి పారుదల శాఖ అధికారులు,విద్యుత్ స్తంభాలు,సబ్ స్టేషన్లలో నష్టం అంచనాలు సెస్ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి నివేదికను మంగళవారంలోగా అందజేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్,సిరిసిల్ల,వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు,రాధాభాయ్,ఈఈ ఆర్అండ్ బీ నరసింహాచారి,డీఏఓ అఫ్జల్ బేగం,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్,సెస్ ఎండీ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్01, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కురిసిన అకాల వర్షం కారణంగా వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసినందున వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదు కాబట్టి రైతులకు టార్పాలిన్ కవర్లను ప్రభుత్వం ద్వారా అందజేయాలని మరియు మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులకు నష్టం కాకుండా చూడాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ పక్షాన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్రీ పొన్నాల తిరుపతి రెడ్డి ,సిరికొండ శ్రీనివాస్ కోరారు.

# ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్01, తెలంగాణ పత్రిక



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెహ్రూ నగర్ లో పనిచేస్తున్న శ్రీ కేశవరాజు గణేష్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం 29 సంవత్సరాల సుదీర్ఘ సేవా కాలాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా ఉద్యోగ విరమణ మహోత్సవాన్ని ఉపాధ్యాయ బృందం ఎఎపిసి, ఎస్ఎంసి-విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి దూసరఘుపతి మాట్లాడుతూ మండలంలో అత్యధిక విద్యార్థుల నమోదుతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అన్ని రంగాలలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపారని అలాగే వృత్తిపట్ల తన నిబద్ధతను కొనియాడారు.అలాగే జెడ్ పిహెచ్ఎస్ గీతానగర్ ప్రధానోపాధ్యాయురాలు లోకిని శారద , జెడ్పిహెచ్ఎస్ నెహ్రూనగర్ ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ ,రిటైర్డ్ మండల విద్యాధికారి వెన్నమనేని రామచందర్ రావు ,మాజీ కౌన్సిలర్ రామానుజమ్ , ఏ , ఏ పి,సి చైర్ పర్సన్ చిలుక అరుణ,రెవ అధ్యక్షులు మల్లారపు పురుషోత్తం,ఎల్,ఐ, సి చంద్రమౌళి ఎస్, డి,సి చైర్ పర్సన్ అరుకాల లావణ్య ,ఉపాధ్యాయులు,వివిధ ఉపాధ్యాయసంఘ బాధ్యులు శ్రేయోభిలాషులు శ్రీ కేశవరాజు గణేష్ ఎల్ఎఫ్ ఎల్ హెచ్ఎం క్రమశిక్షణ,పాఠశాల అభివృద్ధికై తపన, అంకితభావం,విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి సేవలను పేరుపేరునా అభినందించారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రికప్రతినిధి

పబ్లిక్ ప్రాసిక్యూటర్గా అవధూత రజినీకాంత్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో మరియు బోయిన్పల్లి మండలం పద్మశాలి సంఘం అధ్యక్షునిగా జక్కని లక్ష్మీనారాయణ గారిని ఏకగ్రీవంగా వారిని ఎన్నుకోగా. రాజన్న సిరిసిల్ల జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గాజుల బాలయ్య ప్రధాన కార్యదర్శి దిద్ది రాజు మరియు గౌరవ సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. సంఘం నాయకులు, సభ్యులు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పద్మశాలి సమాజానికి గౌరవం తీసుకువచ్చిన గర్వంగా ఉందని ఈ సందర్భంగా సభ్యులు తెలిపారు.